29-04-2024
సోమవారం
హైదరాబాద్
సంపుటి 26, సంచిక: 309
పేజీలు: 12 | ఖమ్మం : 8+8
కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్: 12
వెల రూ. 5.00
Published from:
Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
PRAJAPAKSHAM ★

గాంధీజీ కథావళి
రూ॥130/-
పేజీలు:160

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

## ప్రభుత్వ ఏర్పాటు తరువాత కనీస ఉమ్మడి కార్యాచరణ

సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా



**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఇప్పటి వరకు రెండు విడతల్లో పోలింగ్ ముగిసింది. అయినప్పటికీ ప్రతిపక్షాలు ఉమ్మడి మ్యానిఫెస్టోను విడుదల చేసే అవకాశాలు లేవని వర్గాలు తెలిపాయి. అయితే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఇండియా కూటమి పార్టీలు ముసాయిదా కనీస ఉమ్మడి కార్యాచరణపై దృష్టి సారిస్తాయని ప్రతిపక్ష కూటమిలో కీలంగా ఉన్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు. ఏకాభిప్రాయం లేనప్పటికీ కొన్ని పార్టీలు లోక్‌సభ ఎన్నికల కోసం ఉమ్మడి మ్యానిఫెస్టో రూపకల్పనపై చర్చించాయని చెప్పారు. కానీ, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ప్రతి పార్టీ విడివిడిగా తన మ్యానిఫెస్టోను విడుదల చేసినందుకు విచారించాల్సిన అవసరం లేదన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారాన్ని ఏర్పాటు చేసిన తరువాత కనీస ఉమ్మడి కార్యాచరణను పరిశీలిస్తుందన్నారు. అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెబుతుందని రాజా పేర్కొన్నారు. కాగా, ఆమ్ అద్మీ పార్టీ (ఆప్) నేత సంజయ్‌సింగ్ కూడా లోక్‌సభ ఎన్నికల నిమిత్తం ప్రతిపక్ష కూటమి తరుపున కనీస ఉమ్మడి కార్యాచరణ రూపకల్పనకు సంబంధించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ఈ నెల ప్రారంభంలో భేటీ అయ్యారు. కూటమి ఇచ్చే ముఖ్యమైన హామీలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,

తరువాయి 2లో

# మోదీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలి

పది సంవత్సరాల పాలనలో రాష్ట్రానికి చేసిన మేలు ఏమిటో ఆయనే చెప్పాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్

ప్రజాపక్షం/రంగారెడ్డి/వనస్థలిపురం



కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇందిరాగాంధీ మంజూరు చేసిన రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం గనులు, ఐటి కారిడార్ ప్రాజెక్టును అమలు చేయకుండా అడ్డుపడిన మోదీకి ఓటు ద్వారానే ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వాటిని మోడీ అధికారంలో రాగానే తీసేస్తానని చెబుతున్నారని, ఏ ప్రాతిపదికన రిజర్వేషన్లు తీసేస్తారో ప్రజలకు మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సమాధానం చెప్పి హైదరాబాదులో అడుగుపెట్టాలన్నారు. ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురంలో రైతుబజార్ వద్ద రేవంత్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సునీత మహేందర్‌రెడ్డి, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కీ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాంరెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన సిపిఐ, సిపిఐ(ఎం), తెలంగాణ జన సమితికి సిఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుగా ఈ ప్రాంత ప్రజలు తనను ఆశీర్వదించి 29 వేల మెజార్టీ అందించారని, మీ సహాయ సహకారాలతో పిసిసి అధ్యక్షుడిగా, నేడు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించి తిరిగి ప్రాంతానికి రావడంతో పాటు ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించడంలో తానే బాధ్యత తీసుకుంటానని ప్రజలకు భరోసా కల్పించారు. 10 సంవత్సరాల దురమ దుర్మార్గం పాలనను అంతమొందించి నేడు కాంగ్రెస్ ప్రజాపాలనకు పట్టం కట్టిన ప్రజలకు ఆరు గ్యారంటీలో ఐదు అమలు చేశామని, ఎంపి ఎన్నికలు ముగియగానే మిగతా గ్యారంటీలను ఆచరణలోకి తీసుకొని ఆగస్టు 15 లోపల రెండు లక్షల రుణమాఫీని ఎట్టి పరిస్థితుల్లో మాఫీ చేసి ప్రజాపాలనను ప్రజలు ఆశించే విధంగా మార్పు చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రోస్టేషన్ తో పాటు ఎల్బీనగర్ నుంచి

తరువాయి 2లో



# బిజెపిని గెలిపిస్తే 'గోదావరి' తరలిస్తారు!

బిఆర్ఎస్ ఎంపిలంతా విజయం సాధిస్తే తరలింపును అడ్డుకోవచ్చు

రోడ్ షోలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి

బిజెపిని గెలిపిస్తే తెలంగాణకు ఉన్న ప్రధాన నీటి వనరు గోదావరి నదిని తరలించుకెళుతుందని, ఇప్పటికే గోదావరిని తరలించుకెళతామని రాష్ట్ర ప్రభుత్వానికి నదుల అనుసంధానంపై కేంద్రం లేఖ రాసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థులంతా గెలిస్తేనే కొట్లాడి తరలింపును అడ్డుకోవచ్చని అని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. వరంగల్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ ఆదివారం హన్మకొండలోని అంబేద్కర్ జంక్షన్‌లో కెసిఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ గోదావరిని తరలించుకెళతామని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినా ముఖ్యమంత్రికి చలనం లేదని, గోదావరి, కృష్ణా నదులను కాపాడుకోవాలంటే బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థులంతా గెలవాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ చెప్పిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, నల్లదనం తేలేదని, ఉద్యోగాలు రాలేదని అచ్చేదిన్ పోయి సచ్చే దిన్ వచ్చాయని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను మోడీ నెరవేర్చలేదని, కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించారని, గిరిజన వర్సిటీ కోసం పదేళ్లుగా పోరాడితే ఎన్నికల ముందు లేఖ ఇచ్చారని అన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే ఉమ్మడి జిల్లాలో కాళోజీ హెల్త్ యూనివర్సిటి, ఐదు మెడికల్ కళాశాలలు, వరంగల్ నగరం నడిబొడ్డున 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, పరకాల నియోజకవర్గంలో మెగా టెక్స్‌టైల్ పార్కు తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నాలుగు నెలల్లోనే కరెంట్ కోతలు వచ్చాయని, పంటలు ఎండిపోతున్నాయని, రైతు బంధు, కళ్యాణలక్ష్మివంటి పథకాలు నిలిపివేశారని

తరువాయి 2లో

## కోటీశ్వరుల కోసమే బిజెపి ప్రభుత్వం

ఒడిశా సిఎం ఎంపిక చేసిన వారి కోసమే పనిచేస్తున్నారు..

ఎన్నికల ప్రచార సభలో రాహుల్‌గాంధీ



**కట్టక్ :** ప్రధాని నరేంద్రమోదీ బిలియనీర్ల కోసమే ఢిల్లీ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ పంపిణీ వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్నారని, ఎంపిక చేసిన వ్యక్తుల కోసమే పనిచేస్తున్నారన్నారు. ఆదివారం రాహుల్ కట్టక్ లోని సేల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల యుద్ధంలో బిజెపి, బిజెడి ఒకరికొకరు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నప్పటికీ, వాస్తవానికి వారిద్దరూ ఒక్కటనేనన్నారు. వారిది వివాహబంధంలాంటిందన్నారు. బిజెడి, బిజెపి రెండూ కూడా ఒకదానికొకటి సహకరించుకుంటాయని రాహుల్ పేర్కొన్నారు. పట్నాయక్‌పై తీవ్ర విమర్శలు చేసిన రాహుల్‌గాంధీ... నవీన్ పేరుకే ముఖ్యమంత్రి అని, రాష్ట్రంలోని బిజెడి ప్రభుత్వాన్ని ఆయన అనుచరుడు వికె పాండియన్ నడుపుతున్నారన్నారు. ప్రధానమంత్రినుద్దేశించి రాహుల్ మాట్లాడుతూ 'అంకుల్‌జీ, నవీన్‌బాబు ఒడిశాకు పాన్ (పిఎఎన్) ఇచ్చారని ఎద్దేవా చేశారు. 'పాన్' అంటే పాండియన్, అమిత్ షా, నరేంద్ర మోదీ, నవీన్ పట్నాయక్ అని వివరించారు. వీరంతా సంపదను దోచుకున్నారని రాహుల్ ఆరోపించారు. మైనింగ్ కుంభకోణం ద్వారా రూ. 9 లక్షల కోట్లు దోపిడీ చేశారని, భూకబ్జాల ద్వారా రూ. 20 వేల కోట్లు, ప్లాంటేషన్ స్కామ్ కింద రూ. 15 వేల కోట్లు లూటీ చేశారని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఆ డబ్బునంతా ప్రజలకు పంచుతామని రాహుల్ హామీనిచ్చారు. నవీన్ తరహాలోనే తెలంగాణలో కూడా బిఆర్ఎస్ బిజెపితో

తరువాయి 2లో

## ఎన్ని హామీలు నెరవేర్చారు



పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేసినట్లు నిరూపిస్తే కరీంనగర్‌లో పోటీ నుంచి తప్పుకుంటాం

బండి సంజయ్‌కు మంత్రి పొన్నం సవాల్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ఆరు గ్యారంటీలు అమలు చేయకుంటే పోటీ నుంచి తప్పుకుంటానని చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న పదేళ్లలో ఇచ్చిన హామీలు, తెలంగాణ విభజన హామీలు చేసినట్లయితే కాంగ్రెస్ అభ్యర్థి పోటీ నుంచి తప్పుకుంటాడని ప్రతి సవాల్ విసిరారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని బావుపేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావులు భారీ ర్యాలీ చేపట్టి కార్నర్ మీటింగ్‌లో మంత్రి పొన్నం మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత

తరువాయి 2లో



సోషల్ మీడియా నుంచి సేకరణ

## తనిఖీల్లో రూ.104.18 కోట్లు విలువచేసే నగదు, మద్యం, డ్రగ్స్ సీజ్




ప్రజాపక్షం/హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పలు తనిఖీలలో సుమారు రూ.104.18 కోట్ల విలువ చేసే నగదు, మద్యం, నార్కోటిక్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. రాష్ట్ర అంతర్గత సరిహద్దులతో పాటు పలు ముఖ్యమైన ప్రాంతాలు, ప్రధాన కూడళ్ల వద్ద తనిఖీలు చేపట్టారు. మొబైల్ పార్టీస్‌తో పాటు స్థానిక పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. మార్చి 16 నుండి ఆదివారం (ఏప్రిల్ 28 వరకు) నగదును, మద్యం, నార్కోటిక్ డ్రగ్స్ మొత్తం కలిపి రూ. 104.18 కోట్లను

తరువాయి 2లో

## ఆరు పోలింగ్ స్టేషన్లలో రీపోలింగ్



**ఇంఫాల్:** లోక్‌సభ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో భాగంగా ఈనెల 26న హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న ఔటర్ మణిపూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఆరు పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్‌కు భారత ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈనెల 30న ఇక్కడ రీపోలింగ్ నిర్వహిస్తామని ప్రకటించింది. పోలింగ్ రద్దయిన ఆరు కేంద్రాల్లో నాలుగు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగియడానికి ముందే గుర్తుతెలియని వ్యక్తులు ఇవిఎంలు, వీవీప్యాట్‌లను ధ్వంసం చేశారు. ఒక పోలింగ్ స్టేషన్‌లో ఓటింగ్ మిషన్‌లో సమస్యలు తలెత్తాయి. గుర్తుతెలియని వ్యక్తుల బెదిరింపులు, భయాల మధ్య మరో పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ పూర్తికాలేదు. మణిపూర్‌లో

తరువాయి 2లో

## ఉత్తరాఖండ్‌లో కార్చిచ్చు... రంగంలోకి ఆర్మీ



**నైనిటాల్ :** ఉత్తరాఖండ్ అడవిలో 36 గంటలుగా చెలరేగుతున్న మంటలను అదుపు చేసేందుకు భారత వైమానిక దళం, భారత ఆర్మీ రంగంలోకి దిగాయి. అగ్నిమాపక చర్యల కోసం జిల్లా యంత్రాంగం హెలికాప్టర్లను కూడా రంగంలోకి దించింది. నైనిటాల్ సమీపంలోని అటవీ ప్రాంతంలో చెలరేగిన అగ్నికీలలు పైన్స్ ప్రాంతానికి సమీపంలో ఉన్న హైకోర్టు కాలనీ వరకు వ్యాపించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. పైన్స్ పమీపంలో ఉన్న పాత, ఖాళీ ఇంటిని మంటలు చుట్టుముట్టాయని ఆ ప్రాంతానికి చెందిన వాసి, హైకోర్టు అసిస్టెంట్ రిజిస్ట్రార్ అనిల్ జోషి చెప్పారు. దీనివల్ల హైకోర్టు కాలనీకి ఎలాంటి నష్టం జరగలేదు. భవనాల

తరువాయి 8లో



## సమాధిని తవ్వుకుంటున్న బిజెపి

దేశాన్ని దోచుకున్న బిజెపిని, రాష్ట్ర ప్రజలను దగా చేసిన బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపు

ప్రజాపక్షం/మేడ్చల్/ మల్కాజిగిరి

ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో దేశాన్ని దోచుకున్న బిజెపి, రాష్ట్ర ప్రజలను వంచించి నిలువునా దాగా చేసిన బిఆర్ఎస్ పార్టీలను సమాధి చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆల్వాల్‌లోని లోతుకుంట శుభశ్రీ గార్డెన్స్‌లో మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ బిజెపి తన సమాధిని తానే తవ్వుకుంటోందని, ఈ ఎన్నికల్లో బిజెపికి ఘోర పరాజయం తప్పదని కూనంనేని హెచ్చరించారు. ఈ ఎన్నికలను హిందూ, ముస్లిం యుద్ధంగా మార్చటం ద్వారా ఓట్లు రాబట్టుకునే మోదీ యత్నాలు ఇక సాగవన్నారు. దేశంలో నానాటికీ పెరుగుతున్న నిరుద్యోగం, అధిక ధరలు, రైతుల కష్టాలపై మోదీ ఏ మాత్రం స్పందించరని, అదే కార్పొరేట్ సంస్థలకు, సంపన్న వర్గాలకు కొమ్ము కాస్తూ సంపదను

తరువాయి 2లో

## 75 ఏళ్ల కేసులో హైకోర్టు చారిత్రక తీర్పు



నిజాం కాలం నాటి జాగీర్ భూ వివాదానికి తెర

ప్రజాపక్షం/ హైదరాబాద్

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 90 ఏళ్ల నాటి వివాదంలో హైకోర్టు తీర్పు చెప్పింది. 1935 నాటి వివాదం హైకోర్టుకు 1951లో చేరింది. భూవివాదంపై సుదీర్ఘ వాదనలు కొన'సాగి'ంచిన తర్వాత ఇటీవల తీర్పు వెలువరించి అత్యంత పాత కేసును పరిష్కరించింది. న్యాయ చరిత్ర పుటల్లోకి ఎక్కిన కేసుగా పరిగణించే సుదీర్ఘకాలం నాటి కేసు ఇది. నవాబ్ ఫక్రుల్ ముల్క్ వారసుల మధ్య వివాదానికి చెందిన సివిల్ సూట్ సీఎస్ 9/1/1951ను పరిష్కరిస్తూ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వి శ్రవణ్ కుమార్లతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. హైదరాబాద్‌లో నడిగడ్డలోని అమీర్‌పేట, యూసఫ్‌గూడ, ఎర్రగడ్డ, ఎర్రమంజిల్ వంటి ప్రదేశాల్లోని భూముల వివాదంలో పిటిషనర్లకు ఏమీ లభించలేదు. ఆయా భూములను ఏనాడో ప్రభుత్వం వివిధ అవసరాలకు వినియోగంలోకి తెచ్చింది. చివరికి అమీర్‌పేటలోని శ్మశానం మాత్రమే మిగిలింది. అది కూడా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నందున దానిని కూడా పిటిషనర్లు పంచుకునేందుకు హక్కు లేదని తేల్చింది. ఇప్పటికే ఈ భూముల వివాదం నిమిత్తం హైకోర్టులో జమ చేసిన రూ.1.82 కోట్లను జాతీయ బ్యాంక్‌లో జమ చేయాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. తమ వాటా క్లెమ్ చేసుకోని వారు ఆ డిపాజిట్ నుంచి వడ్డీతో

తరువాయి 8లో

## పాలస్తీనాపై విద్యార్థుల ఆందోళన

అమెరికాలోని అనేక విశ్వవిద్యాలయాల్లో పాలస్తీనాలో నెలకొన్న పరిస్థితులపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వర్సిటీల్లో ఆందోళనలు చేస్తున్నారు. బోస్టన్‌లోని నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న సుమారు వంద మంది విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాలస్తీనాలో మానవ హక్కుల ఉల్లంఘన నిరాటంకంగా కొనసాగుతున్నదని ఆరోపిస్తూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. హమాస్ స్థావరాలను ధ్వంసం చేయడమే లక్ష్యమని ప్రకటించిన ఇజ్రాయెల్ సైన్యం గాజా స్ట్రిప్‌లో జనావాసాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రార్థనా మందిరాలపైనా కూడా దాడులు చేస్తున్నదని విద్యార్థుల ఆరోపణ. తక్షణమే దాడులు ఆపాలని, చర్చలు ప్రారంభించాలని కోరుతూ విద్యార్థులంతా యూనివర్సిటీ క్యాంపస్‌లో నినాదాలు చేశారు. దీనితో రంగంలోకి దిగిన పోలీసులు పలువురు విద్యార్థులను అరెస్టు చేశారు. ఇలావుంటే, న్యూయార్క్, కలంబియా, టెక్సాస్ తదితర ప్రాంతాల్లోనూ పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు జరుగుతున్నాయి.

## రష్యాలో ఫోర్బ్స్ జర్నలిస్టు గృహ నిర్బంధం



నకిలీ వార్తలు ప్రచారం చేశాడనే ఆరోపణలపై ఫోర్బ్స్ జర్నలిస్టు సెర్గీ మింగాజోవ్‌ను రష్యా కోర్టు గృహ నిర్బంధంలో ఉంచింది. ఈ విషయాన్ని రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ ఆర్‌ఐఎ నొవోస్తి వెల్లడించింది. అందుబాటులో ఉన్న వివరాలను అనుసరించి, రష్యా సైన్యంపై మింగాజోవ్ తప్పుడు వార్తలను ప్రచారం చేశాడు. రష్యా దళాల ఉపసంహరణ తర్వాత, కైవ్ శివార్లలోని బుచా పట్టణంలో రష్యా సైనిక వాహనాల శిథిలాలను ఉక్రేన్ సైనికులు తనిఖీ చేస్తున్నట్టు మింగాజోవ్ ఒక వార్తను ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే, దీనిని తప్పుడు వార్తగా రష్యా సైనిక దళాలు పేర్కొన్నాయి. సైనిక వాహనాలకు ఎలాంటి నష్టం జరగలేదని, అక్కడ శిథిలాలు ఉన్నట్టు చెప్పడం సమాజాన్ని తప్పుతోవ పట్టించడమేనని విమర్శించాయి. సైన్యం ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు మింగాజోవ్‌ను అరెస్టు చేసి, కోర్టు ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న అనంతరం అతనికి గృహ నిర్బంధాన్ని విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. ఈ శిక్ష ఎంతకాలం అమల్లో ఉంటుందనేది ఇంకా తెలియరాలేదు.

# కెన్యాలో శాంతించని వరుణుడు








కెన్యాలో గత కొన్ని వారాలుగా, విరామం లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. సరస్సులు, చెరువులు పొంగిపొరలుతుండగా, వరద నీటితో నదులు పరవళ్లు తొక్కుతున్నాయి. సుమారు నెల రోజుల వ్యవధిలో కనీసం 70 మంది మరణించాలని కెన్యా అధికారిక ప్రకటన విడుదల చేసింది. తూర్పు ఆఫ్రికా దేశమైన కెన్యా రాజధాని నైరోబీతో పాటు, దేశంలోని పశ్చిమ, మధ్య ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వరదల్లో వందలాది మంది మృతి చెందారని అనధికార వార్తలు వస్తున్నప్పటికీ, కెన్యా ప్రభుత్వం మాత్రం మృతుల సంఖ్య వందకులోపే ఉందని వాదిస్తున్నది. కాగా, అత్యవసర సహాయ చర్యల కోసం ప్రనుత్వం 4 బిలియన్ డెన్యా షిల్లింగ్స్ (సుమారు 29 బిలియన్ డాలర్లు)ను కేటాయించింది. వేలాది ఇళ్లు కొట్టుకుపోగా, కొన్ని పాక్షికంగానూ, మరికొన్ని పూర్తిగానూ ధ్వంసమయ్యాయి. రోడ్లపై భారీగా మురద మేటలు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. కనీసం 130,000 మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇలావుంటే, మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని కెన్యా వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.


**టాంజానియాలో..**

ప్రపంచంలోనే అత్యంత పేద దేశాల్లో ఒకటైన టాంజానియాలోని రుఫీజీ జిల్లాను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. మొహోరో గ్రామం మొత్తం నీటిలో మునిగిపోయింది. గ్రామస్థులను సహాయక బృందాలు పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే, ఆస్తి నష్టం మాత్రం భారీగానే ఉంటుందని అంటున్నారు. కాగా, ఉగాండాను కూడా భారీ తుఫాన్లు వేధిస్తున్నాయి. నదులు పొంగిపొర్లుతున్నాయి. ఇద్దరు మరణించినట్టు అధికారులు ప్రకటించగా, వందలాది మంది గల్లంతయ్యారని స్థానికులు అంటున్నారు. గత సంవత్సరం చివర్లో, కెన్యా, సోమాలియా, ఇథియోపియాలో వర్షాలు, వరదల కారణంగా 300 మందికి పైగా మరణించారు, ఈ ప్రాంతం నాలుగు దశాబ్దాలలో కరువు నుండి కోలుకోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలోనే ప్రకృతి బీభత్సానికి తిరిగి కష్టకాలం మొదలైంది. మిలియన్ల మంది ప్రజలు ఆకలితో అల్లాడుతున్నారు. ఈ దేశాల్లో విపరీతమైన వర్షాలకు, ప్రకృతి బీభత్సాలకు ఎల్ నినో పరిస్థితులు కారణమని వాతావరణవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిస్థితి సాధారణంగా ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఉష్ణోగ్రతలతో ముడిపడి ఉంటుంది, ఇది ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో కరువు లేదా భారీ వర్షాలకు దారితీస్తుంది.

# గాంగ్జూలో సుడిగాలి బీభత్సం



చైనాలోని గాంగ్జూలో సుడిగాలి బీభత్సం సృష్టించింది. కనీసం ఐదుగురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. చైనీస అధికార మీడియా 'జిన్‌హువా' కథనాల ప్రకారం, గాంగ్జూలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో అత్యం త బలమైన సుడిగాలులతో వాహనాలు దెబ్బతిన్నాయి. దీనికితోడు ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన జతకలవడంతో 141 ఫ్యాక్టరీ భవనాలు ధ్వంసమయ్యాయి. 33 మంది గాయపడ్డారు. రహదారిపై ఓ ట్రక్కు బోల్తా పడింది. అనేక కార్లు శిథిలాల కింద చిక్కుకున్నాయి. అవి పూర్తిగా ధ్వంసమయ్యే ప్రమాదం కనిపిస్తున్నది. గాలివాన తీవ్రత కారణంగా, పలు భవనాల కిటికీలు, తలుపులు దెబ్బతిన్నాయి. అద్దాలు పగిలిపోయాయి. గాంగ్జూలోని బైయిన్ జిల్లాలోని పలు గ్రామాలను సుడిగాలి ముంచెత్తింది. ఒక ఫ్యాక్టరీలోని ఫర్నీచర్ వీధిలో పడిపోగా, పలు గృహాలు పగుళ్లు తీశాయి. అమెరికా ట్రెజరీ సెక్రెటరీ జానెట్ ఎల్లెన్ ఈనెల ప్రారంభంలో చైనాలో అధికారిక పర్యటనలో భాగంగా గాంగ్జూను కూడా సందర్శించారు. గతంలో కాంటన్ అని పిలిచే ఈ నగరం ఇటీవలే కాంటన్ ఫెయిర్‌ను కూడా నిర్వహించింది, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులను ఆకర్షించే ప్రధాన ఎగుమతి, దిగుమతులకు సంబంధించిన ప్రదర్శన.



# కంపెనీలు అరవై.. ప్లాస్టిక్ కాలుష్యంలో సగానికిపైగా వాటా

ప్లాస్టిక్ కాలుష్యం ప్రంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థకు ఎక్కువ శాతం దేశాలు పెద్దపీట వేయడంతో, కాలుష్యాన్ని తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలు తగిన ఫలితాన్ని ఇవ్వడం లేదు. కేవలం 60 కంపెనీలే ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యంలో సగానికిపైగా వాటాను కలిగి ఉందంటే ఆశ్చర్యం కలగక మానదు. కానీ, అంతర్జాతీయ స్వచ్ఛంద సేవలకు బృందం విడుదల చేసిన నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నది. ఆ నివేదిక అందించిన వివరాల ప్రకారం, ఆల్ట్రియా, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్, డానోన్, నెస్లే, పెప్సికో, కోకాకోలా వంటి ఆరు కంపెనీలకు, 25 శాతం కంటే ఎక్కువ వాటా ఉండడం గమనార్హం. ప్లాస్టిక్ ఉత్పత్తి ఇప్పటికే అత్యధిక స్థాయికి చేరుకోవడం, అది నేలలో త్వరగా కరగకపోవడం వంటి కారణాలతో, ఇప్పుడు ఏ కొంత శాతం ఉత్పత్తి పెరిగినా, అంతకు రెట్టింపు స్థాయిలో కాలుష్యం కూడా పెరుగుతున్నది. ఈ బృందం ఐదు సంవత్సరాలు కష్టపడి, 84 దేశాలలో 1,870,000 కంటే ఎక్కువ ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను సేకరించి సర్వే చేసింది. సేకరించిన చెత్తలో ఎక్కువ భాగం ఆహారం, పానీయాలు, పొగాకు ఉత్పత్తుల కోసం 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్' అని గుర్తించింది. ప్లాస్టిక్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న కంపెనీలే, ఫలితాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్టాక్‌హోమ్ రెసిలెన్స్ సెంటర్‌లోని ప్లాస్టిక్ కాలుష్య పరిశోధకురాలు పాట్రిసియా విలరుబియా గోమెజ్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ప్రస్తావించాలి. ఈ అధ్యయనంలో కీలక పాత్రపోషించి, నివదిక రచనలోనూ చురుగ్గా వ్యవహరించిన గోమెజ్ డిమాండ్‌ను అనుసరించి, కాలుష్యకారక కంపెనీలపై ప్రపంచ దేశాలు కఠిన చర్యలు తీసుకోవాలి. అంతేగాక, నష్టపరిహారాన్ని కూడా డిమాండ్ చేయాలి. కానీ, ఇప్పటి వరకూ ఈ దిశగా ఏ ఒక్క ప్రయత్నం జరగడం లేదు. ఒకవైపు కాలుష్య సమస్యపై అంతర్జాతీయ స్థాయిలో సమావేశాలు, సదస్సులు జరుగుతునే ఉన్నాయి. తీర్మానాలు చేస్తునే ఉన్నారు. కానీ, అమలు కావడం లేదు. ప్రపంచ మానవాళితో కొన్ని బడా బహుళజాతి కంపెనీలు చెలగాటం ఆడుతునే ఉన్నాయి. ఆల్ట్రియా, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ అనే రెండు పొగాకు కంపెనీలకు మొత్తం బ్రాండెడ్ ప్లాస్టిక చెత్తలో 2 శాతం వాటా ఉన్నాయి. నెస్లే, డానోన్ చెరి 3 శాతం ప్లాస్టిక్‌ను




ఉత్పత్తి చేయగా, విస్మరించిన ప్యాకేజింగ్స్‌లో 5 శాతం వాటాతో ప్రమాదకర కంపెనీలుగా అవతారమెత్తాయి. బ్రాండెడ్ ప్లాస్టిక్ వ్యర్థాల్లో 11 శాతం పెప్సికో, కోకాకోలకు సంబంధించినదే. ప్లాస్టిక్ ఉత్పత్తిని, తద్వారా వ్యర్థాలను తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రకటించిన చాలా కంపెనీలు, వాస్తవానికి అలాంటి చర్యలు ఏవీ తీసుకోవడం లేదు. ఫలితంగా సమస్య రోజురోజుకూ పెరుగుతునే ఉంది. 2018–2023 మధ్య కాలంలో, అంటే, ఐదేళ్లలో ప్లాస్టిక్ వినియోగాన్ని 62 000 టన్నులకు సమానమైన 8 శాతం తగ్గించినట్టు డానోన్ ప్రకటించింది. అంటే, ఈ కంపెనీ ప్లాస్టిక్ వినియోగం సున్నాకు చేరుకోవాలంటే కనీసం మరో ఏడెనిమిది దశాబ్దాలు వేచిచూడాలి. ఇలాంటి కంపెనీలపై ఆయా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదు. ఇతర దేశాలు లేదా అంతర్జాతీయ సంస్థలు, సమాఖ్యలు, సంఘాలు చర్యలు తీసుకునే వీలులేదు. ఎవరికివారు పరిస్థితులను గ్రహించి, యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకుంటేతప్ప భవిష్యత్ తరాలకు అగ్నిగోళాన్ని, రోగకారకమైన కాలుష్య వ్యర్థాలను మాత్రమే అందించగలుగుతాం.

# కట్టుదిట్టంగా 'షరియా'

ఇస్లామిక్ షరియా చట్టాన్ని ఇరాక్ కట్టుదిట్టంగా అమలు చేస్తున్నది. కట్టుబాట్లను ఉల్లంఘించిన వారికి కఠినమైె శిక్షలు విధిస్తున్నది. తాజాగా స్వలింగ సంపర్కులపై కొరడా ఝుళిపించింది. దీనిని నేరంగా పరిగణించి గరిష్టంగా 15 సంవత్సరాల జైలు శిక్ష విధించే తీర్మానాన్ని ఇరాక్ పార్లమెంటు ఆమోదించింది. షియా ముస్లింలు ఎక్కువ శాతం ఉన్న పార్లమెంటులో, షరియాకు అత్యధిక ప్రాధాన్యం ఉంది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా గుర్తిస్తున్న స్వలింగ సంపర్కులు, ట్రాన్స్‌జెండర్లు (ఎల్‌జిబిటిక్యూ) హక్కులను ఇరాక్ పూర్తిగా వ్యతిరేకించింది. స్వలింగ సహజీవనాలు, వివాహాలను చట్టవ్యతిరేకంగానేగాక, అనైతికంగా కూడా అభివర్ణించింది. ఇలాంటి విపరీత ధోరణుల నుంచి ఇరాక్‌ను రక్షించమే లక్ష్యమని అక్కడి పార్లమెంటు స్పష్టం చేసింది. వ్యభిచారానికి పదేళ్ల గరిష్ట శిక్ష విధించాలని నిరయించింది. స్వలింగ సంపర్కాన్ని లేదా వ్యభిచారాన్ని ప్రోత్సహించే ఎవరికైనా కనీసం ఏడేళ్ల జైలు శిక్ష విధించాలని తాజా చట్టంలో పేర్కొంది. నిజానికి మొదట్లో స్వలింగ సంపర్కులకు మరణ శిక్ష విధించాలని పేర్కొంటూ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే, అమెరికా, ఐరోపా దేశాల నుంచి పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇరాక్ మానవ హక్కుల సంఘాలు కూడా ఈ ప్రయత్నాన్ని వ్యతిరేకించాయి. దీనితో, తప్పనిసరి పరిస్థితుల్లో మరణ శిక్షను తగ్గిస్తూ, కారాగార శిక్షలను పార్లమెంటు ఖరారు చేసింది. లౌకిక విధానాన్ని కాకుండా, మత రాజ్యంగా ఏర్పడిన దేశాల దుస్థితికి పాకిస్తాన్, అఫ్గానిస్థాన్ వంటి దేశాలు ప్రత్యక్ష నిదర్శనాలుకాగా, ఇరాక్ కూడా అదే దిశగా పయనిస్తున్నది. ఇలావుంటే, అవర్ వరల్డ్ ఇన్ డేటా ప్రకారం, 60 కంటే ఎక్కువ దేశాలు స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించాయి. 130 కంటే ఎక్కువ దేశాలు చట్టబద్ధం చేశాయి.

## కెసిఆర్ బాధ విద్యుత్ కోసం కాదు.. పొలిటికల్ పవర్ లేదని

ప్రజాపక్షం/హైదరాబాద్: కెసిఆర్ బాధ విద్యుత్ కోసం కాదని, పొలిటికల్ పవర్ లేదని బాధపడుతున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. పది సంవత్సరాలు కెసిఆర్ సిఎంగా ఉన్నపుడు ట్విట్టర్ లేదని, ఆయన ప్రతిపక్షంలోకి రాగానే ట్విట్టర్ వచ్చిందా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కెసిఆర్‌కుప్రజలు గుర్తురాలేదని, ప్రతిపక్షంలోనికి రాగానే ప్రజలు గుర్తుకొచ్చారా? అని ప్రశ్నించారు. గత్యంతరం లేకనే కెసిఆర్ లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నారన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ఎప్పుడైనా సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నారా అని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 14 లోక్‌సభ సీట్లు వస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

## 'గోదావరి' తరలిస్తారు!

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదని చెప్పారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా వరంగల్ పార్లమెంటు బిఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

కడియంకు రాజకీయ సమాదే..

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన మోసానికి శాశ్వతంగా ఆయనకు ఆయనే రాజకీయ సమాధి చేసుకున్నట్లు అయిందని అన్నారు. మరో మూడు నెలల్లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక వస్తుందని, అప్పుడు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా డాక్టర్ తాటికొండ రాజయ్య ఎన్నికవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూధనచారి, మాజీమంత్రి ఎర్రబెల్లి దయకర్ రావు, మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొన్నారు.

## మద్యం, డ్రగ్స్ సీజ్

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో నగదు రూ. 63.41 కోట్లను, రూ. 5,38,12,583 విలువ చేసే మద్యం, రూ. 7,12,31,697 విలువ చేసే నార్కోటిక్ డ్రగ్స్‌ను, పోలీసులు సీజ్ చేశారు. అలాగే లైసెన్సులు కలిగిన 7174 ఆయుధాలను, లైసెన్స్ లేని 14 ఆయుదాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నిబంధనల విరుద్ధంగా అక్రమంగా రవాణ చేస్తున్న వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఆరు పోలింగ్ స్టేషన్లలో రీపోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 19న జరిగిన తొలి విడత ఎన్నికల్లోనూ ఇన్నర్ మణిపూర్ నియోజకవర్గంలో హింసాత్మక ఘటనలు జరిగాయి. సుమారు 3,000 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరుగగా, 11 పోలింగ్ కేంద్రాల్లో హింసాత్మక ఘటనలు చేటుచేసుకున్నాయి. ఈవీఎంలను కొందరు దుండగులు ధ్వంసం చేశారు. దీంతో 11 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఓటింగ్ చెల్లదని ప్రకటించిన ఈసీ రెండో విడత పోలింగ్‌కు నాలుగు రోజుల ముందు ఏప్రిల్ 22న రీపోలింగ్ నిర్వహించింది. అపరిష్కృత సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారుల వైఫల్యానికి నిరసగా కుకీ–జోమి తెగకు చెందిన పలు పౌర సమాజ సంస్థలు, గ్రూపులు ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చాయి. 'నో జస్టిస్ నో ఓట్' అనే సిద్ధాంతానికి అనుగుణంగా ఎన్నికల బహిష్కరణకు నిర్ణయించినట్టు ఆ గ్రూపులు ప్రకటించాయి. మణిపూర్‌లో 2023 మే నుంచి మెయితీలు, కుకీల మధ్య జాతుల వైరం భగ్గుమని హింసాత్మక ఘటనలు చేటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 60,000 మందికి పైగా నిరాశ్రయిలయ్యారు.

## బిజెపి అన్యాయాలను ఎండగట్టేందుకు మరింత కృషి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశానికి, రాష్ట్రానికి, ప్రజలకు బిజెపి చేసిన అన్యాయాలను ఎండగట్టే కృషిని మరింత ఉధృతం చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో సిపిఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌ను బలపర్చాలని, మిగిలిన 16 నియోజకవర్గాల్లో మతోన్మాద బిజెపిని ఓడించేందుకు, ఇండియా బ్లాక్‌లో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను బలపర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. టి.జ్యోతి అధ్యక్షతన సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాపితంగా బిజెపి మతోన్మాద శక్తుల ఓటమికి సిపిఐ(ఎం) నిర్వహిస్తున్న రాజకీయ ప్రచార అంశంపై ఈ సమావేశంలో సమీక్షించినట్టు సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మోదీలో ఓటమి భయం పట్టుకుంది

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మోదీలో ఓటమి భయం పట్టుకున్నదని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే కులగణన చేస్తామని ప్రకటించడంతో బిజెపి దిగజారి మాట్లాడుతుందని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో ప్రధాని మోదీ అయోధ్య రామ మందిరాన్ని నిర్మించడం తప్ప .అభివృధి చేయలేదని ఆరోపించారు. రిజర్వేషన్లను, రాజ్యాంగాన్ని తొలగిస్తామని బిజెపి చెబుతోందని, కాంగ్రెస్‌కు ఓటేస్తే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు న్యాయం జరుగుతుందని హనుమంతరావు తెలిపారు.మోదీ ఆలోచన మొత్తం కార్పొరేట్ స్థాయేనని, ఆయన మరోసారి అధికారంలోనికి వస్తే ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తారని విమర్శించారు.

## ఊపందుకుంటున్న ప్రచారం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మండుతున్న ఎండలలో ఇప్పుడిప్పుడే పార్లమెంటు ఎన్నికల ప్రచారం ఊపందుకుంటుంది. ఎన్నికల ప్రక్రియలో చివరి అంకానికి ముందు నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఉప సంహరణ కార్యక్రమం సోమవారం తో ముగియ నుంది. ఉప సంహరణలు ముగిస్తే ఎన్నికల ప్రచారం మరింత జోరందుకునే అవకాశం ఉంది. ఇటు ఖమ్మం పార్లమెంటుతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఉన్న మూడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపిలు ప్రచార కార్యక్రమాన్ని ఉధృతం చేసే పనిలో ఉన్నాయి. ఖమ్మం పార్లమెంటుకు సంబంధించి కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక ఆలస్యమైనప్పటికీ ప్రచారంలో ముందు వరుసలో నిలుస్తుంది. జిల్లాకు చెందిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలుపు బాధ్యతను భుజాన వేసుకున్నారు. నామినేషన్ల ఘట్టం పూర్తి కాగానే సభలు, సమావేశాలతో క్యాడర్‌ను పరుగులు పెట్టిస్తున్నారు. ఖమ్మం, కొత్తగూడెం, పాలేరు నియోజక వర్గాల స్థాయిలో వామపక్షాలతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి శనివారం దిశా నిర్దేశం చేసిన నాయకులు ఆదివారం సత్తుపల్లి నియోజక వర్గ సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతుండడం సానుకూల అంశంగా మారింది. అభ్యర్థి ఎంపిక కూడా కాంగ్రెస్‌కు కొంత కలిసి వచ్చే అంశమే. ఇక బిఆర్‌ఎస్ అభ్యర్థి ఎంపిక జరిగి చాలా రోజులైనప్పటికీ ప్రచారంలో జోష్‌ను నింపలేకపోయారు. వారం రోజులుగా బిఆర్‌ఎస్ ప్రచారం క్రమేపి ఊపందుకుంటున్న సమయంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం, తల్లాడ, కొత్తగూడెంలో ఆయన రోడ్డు షో నిర్వహించనున్నారు.

## సమాధిని తవ్వకుంటున్న బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

దోచి పెడుతున్నారని విమర్శించారు. స్వయం ప్రతిపత్తితో కొనసాగాల్సిన ఇడి, సిబిఐ లాంటి సంస్థలను అధికార దాహంతో తమ చెప్పు చేతల్లో పెట్టుకుని ప్రజాహక్కుల కోసం పోరాడుతూ ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు పంపి నోరు నొక్కేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇక రాష్ట్రంలో గత పదేళ్ల కాలం పాటు పాలించిన బిఆర్‌ఎస్ పార్టీ ప్రజలను నిలువెత్తునా ముంచిందని, ప్రజల పురోగతి, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేయకుండా అవినీతి అక్రమాలతో లక్షల రూపాయలు దోచుకొందన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరుస్తున్న మల్కాజిగిరి ఎంపి స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సునీతా రెడ్డి విజయానికి పార్టీ శ్రేణులు సంఘటితంగా, ప్రణాళికాయుక్తంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సాంబశివరావు కోరారు. గత ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపిగా ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి పది వేల మెజారిటీతో గెలుపొందాపరని, ఈ ఎన్నికల్లో సునీతారెడ్డికి మరింత భారీ మెజారిటీ ఓట్లు దక్కేలా పార్టీ శ్రేణులు పని చేయాలన్నారు. బిఆర్‌ఎస్, బిజెపిలు వెనుక చాటుగా చీకటి ఒప్పందం చేసుకున్నారన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ హామీలకు జవాబుదారీ తనం లేదని, దేశ ప్రజలు బిజెపిని విశ్వసించటం లేదని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ నీటిలో కల్సి పోయిందన్నారు. మరో సారి బిజెపి అధికారంలోకి వస్తే మోదీ పూర్తి స్థాయి నియంతలా మారి ప్రజల స్వేచ్ఛ, హక్కులను కాలరాస్తారన్నారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సునీతారెడ్డి మాట్లాడుతూ తాను అన్ని వేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రాంతాన్ని ప్రగతి పథంలోకి తీసుకొని వెళ్తానన్నారు. సిపిఐ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్, పార్టీ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రవీంద్ర చారి. మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి., ఈ ఉమా మహేష్, పార్టీ నేతలు రొయ్యల కృష్ణమూర్తి, ఎస్.శంకరరావు, ఎస్.శంకర్‌రావు, టి.శంకర్,సిహెచ్ దశరథ్, పుట్ట లక్ష్మణ్, కె.ధర్మేంద్ర తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బుద్ధి చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

చాంద్రాయణగుట్ట పివి రోడ్ నెంబర్ సెవెన్ వరకు మెట్రోను పొడిగిస్తామని, అదేవిధంగా అంబర్‌పేట వరకు మెట్రోను విస్తరింపచేస్తామని తెలియజేశారు.

**టిఆర్‌ఎస్‌కు ఓటేస్తే.... బిజెపికి వేసినట్టే**

టిఆర్‌ఎస్‌కు ఓటేస్తే బిజెపికి ఓటు వేసినట్టేనని, రెండు పార్టీలు లోపాయి కారికంగా ఒప్పందం కుదుర్చుకున్నాయని, ప్రజలను మభ్యపెట్టడానికి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఓట్లు చీల్చే విధంగా బిజెపి ప్రయత్నిస్తుందని, వారికి ఓటుతోనే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ప్రజలకు గుర్తు చేశారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి, టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో వరదలతో వాహనాలు కొట్టుకోపోతే.. ఆనాడు బిజెపి అధ్యక్షుడు బండి ఇప్పిస్తాం... గుండె పోతే గుండె ఇస్తా అని చెప్పారని, కానీ బండి లేదు గుండు లేదన్నారు. కార్పొరేటర్ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గంలో 11 డివిజన్లలో 11 కు 11 బిజెపి గెలిచిందని, కానీ కార్పొరేటర్లకు కనీసం సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించలేని స్థాయిలో ఉన్నారని, వారికి తెలియని సమస్యలు ఈటలకు ఏ విధంగా తెలుస్తాయో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. మూసీ పరీవాక ప్రాంతంలో ఉన్న కాలనీలకు వరద ప్రభావం లేకుండా చూసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. బిజెపి అధికారం వచ్చేందుకు తమకు 400 సీట్లు వస్తాయని మోసపూరిత మాటలతో మోసం చేయడానికి మరో మారు ప్రజల ముందుకు వస్తున్నారని, అధికారంలో రాగానే ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లు తీసేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారన్నారు. 118 జీవధార భూ రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కారం చేస్తామని గత ప్రభుత్వం జీవో అమలు చేస్తే, ఆ జీవధార ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరాలేదని, దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలియజేయడంతో ఎన్నికల కోడ్ ముగియగానే 118 జీవోను ప్రక్షాళన చేసి గృహ నిర్మాణదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని వారి మెజార్టీతో గెలిపించాలని గెలిపిస్తేనే ఈ ప్రాంత సమస్యలు పరిష్కారం చేయడానికి సులువుగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బానోత్ సుజాత నాయక్, డివిజన్ అధ్యక్షులు కుంట్ల నరసింహ యాదవ్ , ముకుటం సదాశివుడు తదితరులు పాల్గొన్నారు.

## కనీస ఉమ్మడి కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

గడువులోగా వాటిని ఎలా నెరవేరుస్తామనే దానిపై కూడా ప్రజలకు చెప్పాలని సింగ్ పేర్కొన్నారు. జార్ఖండ్‌లో రెండవ ర్యాలీకి ముందే ఉమ్మడి హామీలకు సంబంధించి పార్టీలతో చర్చించాలని భావించినప్పటికీ అది నెరవేరలేదు. ప్రతిపక్ష పార్టీలు విడుదల చేసిన మ్యానిఫెస్టోలలో నిరుద్యోగం, కుల గణన, కనీస మద్దతు ధరకు చట్టబద్ధం చేయడం వంటి కొన్ని హామీలు ఉన్నప్పటికీ, పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) వంటి కీలక హామీపై కాంగ్రెస్, ఎస్‌పి, ఆర్‌జెడి మౌనం వహించగా, డిఎంకె, సిపిఐ, సిపిఐ(ఎం) రద్దుకు హామీ ఇచ్చాయి. అయితే కుల గణనను కాంగ్రెస్, ఆర్‌జెడి, ఎస్‌పి, సిపిఐ, సిపిఐ(ఎం), డిఎంకెతో సహా అనేక ఇండియా కూటమి పార్టీలు కీలంగా తీసుకున్నాయి. టిఎంసి మాత్రం ఈ సమస్యపై మౌనంగా ఉంది, కానీ గుర్తించబడని వర్గాలకు ఒబిసి స్థితిని అంచనా వేయడానికి టాస్క్‌ఫోర్స్‌కు హామీ ఇచ్చింది.

## బిజెపి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

కలిసి పనిచేసిందని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అధికారాన్ని కోల్పోయిందని గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు విప్లవాత్మక పనులు చేస్తామన్నారు. పేదల కుటుంబాలతో కూడిన ఒక జాబితాను రూపొందిస్తామన్నారు. కుటుంబంలో ఒక మహిళను ఎంపిక చేసుకుని ఆమె బ్యాంకు ఖాతాలో ప్రతి ఏడాది రూ. లక్ష వేస్తామని రాహుల్ హామీనిచ్చారు. 'పెహ్లీ నౌక్రీ పక్కీ' పథకాన్ని తీసుకువస్తామని, దీని ద్వారా డిగ్రీ, డిప్లొమా కలిగిన నిరుద్యోగులందరూ అప్రెంటీస్‌షిప్‌ను పొందుతారన్నారు. ఏడాదిలోనే తొలి ఉద్యోగం ఇస్తామని హామీనిస్తున్నామన్నారు. అదే విధంగా ఒడిశాలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే మహిళలకు నెలకు రూ.2వేలు, నిరుద్యోగ యువకులకు నెలకు రూ.3వేలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఎల్‌పిజి సిలిండర్‌కు రూ.500 చొప్పున అందజేస్తామని చెప్పారు. అంకుల్‌జీ 22 మంది కోటీశ్వరుల కోసం పనిచేశారని ప్రధానినుద్దేశించి వ్యాఖ్యానించారు. తాము మాత్రం కోటీశ్వరులను సృష్టించబోతున్నామన్నారు. అదివాసీకి బదులుగా గిరిజనులను 'వనవాసీ' లేదా అటవీ నివాసులు అని బిజెపి సంబోధిస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామన్నారు. అవసరం వచ్చినప్పుడు, పంట రుణాలను మాఫీ చేస్తుందని, అన్ని పంటలకు ఎంఎస్‌పి కోసం చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ కూడా చేస్తుందని వాగ్దానం చేశారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల జీతం రెట్టింపు చేస్తామని, ఉపాధిహామీ వేతనాన్ని రోజుకు రూ.400లకు పెంచుతామని చెప్పారు. ఒడిశాలో నాల్గొవ దశ కింద లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. రాష్ట్రంలో 21 లోక్‌సభ స్థానాలు, 147 మంది సభ్యుల అసెంబ్లీ ఉన్నాయి.

## ఎన్ని హామీలు నెరవేర్చారు..

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్, 10 లక్షల ఆరోగ్యశ్రీ అమలు చేశామన్నారు. కెసిఆర్ ఇచ్చిన డబుల్ బెడ్‌రూంలు ఎందరికి ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ప్రతి యేటా 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని, రూ.5 లక్షలు ఇస్తే మీరే ఇళ్లు కట్టుకోవాలన్నారు. ఆగస్టు నెలలో రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వచ్చే వర్షాకాల పంటకు వరికి రూ.500 బోనస్ ఇస్తామన్నారు. బిజెపి పదేళ్ల అధికారంలో యేడాదికి 2 కోట్ల ఉద్యోగాలు, నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు, రైతుల ఆదాయం రెట్టింపు, రైతులకు పెన్షన్, తెలంగాణ విభజన హామీలు అమలు చేసి ఉంటే తమ అభ్యర్థి పోటీ నుంచి తప్పుకుంటాడని, ధైర్యం ఉందా? అని సవాల్ చేశారు. 200414 మధ్య కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే చర్చకు సిద్దమన్నారు. పదేళ్లలో ఒక్క హామీ అమలు చేయకుండా ఏ మొఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. శ్రీరామ నవమి, రాముడి కళ్యాణం జరిగిపోయిదని, ఆ తర్వాత అక్షింతలు వస్తాయా? కాక ముందే అక్షింతలు వస్తాయా? అని ప్రశ్నించారు. అయోధ్యలో రాముడి విగ్రహం పెట్టకముందే ఊర్లలోకి అక్షింతలు వచ్చాయన్నారు. దేవుడి ఫోటో పెట్టుకుని రాముడి పేరుతో ఓట్లు అడుగుతున్నారన్నారు. ఎంపిగా ఈ నియోజకవర్గానికి ఏం చేశారో చర్చకు సిద్ధం కావాలన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని, కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావు గెలిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బావుపేట మార్కెట్ యార్డు అభివృద్ధి చేస్తామన్నారు.

# 18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024



| పోలింగ్ | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 26 | మే 7 | మే 13 | మే 20 | మే 25 | జూన్ 1 | ఓట్ల లెక్కింపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సీట్లు | 102 | 89 | 94 | 96 | 49 | 57 | 57 | జూన్ 4 |

## అన్న కుమారుడి ఘనకార్యం


### కుమారస్వామికి ఇరకాటం..





కర్నాటక రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మాజీ ప్రధాని, జెడిఎస్ అధినేత హెచ్‌డి దెవె గౌడ మనుమడు అపజ్వల్ రేవన్నపై వచ్చిన సెక్స్ కుంభకోణం ఆరోపణలు, కుమార స్వామిని ఇరకాటంలో పెట్టాయి. దెవెగౌడ పెద్ద కుమారుడు హెచ్‌డి రేవన్న కుమారుడైన 33 ఏళ్ల ప్రజ్వల్ గతంలో కర్నాటక మంత్రిగా కూడా పని చేశారు. హసన్ నిజయోజకవర్గం ఎంపిగా ఉన్న ఆయనకు సంబంధించిన కొన్ని సెక్స్ వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో, కలకలం రేగింది. హసన్ నియోజకవర్గం నుంచి బిజెపి, జెడిఎస్ ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రజ్వల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, హసన్ నిజయోకవర్గంలోని కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున నిరసనలకు దిగడం సమస్య తీవ్రతను మరింత పెంచింది. ఈ వ్యవహారంపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) దర్యాప్తుకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆదేశాలు కూడా జారీ చేశారు. ఈ వ్యవహారం మొత్తం అటు కర్నాటక మాజీ ముఖ్యమంత్రి, దెవెగౌడ రెండో కుమారుడు కుమారస్వామికి తలనొప్పి వ్యవహారంగా మారింది. తన సోదరుడి కుమారుడు ప్రజ్వల్ సెక్స్ కుంభకోణంలో చిక్కుకోవడం, అతను హసన్ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా బరిలో ఉండడం కుమారస్వామిని ఇరుకున పెట్టాయి. సిట్ నివేదిక వచ్చిన తర్వాత నిజానిజాలు బయటపడతాయని ఆయన మీడియాతో చెప్పుకొచ్చాడు. పొరపాటు చేసినట్టు రుజువైతే, ఎవరినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. కానీ, ఈ వ్యవహారం జెడిఎస్‌కు నష్టం చేస్తుందనేది వాస్తవం. గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ పార్టీని భాగస్వామిగా చేర్చుకున్న బిజెపి కూడా తగిన మూల్యాన్ని చెల్లించుకోక తప్పదు. ప్రజ్వల్ ప్రస్తుతం దేశంలో లేదని పోలీసులు ప్రకటించడం కొసమెరుపు.

## కార్పొరేట్ సామాజిక బాధ్యత ఎక్కడ?




కార్పొరేట్ రంగానికి పెద్ద పీట వేస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఎన్నో సందర్భాల్లో దేశాభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్నది. కానీ, ఇప్పటికీ దేశంలో 80 కోట్ల మంది ఉచిత రేషన్‌పైనే ఆధారపడి బతుకున్నారని మోదీ సర్కారే ప్రకటించడం, వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతున్నది. పారిశ్రామిక అభివృద్ధిని ఎవరూ కాదనరు. సరళీకృత ఆర్థిక విధానాన్ని అనుసరించి ప్రైవేటు సంస్థల రాకను కూడా ఎవరూ వ్యతిరేకించరు. కానీ, కార్పొరేట్ సంస్థలకు అనుమతులు ఇవ్వడం నుంచి వివిధ రకాల సదుపాయాలు కల్పించే వరకూ, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వాలు, అందుకు ప్రతిఫలంగా ఆయా సంస్థలకు సామాజిక బాధ్యతను అప్పచెప్పాలి. దీనిని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) అంటారు. అనేక దేశాల్లో ఇది సమర్థవంతంగా అమలవుతున్న ప్పటికీ, మన దేశంలో మాత్రం అంతంత మాత్రమే. మనది వ్యవసాయిక దేశం. 2023 ఆర్థిక సంవత్సరంలో, స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 39 శాతం గ్రామీణ వ్యవసాయ రంగం నుంచే అందుతున్నది. కాబట్టి, జీవనోపాధిని మెరుగుపరచడం నుండి సరికొత్త ఆవిష్కరణల వరకూ, అన్ని రకాలుగా రైతులను ఆదుకోవడానికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి. వివిధ రకాల ప్రణాళికలను సిద్ధం చేసి, అమలు పరచాలి. మన దేశంలో దాదాపు సగం మంది రైతులకు అవసరమైన వ్యవసాయ ఉపకరణాలు, యంత్రాలు లేవు. వారి సామర్థ్యం, ఉత్పాదకతకు ఈ సమస్య ఆటంకం కలిగిస్తుంది. ప్రతి నాలుగు పొలాలలో మూడు తెగుళ్లు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల నుండి సంభావ్య పంట నష్టాన్ని ఎదుర్కోవడం ఆనవాయితీగా మారింది. ఇది దిగుబడిని తగ్గిసుది. ఆదాయంలో గణనీయమైన కోతకారణంగా రైతులను నష్టాల ఊబిలోకి నెట్టేస్తుంది. 2014 సాధారణ ఎన్నికల సమయంలో, 2023 సంవత్సరంలోగా, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ విషయంపై ఎన్నో ప్రకటనలు చేశారు. కానీ, గత పదేళ్ల కాలంలో రైతుల ఆదాయం పెరిగిన దాఖలాలు లేవు. దాదాపు 50 శాతం మంది రైతులు సాంప్రదాయ ఆర్థిక వనరులను పొందేందుకు కష్ట పడుతున్నారు. వ్యవసాయం మెరుగుపడాలంటే, పెట్టుబడులు అవసరంట. బ్యాంకులు తగినంతగా రుణాలు ఇవ్వడం లేదు. ఈ దిశగా కార్పొరేట్ రంగం దృష్టిని మరల్చి, రైతుల పరిస్థితిని మెరుగుపరచాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదు. తాజా ఎన్నికల సమయంలోనూ, ప్రతిపక్ష పార్టీలను విమర్శించడానికి, మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న మోదీ, ఆయన మంత్రివర్గ సహచరులు, బిజెపి నేతలు, సిఎస్ఆర్ గురించి నామమాత్రంగానైనా మాట్లాడడం లేదు. దేశ సంపద పునర్విభజనపై అనవసర రాద్ధాంతం చేస్తున్న బిజెపి, సంపద కేంద్రీకృతమవుతున్న విషయాన్ని మరుగున పెడుతున్నది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వేల కోట్ల రూపాయలు కార్పొరేట్ సంస్థల నుంచి తీసుకున్న పార్టీ, అలాంటి పథకాన్నే సిఎస్ఆర్‌కు వర్తించదో అర్థం కాదు. రైతుల సంక్షేమం పట్ల కేంద్రానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, వారి అభ్యున్నతిని ఏమాత్రం ఆకాంక్షించడం లేదని స్పష్టమవుతున్నది.



## పాటపై నిషేధం

లోక్‌సభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును ఆ పార్టీ ప్రధాన అస్త్రంగా వినియోగించుకోనుంది. నిజాలు మాట్లాడినందుకు కేజ్రీవాల్‌ను కటకటల్లోకి నెట్టారని పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఆ క్రమంలోనే 'జైల్ కే జవాబ్ మే హమ్ వోట్ దేంగే' (జైలుకు సమాధానంగా మేము ఓటు ఇస్తాం) అంటూ సాగే పాటను విస్తృతంగా ప్రచారం చేస్తున్నది. అయితే, ఈ పాటపై భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) నిషేధం విధించింది. ఈ ప్రచార గీతాన్ని వాడరాదని ఇసిఐ నుంచి ఉత్తర్వులు వచ్చినట్టు ఆప్ సీనియర్ నాయకురాలు, ఢిల్లీమంత్రి అతిషి తెలిపారు. ఒక పార్టీ ప్రచార గీతంపై నిషేధం విధించడం దేశ చరిత్రలోనే బహుశా ఇదే మొదటిసారని ఆమె వ్యాఖ్యానించారు. కాగా, ఈ పాటలో అధికార పార్టీనీ, దర్యాప్తు సంస్థలను చెడుగా చూపుతున్నారని, అందుకే నిషేధం విధించాలని ఇసిఐ ప్రకటించింది. ప్రభుత్వం, వివిధ ప్రభుత్వ సంస్థలను కించ పరిచే విషంగా ఉన్న పాటను అంగీకరించేది లేదని స్పష్టం చేసింది. అయితే ఆప్ మాత్రం ఈ పాటలో వాస్తవాలనే ప్రస్తావించామని, ఎవరినీ కించపరచలేదని అంటున్నది.

### తీవ్రవాదంపై మమత మెతక వైఖరి..

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) చీఫ్ మమతా బెనర్జీపై బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తీవ్ర ఆరోపణలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. తీవ్రవాదంపై మమత మెత వైఖరిని అనుసరిస్తున్నారని నడ్డా ఆరోపణ. పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్‌లో ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు. మమత సర్కారు అవినీతి, దోపిడీ, అక్రమార్జనల్లో మునిగిపోయిందని విమర్శించడగాక, ఇతర దేశాల నుంచి దొంగ చాటుకా బెంగాల్‌లోకి ప్రవేశించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, వారితో బుజ్జగింపు ధోరణిని ప్రదర్శిస్తున్నదని మండిపడ్డారు. ఆయన మాటలు మయన్మార్ నుంచి వలస వస్తున్న రోహింగ్యాలను ఉద్దేశించినవే అనడంలో అనుమానం లేదు. ముస్లిం ఓట్ల కోసం రోహిన్యాలపై చర్యలకు మమత ప్రభుత్వం భయపడుతున్నదని నడ్డా విరుచుకుపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా పలు సందర్భాల్లో ప్రతిపక్ష పార్టీలు, ప్రధానంగా కాంగ్రెస్ బుజ్జగింపు ధోరణిని ప్రదర్శిస్తున్న దంటూ, ముస్లిం మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పించారు. ఇలాంటి వ్యాఖ్యలపై ఇసిఐ స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తున్నది.

## ఎన్నికల్లోనూ వివక్షే..

మహిళలపై మన దేశంలో వివక్ష కొనసాగుతున్నదనడానికి, ఏడు దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలు కూడా ఉదాహరణగా నిలుస్తున్నాయి. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో మొదటి రెండు దశల ఓటింగ్ ఈనెల 19, 26 తేదీల్లో ముగిసింది. ఈ రెండు దశల్లోనూ మొత్తం 1,618 మంది అభ్యర్థులు పోటీపడగా, వారిలో మహిళలు కేవలం 8 శాతం మాత్రమే. దేశంలో నెలకొన్న పురుషాధిక్యతకు ఇది అద్దం పడుతున్నది. మహిళా సాధికారత గురించి నిరంతరం ఉపన్యశించే వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలకు టికెట్లు ఇవ్వడంలో పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తునాన్నిరన్నది స్పష్టమవుతున్నది. కొంత ఎక్కువ, తక్కువలను పక్కకుపెడితే దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఇదే వైఖరిని అవలంభిస్తున్నాయి. తొలి దశలో 135, రెండో దశలో 100 మంది చొప్పున మహిళలు పోటీ చేశారు. ఫేజ్ Iలోని మహిళా అభ్యర్థుల్లో తమిళనాడు నుంచి అత్యధికంగా 76 మంది ఉన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అభ్యర్థుల్లో సగానికిపైగా మహిళా అభ్యర్థులు కేవలం తమిళనాడలోనే ఉన్నారు. ఇక ఫేజ్ IIలో కర్నాటక నుంచి అత్యధికంగా 24 మంది మహిళలు పోటీ చేశారు. మొదటి రెండు దశల్లో పార్టీల వారీగా చూస్తే, కాంగ్రెస్ 44 మందికి, బిజెపి 69 మందికి అవకాశం కల్పించాయి. మహిళలకు టికెట్లు కేటాయించడంలో చిత్తశుద్ధి లేని పార్టీలు, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును ఎందుకు కోరుతున్నాయన్నది ప్రశ్న.



## దేవుడి చుట్టూ రాజకీయాలు

### ఎవరికి వారే వ్యూహ ప్రతివ్యూహాలు

### కరీంనగర్‌లో రసవత్తరంగా ఎన్నికల సమరం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ పార్లమెంటు ఎన్నికలలో బాగంగా ఏడు సెగ్మెంట్లలో రాజకీయ వేడి రాజుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నేతలు మాటల యుద్ధానికి తెరలేపారు. కాంగ్రెస్ నుంచి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్‌కుమార్, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌లు ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. సవాళ్ల ప్రతి సవాళ్ల విసురుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఏ అవకాశాన్ని వదులుకోకుండా పై చేయి సాధించేలా నేతల మాటల దాడి పెంచారు. ఒట్లు, తిట్లు, సవాళ్ల ప్రతి సవాళ్లతో పొలిటికల్ వార్ నడుస్తుండగా ప్రధాన పార్టీలన్నీ దేవుడి చుట్టే రాజకీయం చేస్తుండడం కనిపిస్తోంది. తమ ప్రత్యర్థుల విషయంలో దేవుడి జపం చేస్తూనే ప్రచారం సాగిస్తున్నారు. బిజెపి రాముడి ఫోటోలు, అక్షింతలతో ఓట్లు అడుగుతున్నారంటూ కాంగ్రెస్ విమర్శిస్తోంది. పదేళ్లలో మత విద్వేషాలు తప్ప విభజన హామీలేమయ్యాయని, ఐదేళ్లుగా బండి సంజయ్ నయా పైసా అభివృద్ధి చేయలేదని విమర్శలు గుప్పిస్తోంది. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండె నిండా ఉండాలంటున్నారు. తన హాయంలో కరీంనగర్ పార్లమెంటులో చేసిన అభివృద్ధి బండి సంజయ్, వినోద్ కుమార్ చేయలేదంటున్నారు. మరో వైపు బండి సంజయ్ ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందంటున్నారు. కాంగ్రెస్‌ను ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అంటూ ఘాటుగానే వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ అనే నాణేనికి కాంగ్రెస్, బిఆర్ఎస్ బొమ్మ బొరుసు లాంటి వారని చెబుతున్నారు. ముస్లింల పార్టీ కాంగ్రెస్ అయితే హిందుత్వ టీం బిజెపి అని బండి సంజయ్ చెబుతున్నారు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం పోరాడుతున్నానని, కాంగ్రెస్‌లో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి ఎక్కడికిపోయినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తామంటున్నాడని, వాళ్లు మాట్లాడితే కరెక్టు.. నేను మాట్లాడితే తప్పా? అంటూ ప్రశ్నిస్తున్నారు. దమ్ముంటే ఆరు గ్యారంటీలను అమలు చేస్తే పోటీ నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. ప్రతిగా సవాల్‌ను స్వీకరించిన పొన్నం ప్రభాకర్ పదేళ్లలో బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తే కాంగ్రెస్ అభ్యర్థి పోటీ నుంచి తప్పిస్తామని సవాల్ విసిరారు.

**మారనున్న సమీకరణాలు!**

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని ప్రచారం చేసింది. ఇప్పుడు బిఆర్ఎస్ అదే అస్త్రాన్ని సంధిస్తూ కాంగ్రెస్, బిజెపి ఒక్కటేనని, అందుకు కాంగ్రెస్ నుంచి డమ్మీ అభ్యర్థిని నిలపడమే నిదర్శనమని ప్రచారం చేయడం కరీంనగర్‌లో కొత్త సమీకరణాలకు దారి తీస్తోంది. ఇప్పటికే ప్రచారంలో ముందున్న బిజెపి, బిఆర్ఎస్‌లను నిలువరించేందుకు మంత్రి పొన్నం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆలస్యంగానైనా తన పంతం నెగ్గించుకునేలా కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా వెలిచాల రాజేందర్‌రావును బరిలో నిలిపారు. ఈ క్రమంలో నియోజకవర్గ సమావేశాలు, బూత్‌స్థాయి మీటింగ్‌లు, కార్నర్ మీటింగ్‌లలో ప్రచారంలో దూకుడు పెంచారు. మరో వైపు బిఆర్ఎస్ పార్టీ సైతం ప్రచారంలో ముందంజలో ఉంది. బలమైన పార్టీగా ఉన్న బిఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో చతికిలపడినంత పనయ్యింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తా చాటి ఉమ్మడి జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ మూడు స్థానాలకు పరిమితమయ్యింది. బిజెపికి ఒక్క స్థానమూ రాలేదు. ఓట్లతో పోల్చుకుంటే బిఆర్ఎస్‌కే అధికంగా వచ్చాయి. ఈ క్రమంలో బిఆర్ఎస్ గెలుపు ధీమాలో ఉంది. ఓ వైపు అధికార కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని ఎండగడుతూనే బిజెపి మత విద్వేషాలు తప్ప చేసిందేమీ లేదంటూ వినోద్ కుమార్ ప్రచారం సాగిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రచారంలో దేవుడు అందరివాడంటూ ప్రజలకు వివరిస్తున్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు పెన్షన్ వంటి హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందంటున్నారు. తాజాగా ఆరు గ్యారంటీల హామీల అమలుపై కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు రాజీనామాల సవాళ్ల వరకు వెళ్లింది.

**ఊపందుకోనున్న ప్రచారం**

మరో 14 రోజుల్లో పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ పూర్తిగా సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంది. బిఆర్ఎస్ ఎంపి ఎన్నికల శంఖారావాన్ని గత నెలలో కెసిఆర్ కరీంనగర్ నుంచే శంఖారావం పూరించారు. కెటిఆర్, హరీష్‌రావు సైతం ప్రచారం చేస్తున్నారు. బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్ నామినేషన్‌లో గుజరాత్ ముఖ్యమంత్రి పాల్గొనడంతో పాటు అట్టహాసంగా ర్యాలీ జరిగింది. దీంతో కార్యకర్తల్లోనూ జోష్ కనిపిస్తోంది. మరో వైపు ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జమ్మికుంటలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు తరపున బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ క్రమంలో ప్రధాన పార్టీల్లో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.





## గిరిజనుల సంక్షేమానికి పాటు పడింది... కాంగ్రెస్ ప్రభుత్వాలే

### కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** దేశంలో గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి పాటుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వాలేనని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్లమెంటు కేంద్ర కార్యాలయంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షులు లింగంనాయక్ అధ్యక్షతన పార్లమెంటరీ బంజారా, ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజనులను ఎస్టీ జాబితాలో చేర్చి, రిజర్వేషన్లు, కల్పించింది. దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ యేనని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. దేశంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతుందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే దేశంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. నేను తండాల్లో పర్యటించినప్పుడు ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లే కనిపిస్తున్నాయని అన్నారు. పదేళ్లలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అభివృద్ధి చెప్పకుండా దేవుళ్ల పేరుమీద ఓట్లు అడుగుతున్నదని అన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ పదేళ్లలో బిజెపి ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనులకు చేసిందేమిలేదన్నారు. శ్రీరామ మందిరం, ప్రతిష్టకు, పార్లమెంట్ భవన్ ప్రారంభోత్సవానికి రాష్టపతని పిలవలేదన్నారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే లౌకికవాదానికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో గిరిజనులు, ఆదివాసీలు అధికసంఖ్యలో ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం ఇప్పుడూ మన మహబూబ్‌నగర్ వైపే చూస్తున్నారని, అందుకే సీఎం రేవంత్‌రెడ్డి గౌరవాన్ని పెంచేందుకు ఎంపీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. ఏదో సెంటిమెంట్‌తో మన జీవితాలకు తాకట్టు పెట్టకుండా, మన భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్, బిసి కార్పోరేషన్ చైర్మన్‌లు ఒబేదుల్లా కొత్వాల్, శ్రీకాంత్ గౌడ్, జిల్లా అధ్యక్షులు లింగంనాయక్, నాయకులు రఘునాయక్, శేఖర్ నాయక్, తులసిరాం, హరినాయక్, రవినాయక్, తో పాటు అసెంబ్లీ, మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనిపించని ఎన్నికల సందడి

### గ్రామాల్లో పోలింగ్ శాతంపై ప్రభావం చూపే అవకాశం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పార్లమెంటు ఎన్నికల హోరు పల్లెల్లో కనిపించడం లేదు. ప్రధాన పార్టీల అభ్యర్థుల అడుగులు పల్లె ప్రాంతాల వైపు మళ్లడం లేదు సరికదా, కనీసం ప్రచార రథాలు కూడా పల్లె ప్రాంతావైపు మల్ల లేకపోతున్నాయి. జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో వరంగల్, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాలుండగా, ప్రచారం మాత్రం పట్టణాలకే పరిమితమైంది. జిల్లాలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఆరు మండలాలు ఉండగా, పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఐదు మండలాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 674 రెవెన్యూ గ్రామాలు ఉండగా, ఇప్పటివరకు పార్లమెంటు ఎన్నికల ప్రచారం గ్రామాలకు పాకలేదు. ఫలితంగా పల్లెల్లో పార్లమెంటు ఎన్నికల ప్రచారం ఈసమేంతైన కానరావడం లేదు. శాసనసభ ఎన్నికల్లో ప్రతి పల్లెలో ప్రచారాన్ని నిర్వహించిన ప్రధాన పార్టీలు పార్లమెంటు ఎన్నికలవేళ పల్లెలవైపు కనీసం కన్నెత్తైనా చూడడం లేదు. నామినేషన్ల ప్రక్రియ పూర్తయి ఎన్నికల ప్రచారానికి కేవలం పక్షం రోజులే మిగిలి ఉండగా అభ్యర్థుల ప్రచార షెడ్యూళ్ళలో పల్లె ప్రాంతాల ఊసే లేకపోవడం విశేషం. ఫలితంగా పార్లమెంటు ఎన్నికలపై పల్లె ప్రాంతాల్లోని ఓటర్లు ఆసక్తి కనపరచడం లేదు. కార్యకర్తలు హడావుడి తప్పితే ఓటర్లు మాత్రం మౌనంగా పార్టీల ప్రచారాన్ని సామాజిక మాధ్య మాల్లో చూస్తూ గుంభనంగా వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా, ఓటర్లను జాగృతం చేసే అవకాశాలు ఎంత మాత్రం కనిపించకపోవడంతో పోలింగ్ శాతం సైతం తగ్గే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అదేవిధంగా ఓటింగ్ శాతం పెంచాలని ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేస్తూనే ఉంది. ఈ ప్రభావం ఓటింగ్ పై పడుతుందా లేదా వేచి చూడాల్సిందే.

## రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే కర్తవ్యం

### మంత్రులు తుమ్మల, పొంగులేటి



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే మన కర్తవ్యం అని, ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలకు నమ్మకం, భరోసా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పిలుపునిచ్చారు. మాధురి ఫంక్షన్ హాల్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సన్నాహక సమావేశం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17 నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాలన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో సంపూర్ణంగా అమలు జరిపేందుకు కేంద్రంలో కూడా అధికారం కావాలన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలను ప్రజాప్రతినిధులను కలవని కల్వకుంట్ల చంద్రశేఖర రావు గుర్తించాల్సిన అవసరం లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగురెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారన్నారు. ప్రజల బాగు కోసం అన్ని వర్గాలను అన్ని మతాలను కలిపి ఉంచేందుకు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పది సంవత్సరాలు కాలంలో భారతీయ జనతా పార్టీ దేశానికి చేసింది ఏమిటన్నారు. రాష్ట్ర విభజన హామీలను బిజెపి విస్మరించడం ద్వారా తెలంగాణకు తీరని నష్టం జరిగిందన్నారు. శ్రీరాముడిని రాజకీయం కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. ఈసారి తెలంగాణ నుంచి 15 పార్లమెంటు స్థానాలు అందించడం ద్వారా రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అభ్యర్థి రామసహాయం రఘు రామారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ చల్లగుళ్ళ నరసింహారావు, చెన్నకేశవరావు, మోరంపూడి పాండురంగారావు, ఆది నారాయణ దండు, నారాయణవరపు శ్రీనివాసరావు, బాల రాంబాబు, బొంతు మోహన్ రావు, మందపాటి రవీందర్ రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గం లోని 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## దేశం కోసం పాటుపడ్డది ఇందిరమ్మ కుటుంబమే

### మంత్రి సీతక్క



**ప్రజాపక్షం /కేరమేరి :** దేశానికి చేసింది, చేసేది చెప్ప లేక రాజకీయాల కోసం బిజెపి దేవున్ని వాడుకుంటున్నదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం కేరమేరి మండల కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ,బిజెపి అధికారంలోకి వస్తే 2కోట్ల ఉద్యోగాలు కల్పించడంతోపాటు నల్లధనం బయటకు తీసి దేశంలోని ప్రతి కుటుంబానికి రూ.15లక్షలు ఇస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే దేశంలో రేషన్, విద్య, ప్రాజెక్టులు, రేషన్‌కార్డులు, ఇతరపథకాలు వచ్చాయన్నారు. ఆదివాసీ మహిళ ఆత్రం సుగుణను ఆదిలాబాద్ ఎంపిగా గెలిపించాలని కోరారు. అనంతరం ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ మాట్లాడుతూ ఆదివాసీ పేదింటి మహిళగా తనను ఒక్కసారి ఆశీర్వ దించాలని, ఈ ప్రాంతాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. మంచిర్యాల ఎంఎల్‌ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు మాట్లాడుతూ, ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి పట్టంకట్టాలని కోరారు. ఆదివాసీ మహిళను గెలిపిస్తే అందుబాటులో ఉండి సేవ చేస్తుందన్నారు. అనంతరం వివిధ పార్టీల నుంచి మంత్రి సీతక్క సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి శ్యాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ హైమ్మద్, రాథోడ్ శేషారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుసుంబ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సాహితీ విహారి

# అణగారిన వర్గాల ఆశాకిరణం శ్రీశ్రీ

ఏ నాయకుడికైనా... రచయితకైనా... పాత్రికేయుడికైనా శ్రీశ్రీని అనుసరించకపోతే, అనుకరించకపోతే పూట గడవదు. పదునైన పదాలు కావాలన్నా, లోతైన భావం చెప్పాలన్నా శ్రీశ్రీయే గతి. సాహితీ లోకంలో ఆయన ఓ అగ్నిశిఖ. ఆయన కవిత్వం పాఠకులలో నిరంతరం జ్వలిస్తునే ఉంటుంది. కుళ్లిన సమాజాన్ని చూసినప్పుడు శ్రీశ్రీ గుర్తుకొస్తాడు. పేదల కష్టాలను చూసినప్పుడు శ్రీశ్రీ కనిపిస్తాడు. ఎర్ర రంగులో.. ఎత్తిన పిడికిలిలో.. వెల్లివిరిసిన చైతన్యంలో.. దైన్యాన్ని వీడిన ధైర్యంలో అగుపించేది శ్రీశ్రీ ఒక్కడే. ఆయన పెట్టుబడిదారీ వ్యవస్థను నిరసించాడు. కార్మికులు, కర్షకుల పక్షాన నిలిచాడు. వారి సమస్యలు.. దుర్భరమైన జీవితాలను చూసి చలించిపోయాడు. వారి గొంతుకై, అణచివేతకు, దోపిడీకి వ్యతిరేకంగా నినదించాడు. అన్యాయాలను ఎదిరించే శక్తి ఆయన మాటలది. చురకత్తులై చెడును చెండాడే శక్తి ఆయన కవిత్వానిది. ఆయనలో నవ సమాజ నిర్మాణానికి అంకిత భావం ఉంది. వేదనలు, రోదనలు ఎక్కడ ఉంటే శ్రీశ్రీ అక్కడ ప్రత్యక్షమవుతాడు. పోరాట స్ఫూర్తినింపుతాడు. చిన్నతనంలోనే రచనలకు శ్రీకారం చుట్టిన శ్రీశ్రీ, జీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబట్టాడు. కొన్ని సినిమా పాటలు... రాజకీయ కవితలను కొంతమంది ప్రస్తావిస్తూ, విమర్శలు గుప్పించినంత మాత్రాన శ్రీశ్రీ ప్రతిష్ఠ మసకబారదు. సామాన్య ప్రజలు నెత్తినపెట్టుకొని ఊరేగుతున్నప్పుడు, మేధావులిచ్చే భుజకీర్తులు ఆయనకు ఎందుకు? ఏడవ ఏటనే రచనా వ్యాసాంగాన్ని మొదలుపెట్టిన ఆయన మొదట్లో భావ సాహిత్యంలో ఓలలాడాడు. ఆ తర్వాత కమ్యూనిజంవైపు మొగ్గు చూపి, విప్లవ సాహిత్యంతో మమేకమయ్యాడు. ఆరంభంలో సాహిత్యమే శ్రీశ్రీని నడిపిస్తే, ఆ తర్వాత శ్రీశ్రీయే తెలుగు సాహిత్యాన్ని నడిపించాడు. 'ఈ యుగం నాది' అని గర్వంగా ప్రకటించుకోగలిగిన ఆత్మస్థైర్యం ఆయనకుగాక ఇంకెవరికి ఉంటుంది? చాలా మంది కవులను వర్గీకరించినట్టు శ్రీశ్రీని ఏదో ఒక పరిమిత చట్రంలో బిగించడానికి వీల్లేదు. ఎందుకంటే, ఆయన వ్యక్తిత్వంలో ఎన్నో వైరుధ్యాలు. విచిత్రమైన సంఘర్షణలు. ఆయన హేతుబద్ధంగా ఆలోచిస్తాడు. ఆలోచించినదే చెప్తాడు. చెప్పిందే చేస్తాడు. భేషజాలు లేవు. దాపరికాలు లేవు. అందుకేనేమో, ఎంతోమందికి శత్రువయ్యాడు. ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. శ్రీశ్రీని అవకాశవాది అన్నారు కొందరు. మహాప్రస్థానం తప్ప ఆయన గొప్ప రచనలు చేయలేదని మరికొందరు అక్కసు వెళ్లగక్కారు. ఆయన వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూసి, హేళన చేసిన వారు... శాపాలు పెట్టిన వారూ లేకపోలేదు. కానీ, వీటిలో వేటినీ పట్టించుకోని మహర్షి శ్రీశ్రీ. అంతటి కర్మయోగి... దార్శనికుడు కాబట్టే

పోనీ, పోనీ, / పోతే పోనీ!
సతుల్, సుతుల్, హితుల్ పోనీ
రానీ, రానీ, / వస్తే రానీ!
కష్టాల్, నష్టాల్, కోపాల్, తాపాల్,
శాపాల్, రానీ! / వస్తే రానీ!
తిట్లూ, రాట్లూ, పాట్లూ, రానీ!

రానీ, రానీ! అంటూ తన పరిస్థితి గురించి తానే చెప్పుకున్నాడు 'కళారవి' గీతంలో.. ఆయన ఆలోచనా ధోరణి ఎవరికీ అంత సులభంగా అర్థం కాదు. ఆయన ఓ అహంకారి.. ఓ అమాయకుడు. ఓ పసివాడు.. ఓ విప్లవ వీరుడు. శ్రీశ్రీ ఆలోచనలే జీవితంలో కనిపిస్తాయి. జీవితంలో కనిపించినవే రచనల్లో మెరుస్తాయి. అంతా తనేనని భావించే, తనకంటూ ఏమీ లేని సాహితీ కోటీశ్వరుడు శ్రీశ్రీ. మేధాపరంగా కుబేరుడు.. ఆర్థికంగా కుచేలుడు. తన 'ఆత్మకథ'లో ఉన్నది ఉన్నట్టు రాశాడు. తన జీవితాన్ని తెరచిన పుస్తకంలా అందరి ముందూ ఉంచాడు. అందుకే 'శ్రీశ్రీ' అయ్యాడు. ప్రాసకు, శ్లేషకు ఆయనను మించిన వారు లేరు. అతి తక్కువ పదాలతో, లోతైన భావాలను చెప్పడంలో ఆయనకు పోటీ ఎవరూ రారు.. 'వ్యక్తికి బహువచనం శక్తి' అనే గొప్ప ఆలోచన శ్రీశ్రీకి తప్ప ఎవరికి సాధ్యం? ఆయన 'రెండు అక్షరాల' మేరు పర్వతం. చైతన్యవంతమైన మార్పుకు అట్టడుగు వర్గాలను కవిత్వం సంసిద్ధం చేయగలదని శ్రీశ్రీ వల్లే తెలిసింది.

తెలుగు వీరుడ్ని నిద్రలేపి, జాతీయ పురస్కారాన్ని అందుకున్న అక్షర శిల్పి శ్రీశ్రీ. తెలుగు సాహిత్య చరిత్రపై, సమవాద కలంతో కలకాలం నిలిచివుండే రుధిర జ్వాలల చెరగని సంతకం చేశాడు. నాస్తికుడైన శ్రీశ్రీకి శ్రామికుడే దేవుడు. అభాగ్యులు, అన్నార్తులే ఆప్తులు. ఆయన కవిత్వం సామాన్యుడి కంటి దీపమై మార్గం చూపుతుంది. అదే కవిత్వం దోపిడీని అరికట్టడానికి అగ్నిపర్వతంలా ఫెళ్లున ఉబికి, తిరుగుబాటు లావాతో ఉప్పొంగి పరుగులు తీస్తుంది. ఎవరు ఏ కోవకు చెందితే, వారికి ఆ కోణంలో దర్శనమిస్తుంది. పురోగమన భావాలకు పునరుత్తేజం శ్రీశ్రీ. దోపిడీకి తావులేని సామ్యవాద సామ్రాజ్యానికి తిరుగులేని చక్రవర్తి శ్రీశ్రీ. బానిస సంకెళ్లు తెగిపడే శబ్దం శ్రీశ్రీ. కార్మిక లోక గర్జనలో పదునెక్కిన శక్తి శ్రీశ్రీ. నైలూ నది నాగరికతను ప్రశ్నించినా... తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవరని నిలదీసినా.. దోపిడీలు, దౌర్జన్యాలు ఇకపై చెల్లవని సవాళ్లు విసిరినా.. అది శ్రీశ్రీకి మాత్రమే సొంతం. గుప్పెడు అక్షరాలతో అనంతమైన భావాలు ఆయన రచనల్లో నాట్యమాడుతాయి. ఆయన సాహిత్యానికి కన్నీటిని ఉప్పెనగా మార్చే శక్తి ఉంది.


శక్తిహీనులను పోరాట యోధులను చేసే స్ఫూర్తి ఉంది. ఆయన రాతల్లో ఆర్ద్రత దాగుంది... విప్లవం వెలుగుంది. శ్రీశ్రీ రచనలు నిరంతరం వెలుగులు చిమ్ముతునే ఉన్నప్పుడు, ఆయన గురించి ప్రత్యేక ప్రస్తావనలు అవసరమా? ఏమి చెప్పినా.. ఎంత చెప్పినా... ఆ సాహితీ శిఖర ఒక పార్శ్వాన్నయినా చూడగలుగుతామా? రాయగలుగుతామా? అయినా, శ్రీశ్రీ పేరెత్తడానికి అంతులేని ధైర్యం కావాలి. ఆయనను మరుగుజ్జుగా చూపే ప్రయత్నం చేసే కుక్కపిందెలు.. ఛాందసవాదుల మాటల తూటాలను... విమర్శల దాడులను ఎదుర్కొనే శక్తి ఉండాలి. అయినాసరే, శ్రీశ్రీ పేరు వినగానే పూనకం వస్తుంది. ఎంత చెప్పినా, ఇంకా చెప్పలేదనే భావన మెదులుతుంది. అనంతమైన శ్రీశ్రీని అక్షరాల్లో కుదించి, వ్యాసాల్లో బంధించడం అసాధ్యం కదూ?

సత్యశ్రీ

ఏప్రిల్ 30 శ్రీశ్రీ జయంతి



శ్రీశ్రీ అనేది శ్రీరంగం శ్రీనివాసరావుకు సంక్షిప్త రూపం. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 1910, ఏప్రిల్ 30న, పూడిపెద్ది వెంకట్రమణయ్య, ఆటప్పకొండ దంపతులకు జన్మించాడు. అయితే శ్రీరంగం సూర్యనారాయణ దత్తత తీసుకోవడంతో పూడిపెద్ది శ్రీనివాసరావు పేరు శ్రీరంగం శ్రీనివాసరావుగా మారింది. శ్రీశ్రీగా స్థిరపడ్డాడు. తన 15వ ఏట ఆయన వివాహం వెంకట రమణమ్మతో జరిగింది. వీరికి పిల్లలు లేరు. ఓ అమ్మాయిని పెంచుకున్నారు. ఆమెను అమ్మాజీ అని పిలిచేవారు. రమణమ్మ 1970 దశకం ప్రారంభంలో మరణించారు. అయితే, అంతకు పూర్వమే, 1956లో ఆయన సరోజినిని వివాహం చేసుకున్నారు. వీరికి నలుగురు సంతానం, నిడమోలు మాల, వెంకట్, మంజుల, మంగళ. వీరిలో మాల మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి. శ్రీశ్రీని పిల్లలు 'అప్పా' అని పిలిచేవారు. ఎందుకో 'నాన్న' అని పిలిపించుకోవడం ఆయనకు ఇష్టం లేదని వెంకట్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. 1983 జూన్ 15న భౌతికంగా మన నుంచి దూరమైన శ్రీశ్రీ, తిరుగుబాటు జెండాగా నిరంతరం కనిపిస్తునే ఉంటాడు.




శ్రీశ్రీ తన 18 వ ఏట 1928 లో 'ప్రభవ' అనే కావ్య సంపుటిని ప్రచురించాడు. ఈ రచనను సాంప్రదాయ పద్ధతిలోనే రాసాడు. తరువాతి కాలంలో ఛందస్సు సంకెళ్లు తెంచుకొని, వాడుక భాషలో కవిత్వం రాశాడు. మార్పును 'గురజాడ అడుగుజాడ'గా పేర్కొన్నాడు.


1950లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగా ప్రచురితమైంది. ఝంఝూమారుతంలా తెలుగు సాహితీ లోకాన్ని చుట్టేసింది. ఆయనను మహాకవిగా నిలబెట్టింది. అప్పటి వరకూ ఎవరూ పట్టించుకోని, ఎవరికీ పట్టని కార్మికులకు, కర్షకులకు, పతితులకు, భ్రష్టులకు, బాధాసర్పద్రష్టులకు చోటు కల్పించాడు.

కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్లా... ఏదీ కవిత్వానికి అనర్హం కాదని స్పష్టం చేశాడు. పొలాలు దున్నే రైతుల కష్టాన్ని చూసి చలించిపోయాడు. వారు చిందించే ఘర్మజలానికి (చెమటకు) ఖరీదు కట్టే షరాబు లేడని తేల్చిచెప్పాడు. ప్రపంచ వికాశం కోసం గనిలో, వనిలో, కార్ఖానాలో పరిక్లమించే, పరిప్లవించే కార్మిక లోకానికి జేజేలు పలికాడు. వారి కన్నుల నిండా కణకణమండే, గలగల తొణకే, విలాపాగ్నులకు, విషాదాశ్రువులకు ఖరుదు ఎవరు కడతారని నిలదీశాడు. కష్టం చాలక కడుపుమంటతో తెగించి సమ్మెలు కట్టేవారిని పలకరించాడు. శ్రమ నిష్ఫ




లమై, జని నిష్ఠురమై, నూతిని గోతిని వెతుక్కునే అభాగ్యులను, అనాథలను, అశాంతులను విప్లవ శంఖం పూరించాలని ప్రోత్సహించాడు. కాల్చే ఆకలి, కూల్చే వేద, దారిద్ర్యాలూ, దౌర్జన్యాలను పరిష్కరించే, బహిష్కరించే పాటలు, కవితలు తనవని ప్రకటించుకున్నాడు. కార్మికలోకపు కల్యాణానికి, శ్రామిక లోకపు సౌభాగ్యాన్ని దున్నుగా నిలిచాడు. కష్టజీవుల, కర్మ జీవుల సంక్షేమాన్ని కోరా డు.

కమ్మరి కొలిమీ,
కుమ్మరి చక్రం,
జాలరి పగ్గం,
సాలె లల మగ్గం,
శరీరకష్టం స్ఫురింపజేసే
గొడ్డలి, రంపం, కొడవలి,
నాగలి,
సహస్ర వృత్తుల సమస్త
చిహ్నాలు
నా వినుతించే,
నా విరుతించే,
నా వినిపించే నవీన గీతికి,
నా విరచించే నవీన రీతికి,
భావం! .. భాగ్యం! ,, ప్రాణం!
ప్రణవం... అని తన ప్రాధాన్యతలను... ఆలోచనలను... లక్ష్యాలను వివరించాడు.




మహాప్రస్థానంతోపాటు మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలను శ్రీశ్రీ రచించాడు. మహాప్రస్థానం గీతాలన్నీ మార్క్సిజం దృక్పథంతో రాసినవే. కానీ, అప్పట్లో ఆయనకు మార్క్సిజం గురించి తెలియదు.

కమ్యూనిస్టు సిద్ధాంతలకూ, ఆయన స్వతఃసిద్ధమైన ఆలోచనలకు జత కలిసిన తీరు అద్భుతం. 'ఈ వాస్తవాలన్నింటికీ నేను స్పందించినా, ఇలాంటి రచనలను సామాజిక వాస్తవికత అంటారనీ, దీని వెనుక దన్నుగా మార్క్సిజం అనే దార్శనికత ఒకటి ఉందనీ అప్పటికి నాకు తెలియదు.

ఇప్పుడొక్కసారి వెనక్కు తిరిగి చూసుకుంటే, మహాప్రస్థాన గీతాలలోని మార్క్సిస్టు స్ఫూర్తీ, సామాజిక స్పృహా యాదృచ్ఛికాలు కావని స్పష్టంగా తెలుస్తోంది' అని శ్రీశ్రీ స్వయంగా చెప్పుకున్నాడు.

## నోబెల్ ఎందుకు రాలేదు?

శ్రీశ్రీ మహాకవి. యువకవి. కానీ, నోబెల్ పురస్కారం మాత్రం రాలేదు. ఎందుకు? ప్రకృతి గురించి అద్భుతంగా వర్ణించినా.. ఓ గొప్ప థ్రిల్లర్‌ను రాసినా.. ఆహ్లాదకరమైన అనుభూతులను అందించినా ఆయనకు తప్పక నోబెల్ లభించి ఉండేది. కానీ, ఆయన వీటిలో ఏ ఒక్క మార్గాన్నీ అనుసరించలేదు. ఆకలి కేకలు రాశాడు. ఖాళీ కడుపులు.. ఎండిన డొక్కల గురించి రాశాడు. సమాజంలో ఉన్న అసమానతపై అక్షర కత్తి దూశాడు. పేదలు ఇంకెంత కాలం పేదగానే ఉండాలని నిలదీశాడు. ఒక్క మాటలో చెప్పాలంటే, సమాజంలోని వాస్తవాలకు అక్షర రూపాన్నిచ్చాడు. మార్పును కోరాడు. ఎదురు తిరగమని తాడిత పీడిత ప్రజలకు సూచించాడు. ఇవన్నీ నోబెల్ ప్యానల్ సభ్యులకు ఎంతమాత్రం రుచించవు. ఆయన వాడిన పదాల్లోని వేడి వారికి పడదు. అసలు శ్రీశ్రీ మాటలకే అర్థం తెలియనప్పుడు, రచనలను కొలవగల పారమితులు ఎక్కడ? శ్రీశ్రీ వారికి అర్థం కాదు. అందుకే ఆయనకు నోబెల్ రాలేదు.

'రాసిందేదో రాస్తాం.. తీసుకొనుము తోచినంత.. తీపో చేదో.. సీసాపైనేగా మన ధ్యాస హమేషా.. గళాసు దాల్చిన ఏసూ , ఏ సోడా ఏ నీళ్లు వీసంకూడా కలపక విస్కీ.. సునాయాసంగా ఔపోసన చేసేస్తానోయ్ శబాసు శ్రీమాన్ ఏసూ' అంటూ మందుకోసం, సిగరెట్లు కోసం, సరదా కోసం కవిత్వం రాసిన శ్రీశ్రీకి భిన్నకోణాలున్నాయి. ఆయన చణుకులకు కవిత్వ తీవ్రతకు ఏమాత్రం పొంతన లేదు. ప్రాసలు ఎలావున్నా... ప్రయాస మాత్రం ప్రజాహితమే.

మరణానంతరం తన మృత దేహాన్ని విశాఖపట్నంలోని కింగ్ జార్జి ఆసుపత్రికి ఇవ్వాలని తన వీలునామాలో పేర్కొన్నాడు శ్రీశ్రీ. కానీ, ఆయన కుటుంబ సభ్యులు అందుకు అంగీకరించలేదు. భౌతిక కాయాన్ని వారు సంప్రదాయం ప్రకారం దహనం చేశారు.

చితాభస్మాన్ని వారణాసికి తీసుకెళ్లి గంగలో కలిపారు. ఆయన భౌతిక అవశేషాలన్నీ కనుమరుగయ్యాయి. కానీ, తెలుగు సాహిత్యంలో ఆయన వేసిన దారి ఎంతో మందికి ఊతమైంది. శ్రీశ్రీ కవిత్వం కోసమే పుట్టాడు. కవిత్వంతోనే బతికాడు. కొన్ని శతాబ్దాలపాటు నిలిచివుంటే సాహిత్యాన్ని అందించి వెళ్లాడు. శ్రీశ్రీ ఉన్నంత కాలం తెలుగు కవిత్వం వెలిగింది. సాహిత్యం ఉన్నంత కాలం శ్రీశ్రీ బతికే ఉంటాడు.

## కమామిషు అంటే?

కథాకమామిషు అని జంటపదాలను తరచు వాడుతునే ఉంటాం. కథ తెలుసుగానీ, కమామిషు అంటే అర్థం ఏమిటి? నిజానికి అది అన్యదేశీ పదం. సుల్తాన్, పాదుషా, హుకుం, హమేషా వంటి పదాల మాదిరిగానే పారశీకం నుంచి తెలుగులోకి వచ్చి చేరిన పదం 'కమామిషు'. 'వ్యవహారం' లేదా 'తీరు' అని ఈ పదానికి అర్థం. ఇక ఉర్దూ పదాలు, సంస్కృత పదాలు ఇంగ్లీషు పదాలు కూడా తెలుగులో ఇబ్బడిముబ్బడిగా కలగలిసి ఉన్నాయి. అయితే, నగరాలలో పట్టణాలలో లాగా కాకండా, నేటికీ మారు మూల పల్లెల్లో అచ్చతెలుగు పదాలు వినపడుతున్నాయి. ఉదాహరణకి 'నీ కథా కమామిషు ఏమిటి?' అనడానికి 'నీ కత ఏంది? నీ యవ్వారం ఏంది?, నీ గుట్టుమట్టు ఏమిటి? నీ సంగతి ఏమిటి?'' ఇత్యాది పదాలు వాడుతారు.

- యునైటెడ్ కింగ్‌డమ్‌లో 1891 జనాభా గణన జరుగుతున్నప్పుడు సుమారు 6,000 మంది తమను తాము రచయితలుగా లేదా సంపాదకులుగా లేదా పాత్రికేయులుగా ప్రకటించుకున్నారు. 1901 నాటికి, ఈ సంఖ్య 11,000కి పెరిగింది.
- వర్డ్‌ప్రాసెసర్‌లో రాసి, ప్రచురణకు వెళ్లిన మొదటి నవల 'బాంబర్'. 1968లో విడుదలైన ఈ నవల రచయిత లెన్ డీటన్.
  'స్క్రాబుల్మెంట్' అనేది 17వ శతాబ్దానికి చెందిన అరుదైన పదం. 'పిచ్చివాడిలా తిరుగుతున్న పాత్రను రాయడం' అని దీని అర్థం.
- 'టైపోమానియా' అనేది ప్రచురణ కోసం వ్రాయడానికి ఉన్మాదాన్ని సూచిస్తుంది.

## సాహితీ పదనిసలు

### అచ్చతెలుగు పదాలు మరచిపోతున్నాం..

తరచి చూస్తే ఎన్ని అచ్చ తెలుగు పదాలు కనిపిస్తాయో! సంస్కృత పదాలను ఇబ్బడిముబ్బడిగా చేర్చుకోవడంతో, ఎన్నో అచ్చతెలుగు పదాలు మరుగున పడిపోతున్నాయి. 'మచ్చుకు' అనే పదాన్ని కాకుండా, ఉదాహరణకు అనడంలో అర్థం లేదు. తమిళంతో పోలిస్తే తెలుగుపైనే సంస్కృత పదాల దాడి ఎక్కువ. రానురాను ఆ పదాలన్నీ తెలుగు పదాలుగా మారిపోయాయి.

ఆలస్యం అనే బదులు 'జాగు' బాగుంటుంది కదా? ఏకశిలా నగరం అనే సంస్కృత పేరు 'ఓరుగల్లు'గా, తర్వాతి కాలంలో 'వరంగల్లు'గా మారింది. ఓరు అంటే తమిళంలో 'ఒక' అని అర్థం. 'కల్లు' అంటే తాటి లేదా ఈత చెట్ల నుంచి తీసేదేగాక, 'రాయి' అని కూడా అర్థం ఉంది. 'దొడ్డుప్పు' అని పిలిచే రాళ్ల ఉప్పును 'కల్లుప్పు' అని కూడా అంటారు. ఒకే రాతి పట్టణం కాబట్టే అది 'ఓరు కల్లు', పదాల కలయికతో 'ఓరుగల్లు' అయింది. 'తావు' లేదా 'దుక్కు' లేదా 'చోటు' అనే పదానికి బదులు 'స్థానం' అనడం అలవాటు చేసుకున్నాం. అచ్చ తెలుగులో మాట్లాడితే, వాడికి మర్యాద లేదనుకుంటున్నాం. పుస్తకాలలో, 'గేదె ' అని ఉంది కాబట్టి, అదే మనకు ప్రామాణికం. ఎవడైనా, 'బర్రె ' అనో, 'ఎనుము ' అనో అంటే, వాడు అనాగరికుడు. వివిధ భాషల కలయికతో కొత్తమాటల పుట్టుక, ఎలుపు (సృష్టి) జరగాలి. కానీ, ఉన్న తెలుగు పదాలను మరచిపోవడం మంచిదికాదు. 'వినియోగదారుడు' అనే పదానికి 'వాడుకరి' అని, 'అన్నం' బదులు 'కూడు', 'బువ్వ' అనడానికి సిగ్గుపడే వారే ఎక్కువ. భాషను బాస అనడంలో తప్పు ఏముంది? కానీ, మనం అననే అనం. ఒక రకంగా చెప్పాలంటే, ఇప్పుడు మన భాష అని మనమనుకుంటున్నది మనది కాదు. ఆ సంస్కృతీ మనది కాదు. వందల ఏళ్లు మన మీద బలవంతంగా రుద్దారు. ఇలా మన భాషను మట్టుగ మట్టుబెట్టిన వారిపై కోపం తెచ్చుకునే కంటే, మన పదాలను మనమే ఎక్కువగా వాడుకలోకి తీసుకురావడమే మేలు.

**మచ్చుకు కొన్ని పదాలు..**

వెజ్జు=ఉపాధ్యాయుడు,teacher
ఒజ్జ=వైద్యుడు,doctor
నూరు=వంద,శతం
నూరేడు=శతాబ్దం,century
విసాగు=సంస్కృతి,culture
తొలి=మొదటి,first
మలి=తర్వాతి,next
ఇరు=రెండు
అనిపింపు=భావన,feeling
జడుసుకొను,దడుసుకొను=భయపడు
పొత్తు=సంబంధం,relation
చుట్టము=బంధువు,relative
మగత=మత్తు
నెలవు=నిలయం,ఆలయం,abode
కొలువు=ఉద్యోగం, job
మట్టు=పద్ధతి
కూటము=సంఘము, association,
సీమ=ప్రాంతము,
నాడు=దేశము; నాడు=రోజు
ఏలిక=రాజు,ప్రభువు,ruler
తెల్లము=అర్థము,meaning
తేటగా=clearly
తేటపరచు=వివరించు,clarify
మాపటి సంది= సాయంత్రం నుండి
మొల,సీల,మేకు=nail
తీరు,రీతి=విధం,kind,type
ఆను,దన్ను=ఆధారము,evidence
ఆచూకి,జాడ =చిరునామా,address

## ఈ వారం కవితలు

### ఎవరో వస్తారని గేట్ తెరుస్తారని ...

ఎన్నికలు జరిగిన ప్రతీసారి
షుగర్ ఫ్యాక్టరీ గేట్ ఆశగా చూస్తోంది
హామీల తో కొంత హుషారు వచ్చి
యంత్రాలను క్రషింగ్ కు తయారు వుండమంటది

అన్ని పార్టీలు జెండాలు గుచ్చి
కార్మికుల తో సెల్ఫి లు ఫోజ్ లు
బ్యాట్ బాక్స్ నింపుకుని పరారీ
ఫ్యాక్టరీ మళ్లీ కార్మికుల అడుగులు పడక ఒంటరి

ఖాళీ చొక్కా రంగు కోల్పోయి వెల వెల
కూలీ కోసం పట్నం అడ్డకు మకాం మార్పు
తీపి బతుకులు చౌరస్తా లో దీనంగా

గల్ఫ్ గాయల లో ఒక గేయంగా
మరచి పోతున్న తరుణంలో
ఒకడు వచ్చి ఒట్టు వేస్తాడు
రైతు కూలీ కార్మికుల వెలుగును అంటాడు
షుగర్ ఫ్యాక్టరీ కి మళ్ళీ చేదు అనుభవం...

అభివృద్ధి ని ఆకాశానికి ఎత్తిన కార్మికులు
బతుకు బాటలో ఆఘాతం లో కూలి పోయి
పొరపాటున గ్రహ పాటున అయినా
ఎవరో వస్తారని ఏదో రోజున గేట్ తెరుస్తారని ...

దాసరి మోహన్
9985309080

### పాడెగట్టు నీవు ఫాసిజాన్ని....

అక్షరములు రాని అజ్ఞానులంతా
దేశ పాలకులుగ దేశమమ్మె
హక్కులన్నిగూడ హరించినారురా
సత్యవాక్కిదేర శంకరన్న

చక్కనైన చదువు చదివినా గొప్పగా
వాళ్ళ పాలనందు రాదు కొలువు
బతుకు కొరకు మీకు బజ్జి బండే దిక్కు
సత్యవాక్కిదేర శంకరన్న

శత్రువెవరొ మనకు మిత్రువెవరొ తేల్చు
తెలుసుకోని నీవు వెలుగు నివ్వు
మతము మాటలద్దు మనకు ఓట్లల్లరా
సత్యవాక్కిదేర శంకరన్న

జర్మను చరితనుర జర మరువద్దురా
పాడెగట్టు నీవు ఫాసిజాన్ని
పనికి రాదు యెపుడు ఫాసిజం ఇలపైన
సత్యవాక్కిదేర శంకరన్న

వాడ వాడ తిరుగు వాడు నీ ఓటడుగ
మల్ల వచ్చు వాడు మతము తోటి
నమ్మి మోస పోతె నాటి బతుకెవచ్చు

సత్యవాక్కిదేర శంకరన్న
ఒక్కటేర యిపుడు ఓ మూడు పార్టీలు
కలసి కట్టుగుండు కనపడకనె
గుణములొకటె గాని గుర్తులే వేరయా
సత్యవాక్కిదేర శంకరన్న

ఓటు తోనె నీవు ఓబాట నివ్వరా
మట్టుపెట్టు వాన్ని పొట్టుపొట్టు
రాసినట్టి నేటి రాజ్యాంగమే మిన్న
సత్యవాక్కిదేర శంకరన్న

భ్రమలు ననలు మనము పడనే పడవద్దు
కాంగిరేసు మీద కచ్చితముగ
కాంగిరేసు పార్టి కాదు ఫాసిస్టు పార్టీర
సత్యవాక్కిదేర శంకరన్న

గూడు చూడు మల్ల కూటమిండియను
అవసరముగనుండె యదియు యెంతొ
చాటి చెప్పు నీవు చారిత్రికంబని
సత్యవాక్కిదేర శంకరన్న

డా. మార్క శంకర్ నారాయణ
99084166664

### ఎన్ని కలలో.. ఎన్ని కళలో...

ఎన్ని కలలో ఎన్ని కలలో
ఎన్నికల వేళ ఎన్నెన్ని కలలో
ఎన్ని హామీల సునామీలో
ఎన్ని వాగ్దాన ప్రవాహాలో

ఎన్ని కలలో మరెన్ని కలలో
ఎన్నికల వేళ ఎన్ని ఇంద్రజాలాలో
ఎన్ని కండువాల మార్పిడీలో
ఎన్నికల పండుగ కోలాహలాలో

ఎన్ని కలలో ఎన్ని కలలో
ఎన్ని కుల సమీకరణాలో
ఎన్ని సంకుల సమరాలో
ఎన్ని స్నేహ సంగమాలో

ఎన్నికలలో ఎన్నికలలో
ఎన్ని కళలో ఎన్ని వలలో
ఎన్ని అలకలో ఎన్ని కలతలో
ఎన్ని తాయిలాల పంపకాలో

ఎన్ని ఆశలో ఎన్ని బాసలో
ఎన్ని మార్పులో ఎన్ని చేర్పులో
ఎన్ని కూర్పులో ఎన్ని నేర్పులో
ఎన్నెన్ని బుజ్జగింపులో ఎన్నెన్ని సయోధ్యలో

జాగ్రత్త ఓటరన్నా నోటు కన్నా ఓటు మిన్నా
బాగా ఆలోచించి మంచికి చోటివ్వమన్నా
బాటిల్ బిర్యానీ ఆశల వలలో చిక్కకన్నా
ఆత్మాభిమానమే చంపుకుని హీనంగా బ్రతక కన్నా

ఓటు విలువే తెలుసుకుని విచక్షణతో మెలుగు మన్నా
ప్రజాస్వామ్యం పచ్చని చెట్టు నడుంకట్టి
రక్షించుమన్నా
ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటునే వెయ్యాలన్నా
ఓటనే వజ్రాయుధాన్ని ధీరుడవై ధరించుమన్నా
అభివృద్ధి సంక్షేమాలే దేశ ప్రగతికి సోపాన మన్నా

గుండాల నరేంద్రబాబు
9493235992

### రైతు దంపతులు



చేతి కర్ర తలపాగా
సద్ది మూట ..
నెత్తిన సుట్ట బట్ట తట్ట ..
నడుము చుట్టూ చీర చెంగు..
నేలమ్మ సేవకై రైతు దంపతులు
పల్లెనడుస్తున్నట్టుగా..
కన్నుల పండగ అయితది ..
మనసు మురుస్తది..

తొలిచినుకు మట్టి
వాసన అద్దుకొని..
విత్తువేసి, మట్టి
పొత్తిళ్ల మొలక
చూసి, పసిడిపంటల
పైకి తీసే, రైతు ధన్యజీవి..
చెట్టు పుట్ట రాయి రప్పలను..
బసవన్నలను ప్రకృతిని
పూజించే రైతుది ఎంత ప్రేమో..!

అన్నిఋతువుల్లో
ఎండుతూ, నానుతూ,
వణుకుతూ, విరమణ
లేని ఉద్యోగంలో..
రక్తపు బొట్టులే చెమట చుక్కలై..
పచ్చని పైటేసిన నేలందం..

ధాన్యపు కల్లాలు
కలలు నిండిన గరిసెలు..
లోగిళ్ల చిన్న పిల్ల
పిచ్చుకల సందళ్లు..
కొత్తపండుగ మురిపెం

బాయే బంధం
పొలమే ఇల్లు
మట్టిగడ్డలు
గడ్డిమోపులే మంచాలు..
సద్దిమూటలే
పంచభక్ష్యాలుగా..
తృప్తిపడే మారాజు
మారాణి ఈనాడు
ఎందుకు దిగులు
పడుతూ,దినంగున్నరు.

ఎవరు చేసిన పాపమో !
భూమికడుపులో
మేఘాల కడుపులో
నీటి జాడ లేక
గుండె ముసురుకొని

కళ్ళు వర్షించినా,
పంటను తడపలేకా,
తల్లడిల్లుతున్నడు
పొలాలన్నీ ఎడారులై
పుస్తెలతాడుకే ఉరవుతుంటె
పుడమి ఒడిలోకి ఒరుగుతున్న డు..
సత్కారాలు సన్మానాలు
బిరుదులా ఏమాశించాడు?
ఎవరిని ఏమన్నాడు ?
తిండేగా పెట్టాడూ..?
ఎవరికీ పట్టని బక్క రైతు ఘో ష..
తరాలు మారినా
మారని తలరాతలు..

కాడి పట్టిన రైతు.. కన్నీటి కష్టం
తీర్చకుంటే ..
మనం వెన్నెముక
లేనోళ్లమే.. దేశానికి
మహాఉత్పాతమే..!

గడ్డం సులోచన
770 2891559

### జలం జ్వలించాలి

ఇంకా అర్థం కాలేదా?
'మార్పు వేగవంతం చేయకపోతే'
మానవ మనుగడ అస్తమయం
వైపు అడుగేస్తుందని..!
భూగర్భపు జలగళపు
నాట్య గర్జన వినిపించుకోకపోతే
మరో విశ్వ విస్ఫోటనం జరగబోతుందని..!
జలహితమై, జనహితమై
జాగ్రత్తగా జలాన్ని కాపాడి
జీవగళాన్ని, జీవనాన్ని నడిపించమని
భవిష్యత్ తరాల బ్రతుకు కోసం
భూగర్భ జలాల్ని బ్రతికించమని
మనల్ని నవమోసాలు మోసిన
మన అమ్మలా..నేడు కవనమై
మీ ముందు మాట్లాడుతున్న
అరుణోదయ కిరణాన్ని నేను..!!
మనమెప్పుడైనా గమనించామా..!
'సురక్షిత నీరందక లక్షల
సంఖ్యలో చిన్నారులు చిరునవ్వుని విడిచి
మృత్యుఒడిలో.. జ్ఞాపకాల బడిలో ..
శాశ్వతంగా నిద్రిస్తున్నారని..!
కాలుష్యపు మహామ్మారి
ప్రళయ తాండవంలో / వింత రోగాలతో విధి
నాటకంలో పోరాడుతున్నారని..!!'
జలసంక్షోభం జీవమనుగడకు
మరణశాసనం లిఖిస్తున్న ఈ వేళ..
జల సంరక్షణ నినాదపు సంకల్పమే
ప్రపంచ పతాకపు పథం కావాలి.!
ఐరాస సమావేశపు గీతమై జలం జ్వలించాలి!
నీటి పొదుపును వ్యక్తిగత బాధ్యతగా భావించాలి.
పచ్చని పర్యావరణంకై నీళ్ళు..
ప్రకృతి ప్రగతి ప్రాణపు పరిమళంకై నీళ్ళు..
Let us start..
వార్ ఫర్ వాటర్ ...వాక్ ఫర్ వాటర్
కేర్ ఫర్ వాటర్ ...సేవ్ వాటర్
వాటర్ మన లైఫ్ పార్ట్‌నర్..!!

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే యూనియన్ లక్ష్యం

చరిత్రలో నిలిచిపోయేలా టియుడబ్ల్యుజె రాష్ట్ర మహాసభలు

జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ




ప్రజాపక్షం/ ఖమ్మం : టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర మూడవ మహాసభలు జూన్ మాసంలో ఖమ్మంలో జరగనున్నాయని ఈ మహాసభలు చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోవాలని టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ తెలిపారు. మహాసభలలో నివాస స్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ కార్డుల సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విరహత్ అలీ మాట్లాడుతూ మీడియా రంగంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఒక పక్క యాజమాన్యాల వైఖరి, మరో పక్క జర్నలిస్టులు ప్రత్యేకించి సోషల్ మీడియాలో వచ్చిన మార్పులు చర్చనీయాంశమవుతున్నాయన్నారు. నిస్వార్థంగా సమాజ సేవకు అంకితమై జర్నలిజం వృత్తిలో నిబద్ధతతో కొనసాగుతున్న వారు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనేక దశాబ్దాలుగా పని చేస్తున్న వారికి సైతం నివాస స్థలాలు దక్కలేదని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల నివాస స్థలాల పంపిణీ గురించి ఒక ప్రణాళిక తయారు చేస్తుందని విరహత్ అలీ తెలిపారు. మీడియా అకాడమి అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు నివాస స్థలం అందేవిధంగా టియుడబ్ల్యుజె (ఐజెయు) కృషి చేస్తుందన్నారు. గత 10 ఏళ్లుగా జర్నలిస్టుల హెల్త్ కార్డులు సరైన రీతిలో అమలు కాలేదని వందలాది మంది జర్నలిస్టులు సరైన వైద్యం అందక మృత్యువాడ పడ్డారని విరహత్ అలీ తెలిపారు. హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా కార్డు ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందేవిధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లెక్కలు పక్కన పెట్టి వృత్తిలో కొనసాగుతున్న వారికి హెల్త్ కార్డులు అందించాలని ఐజెయు డిమాండ్ చేస్తుందన్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన యూనియర్ రాష్ట్ర మూడవ మహాసభలు జూన్ మాసంలో ఖమ్మంలో జరగనున్నాయని మహాసభలకు అతిథ్యమిచ్చేందుకు ముందుకు వచ్చిన ఖమ్మంజిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ చరిత్రలో నిలిచిపోయేవిధంగా మహాసభలను నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా సౌహార్థ ప్రతినిధులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఖమ్మంజిల్లాకు మహాసభల నిర్వహణ బాధ్యతను అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఎటువంటి లోటు పాట్లకు తావివ్వకుండా మహాసభలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ సమితి సభ్యులు అమరవాది రవీంద్ర శేషు, రాష్ట్ర సమితి సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు నలజాల వెంకట్రావు, ఎస్‌డి ఖదీర్, రాష్ట్ర బాధ్యులు ఖాదర్‌బాబా, రమణారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఆలస్యం అప్పారావు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, యూనియన్ బాధ్యులు నలజాల వెంకట్రావు, రత్నం, జిల్లా ఉపాధ్యక్షులు, తదితరులు హాజరయ్యారు.

## కెసిఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయం

ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




ప్రజాపక్షం/చౌటుప్పల్ : రాష్ట్ర సంపదను దోపిడీ చేసి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా కేసీఆర్ తయారు చేశారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజగోపాల్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, చౌటుప్పల్ మున్సిపల్ బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మద్యం కుంభకోణంలో కేసీఆర్ కూతురు కవిత అరెస్ట్ అయిందని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే కెసిఆర్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని అన్నారు. ధరణి నుండి మొదలుపెడితే ప్రతి స్కీములో అవినీతి, దోపిడికి కెసిఆర్ కుటుంబం తెరలేపిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిందని అన్నారు. కెసిఆర్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను అసెంబ్లీ సాక్షిగా బయట పెట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంపాదన దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపడం ఖాయమని అన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమైందని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ కనుమరుగవుతుం దని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, జడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ, మోగుదాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్లను మోసం చేసిన బిఆర్‌ఎస్

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని కలిసిన తీన్మార్ మల్లన్న



ప్రజాపక్షం/సూర్యాపేట : పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ ఉద్యోగాలు భర్తీ చేయకుండా గ్రాడ్యుయేట్లను మోసం చేసిందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డిని ఆయన నివాసంలో తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. యువతను మోసం చేసిన బిఆర్‌ఎస్ పార్టీకి పోటీ చేసేందుకు అభ్యర్థులే దొరకడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్తుందని, చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. మే 3న నల్గొండలో జరిగే నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, జిల్లా నాయకులు వెన్న మధుకర్ రెడ్డి, చింతమళ్ళ రమేష్, నాగుల వాసు, శనగాని రాంబాబు గౌడ్, నరేందర్ నాయుడు, సాయినేత తదితరులు ఉన్నారు.

# రాహుల్‌గాంధీని ప్రధానిని చేద్దాం



ప్రజాపక్షం/దమ్మపేట : రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని, అప్పుడే కేంద్రంలో సుపరిపాలన సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురామారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆదివారం సాయంత్రం మండల కేంద్రం లోని బాలాజీ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం లో భాగంగా రోడ్ షో నిర్వహించి అనంతరం బాలాజీ సెంటర్లో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయ రఘురామా రెడ్డి , హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు మరియు ఎమ్మెల్యే కోరం కనకయ్య, బాలసాని లక్ష్మీ నారాయణ, సిపిఐ ,సిపిఎం, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే జారి ఆదినారాయణ తన మాటలతో కాంగ్రెస్ కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఎమ్మెల్యే మాటలకు కార్యకర్తలు ఎండవేడిని కూడా లెక్క చేయకుండా కాంగ్రెస్ పాటలకు నృత్యాలు చేస్తూ ఉర్రూత్తలు ఊగారు. స్థానిక ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ కేంద్ర లో రాబోయే ఎలక్షన్స్ లో ఇండియా కూటమితో కాంగ్రెస్‌కు అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. దమ్మపేట అంటే దుమ్ము లేపుతుందని అది రాబోయే ఎలక్షన్ లో అయినా మరి ఏ విషయంలో అయినా దమ్మపేట ముందు ఉంటుంది నాకు ఏ విధంగా జరిగిన ఎన్నికల్లో మంచి మెజార్టీ ఇచ్చి విజయం చేకూర్చారో ఏ విధంగా రాబోయే పార్లమెంటు ఎలక్షన్స్ రఘురామి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కి పంపించాలి అని ఎండలు కూడా లెక్కచేయకుండా కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా వచ్చిన ప్రతి కార్యకర్తకు శిరసు వంచి నమస్కరిస్తున్నన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కి రామ సహాయం రఘురాం రెడ్డి కుటుంబం సేవ చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయ రఘు రామా రెడ్డి విజయం ని కాంక్షిస్తూ మిత్రపక్షలు అయినటువంటి సిపిఐ, సిపిఎం,టిడిపి నాయకులు ప్రసంగించారు. రఘురామా రెడ్డి మాట్లాడుతూ కేవలం 150 రోజులలో 6 గారెంట్ లలో 5 గ్యారంటీలను ప్రజలకి అందిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని బి జే పీ పాలనలో దేశ పరువు, ప్రతిష్టలను విదేశాలకు తాకట్టు పెట్టారని విమర్శించారు. ఎనిమిది వందల మంది రైతులను పొట్టన పెట్టుకున్నారన్నారు. రాష్ట్ర విభజన హామీలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. మన మేనిఫెస్టో పై బీ జే పీ దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఏనాడూ ప్రజలను, ఎమ్మెల్యే లను, కనీసం మంత్రులను కూడా పట్టించుకో లేదని తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పులు కుప్పగా మార్చారనీ.. ఇకపై ఆయన్ను జనం నమ్మ బోరని అన్నారు. కాళేశ్వరం, ధరణి రుణమాఫీ, పేపర్ లీకేజీ విషయాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని, కేంద్రం కూడా ఆర్మీ వంటి చాలా విలువైన వ్యవస్థలని అలాంటి వాటిలో రిక్రూట్మెంట్ మానేసి మోసం చేస్తుందని, పెట్రోలు, ఆహార పదార్థాల రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రభుత్వ ఆస్తుల్ని ఆదాని కుటుంబానికి తాకట్టు పెడుతుందన్నారు. రాబోయే ఎన్నికలలో హస్తం గుర్తుకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధాన చేయడమే మనందరి లక్షం అన్నారు. నాకు ఓటు వేస్తే రాహుల్ కి ఓటు వేసినట్లే అని కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే కేంద్రంలో అప్పుడే సుపరిపాలన సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి ప్రసాద్, యేసుమణి, ఎస్కె సైదా, చామర్తి గోపి శాస్త్రి, చిన్నం చెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, రావు గంగాధర్ రావు, పర్వతనేని ప్రసాద్, కోటగిరి సత్యంబాబు, రొయ్యల కుమార్, గుర్రం మల్లేశ్వరరావు, కోర్స్ సాగర్, టిడిపి నాయకులు ఎండి వలీ పాషా , సీపీఐ నాయకులు సుంకిపాక ధర్మ, సిపిఎం మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలన



ప్రజాపక్షం/చిట్యాలః మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో ఎన్నికల పర్యవేక్షణాధికారి రాబర్ట్ సింగ్ క్షేత్రిమయమ్ ఆదివారం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను అన్నిటిని పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, వారికి కావల్సిన వసతులను సమకూర్చాలని సూచించారు. తహసిల్దార్ కృష్ణ, ఎస్ఐ సైదాబాబు, బిఎల్ఓలు తదితరులున్నారు.

## దైవచింతన కలిగి ఉండాలి : ఎంఎల్‌ఎ

ప్రజాపక్షం/మునుగోడు : ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దైవచింతన కలిగి ఉండాలని మునుగోడు ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జమస్తాన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ స్వామి, బొడ్రాయి పునః ప్రతిష్ట ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మునుగోడు ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పాల్వాయి జితేందర్ రెడ్డి, మేకల ప్రమోద్ రెడ్డి,ఎండి అన్వర్, జాజుల స్వామి గౌడ్,పాలకూర నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.11.7లక్షలు స్వాధీనం



ప్రజాపక్షం/నల్లగొండః పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠమైన తనిఖీలు నిర్వహిస్తూ 11 కోట్ల 7 లక్షల 41 వేలకు పైబడి నగదు,మద్యం, ఇతర వస్తువులనుస్వాధీనంచేసుకున్నట్లు జిల్లా ఎస్పి చందనా దీప్తి తెలిపారు. ఎన్నికలు నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దు వెంట నిఘా ఉంచామని, సరిహద్దు వెంట, వాడపల్లి, అడవిదేవులపల్లి టెయిల్ పాండ్, నాగార్జున సాగర్ అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నామన్నారు. ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తూ అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లు ఎన్‌హెచ్ 65 పై కేతపల్లి టోల్ ప్లాజా,చిట్యాల పోలీసు స్టేషన్ వట్టిమర్తి వద్ద,మాల్ వద్ద,డిండి పోలీసు స్టేషన్ పరిదిలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పారా మిలిటరీ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన అధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 11 కోట్ల పై బడి నగదు,మద్యం,ఇతర వస్తువులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## కర్రు కాల్చి వాతపెట్టినా కెసిఆర్‌కు బుద్ధి రాలేదు

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్



ప్రజాపక్షం/చండూరుః అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టిన ఇంకా బుద్ధి రాలేదని, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ కు ఘోర పరాభవం తప్పదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గం సమావేశం ఆదివా రం చండూరులోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించవలసిన విధానంపై చర్చిండం జరుగుతుందని అన్నారు. తెలంగాణలో టిడిపి ఎవ్వరితో పొత్తు లేదని ఎవ్వరికి మద్దతు ఇవ్వాలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పది సంవత్సరాల కేసిఆర్ నియంత పాలనను అంతం చేయడంలో టిడిపి కార్యకర్తలు క్రీయాశీలక పాత్ర పోషించారని అన్నారు. ఏపిలో మళ్లీ జగన్ గెలుస్తాడు అని కెసిఆర్ అనడం పట్ల టిడిపిపై కెసిఆర్‌కు ఉన్న అక్కసు మరోసారి బయడపడిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిఆర్‌ఎస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదని అన్నారు. ఐదు సంవత్సరాలైన రైతు రణ మాఫీ చేయని బిర్‌ఎస్ ప్రభుత్వం మూడు నెలలకే కాంగ్రేస్ పార్టీ రైతు రుణ మాఫీ చేస్తలేదనే అర్హత బిఆర్‌ఎస్ పార్టీకి లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం టిడిపి నేతలు ఎవరికి మద్దతు ఇవ్వాలో ఒక నిర్ణయానికి వచ్చినప్పటికి ఇంకా అధికారికంగా ప్రకటించలేదన్నారు.ఈ సమావేశంలో పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, అధికార ప్రతినిధి ఎండి షరీఫ్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రజెల్ల లింగయ్య, బడుగు లక్ష్మయ్య, ఏర్పుల సుదర్శన్, దోమల వెంకన్న, నెట్టు శ్రీకాంత్, నాయకులు గంట అంజయ్య, పొదుపంగి సైదులు, అద్వరి సుబ్బారావు, పుప్పాల యాదయ్య, తోకల యాదయ్య, మారగోని పాపయ్య, నల్ల పర్వతాలు,మారగోని అశోక్‌గౌడ్, వర్కాల వెంకటేశం,తడక కోటేశ్వర్,చిన్న బిక్షం పాల్గొన్నారు.


## ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత ఓటర్లదే

ప్రముఖ సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్

ప్రజాపక్షం/కరీంనగర్ : భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రజలైన ఓటర్లదేనని ప్రముఖ వ్యాపారి, సామాజిక వేత్త ఎం.శ్రీనివాస్ అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలకు సవాళ్లు, ప్రజలు/ ఓటర్ల బాధ్యత అనే అంశంపై ఆదివారం లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తు భారత ప్రజాస్వామ్య పరిస్థితి గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణంలో ఓటర్లు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అవినీతి రహిత ప్రభుత్వ నిర్మానంలో ఓటర్లదే కీలక బాధ్యత అని సూచించారు. ప్రతి ఒక్కరూ నీతిగా నిజాయితీగా, ధర్మబద్దంగా వ్యవహరించి ప్రజాసమస్యలపై అవగాహన కలిగి స్థానిక సమస్యలు తెలిసి ఉండి ప్రజల పక్షాన చట్టసభల్లో తన గళం వినిపించే వ్యక్తిని ఎన్నుకోవాలని కోరారు. డబ్బులు, మద్యం తదితర కానుకలను పంచే, తైలాలకు లోబరుచుకునే వ్యక్తులను ఎన్నుకోరాదని సూచించారు. భారత ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలను విచ్ఛిన్నం చేయడానికి అధికారంలో ఉన్నవారు చేసే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. ప్రజల శ్రేయస్సు, మౌళిక సదుపాయాలు, కనీస అవసరాలు కొరకు మద్దతు కూడగట్టడంలో సాంప్రదాయ, సోషల్ మీడియా కీలక పాత్ర వహించాలన్నారు.

## బిజెపి, కాంగ్రెస్‌కు మధ్య జరుగుతున్న పోరాటమిది

ఎంపి బండి సంజయ్



ప్రజాపక్షం / హుజురాబాద్ : స్వదేశి భారతీయ జనతా పార్టీకి, విదేశియుడు స్థాపించిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికల పోరు జరుగుతుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్‌లో ఇంటింటికి బిజెపి పేరుతో ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థిస్తూ కరపత్రాలు అందజేశారు. మోదీ ప్రభుత్వ విజయాలు వివరిస్తూ, మళ్లీ మోదీయే అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిని నేరుగా ఎదుర్కొనే దమ్ము లేని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల్లో భయాందోళనలు సృష్టించి రాజకీయ లబ్ది పొందడానికి, బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తాయంటూ విష ప్రచారం చేస్తుందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉండటంతో వారి దృష్టిని మళ్లించేందుకు ఆడుతున్న రాజకీయ డ్రామా అని విమర్శించారు. రాజ్యాంగాన్ని తు.చ తప్పకుండా అమలు చేసే పార్టీ బిజెపి అని, ఎ స్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మతపరమైన రిజర్వేషన్లకురాజ్యాంగం వ్యతిరేకమైనప్పటికి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ధిక్కరించి ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రకారం ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి, వాటిని ఎస్సీ, ఎస్టీ, బిసిలతో పాటు అగ్రవర్ణాలలోని పేదలకు పంచి తీరుతామని ప్రకటించారు. రాజ్యాంగాన్ని మారుస్తామని కేసీఆర్ ప్రకటిస్తే కనీసం నోరు మెదపని కాంగ్రెస్ నేతలు అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించారని అన్నారు. అంబేద్కర్‌ను ఓడించడంతో పాటు అంబేద్కర్ చనిపోతే ఆయన పార్థీవ దేహాన్ని ఢిల్లీలో ఉంచకుండా ముంబయికి పంపించిన నీచమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మేడేను ఘనంగా జరుపుకుందాం

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

ప్రజాపక్షం/కోదాడ : ప్రపంచ కార్మికుల దినోత్సవమైన మేడేను ఘనంగా జరుపుకుందామని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే దినోత్సవం నిర్వహించుకోవడం కోసం ఎన్నికల కమిషన్ పర్మిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉన్నందున వలన సభలు నిర్వహించుకోవడానికి కోడ్ ఉన్నందు వలన సభలు నిర్వహించడం సాధ్యం కాదని ఎన్నికల అధికారులు చెప్పడంతో స్పందించిన రాష్ట్ర ఏఐటియూసి నాయకత్వం ఎన్నికల కమిషన్‌ను సంప్రదించగా కేంద్ర ఎన్నికల సంఘం మేడే నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.నిబంధనలు అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా మేడే ఉత్సవాలను నిర్వహించుకోవాలని,పరిశ్రమల్లో, ఖార్ఖానాల దగ్గర జెండాలు ఆవిష్కరించుకుని సభలు జరుపుకోవాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.

## తొలగించిన అమరవీరుల స్థూపాన్ని వెంటనే నిర్మించాలి



ప్రజాపక్షం/ రామన్నపేట : ప్రజా అవసరాల రిత్యా రోడ్డు వెడల్పులో తొలగించిన అమరవీరుల స్థూపాలను సంబంధిత కాంట్రాక్టర్ అనువైన చోట స్థూపాలను నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో గల తెలంగాణ ఉద్యమకారులు, బడుగు బలహీనవర్గాల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసిన సీపీఐ సీనియర్ నాయకుడు బదుగు వెంకటయ్య స్థూపాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. ప్రజా అవసరాలు, ప్రజా ఉపయోగాలకు కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకం కాదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అనేక పోరాటాలు చేసి సాధించిన ఘనత సీపీఐది అని, పోరాటాలు చేసిన త్యాగధనుల పేర నిర్మించిన స్థూపాలను రోడ్డు వెడల్పులో భాగంగా తొలగించడం బాధాకరమని, ప్రజావసరాల రిత్యా తొలగించిన స్థూపాలను, కాంట్రాక్టర్ వీలున్న చోట నిర్మించి ఇవ్వాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడ్తామని, అదేవిధంగా రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చిట్యాల నుంచి భువనగిరి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, సీపీఐ పార్టీ మండల కార్యదర్శులు ఉబ్బని నరసింహ, అన్నప వెంకట్, నాయకులు బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య, తెల్ల మోహన్, రచ్చ యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.
ఫోటోరైటప్: మాట్లాడుతున్న సీపీఐ నాయకులు.

## ఎన్నికల వ్యయాన్ని నివేదికల రూపంలో పంపాలి



ప్రజాపక్షం/కోదాడ : ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని స్థానిక ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు నివేదిక రూపంలో పంపాలని నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ కళ్యాణ్‌కుమార్‌దాస్ అన్నారు. ఆదివారం రామాపురం చెక్ పోస్ట్‌ను ఆయన తనిఖీ చేశారు.ఇతర రాష్ట్రాల నుండి మద్యం,డబ్బు చట్ట వ్యతిరేకంగా రవాణా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అభ్యర్థుల ప్రచార వ్యయాలు ఎన్నికల నియావళిని అనుసరించి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఆలస్య జరుగకుండా ఎండలు సైతం లెక్క చేయకుండా రైతులకు, హామీలకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేస్తున్నామని సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డిఎం నాగేశ్వరావులు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశానుసారం పట్టణ పరిధిలోని ఆర్జాలబావి, పానగల్ పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జిల్లాలో ఇప్పటివరకు 40049 మంది రైతుల నుంచి 256236 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనుగోలు చేసి రైతులకు నేరుగా 321.62 కోట్ల డబ్బులను వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సెంట్రల్ నిర్వాహకులు రోజువారిగా ధాన్యం కొనుగోలు వివరాలను ట్యాబ్ ద్వారా ఓపిఎంఎస్ వెబ్ సైట్ నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు కేటాయించబడిన సిఎంఆర్ బాయిల్డ్, నాన్ ఎఫ్ఆర్‌కె రైస్ ప్రభుత్వం కేటాయించిన గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

## కాంగ్రెస్‌లో చేరిన గందె కల్పన



ప్రజాపక్షం/కరీంనగర్ : బిఆర్‌ఎస్ నాయకురాలు, తెలంగాణ జాగృతి ఉమ్మడి జిల్లా కన్వీనర్ గందె కల్పన విశ్వేశ్వర్ రావు ఆదివారం తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ కార్పోరేట్ మాచర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీ కండువా కప్పి ఆమెను ఆహ్వానించారు. ఈ సంధర్భంగా గందె కల్పన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ కేంద్రంలో అనేక కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించామని, టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కనీసం నామినేటెడ్ పదవి కూడా ఇవ్వలేదన్నారు. కవిత ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతిలోనూ క్రియాశీలకంగా పనిచేశామన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కాంగ్రెస్‌లో చేరడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపుకు పనిచేస్తానన్నారు.

## దేవరకొండను అభివృద్ధి చేస్తా



ప్రజాపక్షం/దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిచేస్తా అని దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం చందంపేట మండలం మూడుదండ్ల గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ జక్కుల జంగయ్య, దశరథం, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధికతో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి ఎంఎల్‌ఎ బాలునాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు నుండి రైతులకు సాగు నీరు అందించి రైతుల కష్టాలు తీరుస్తానని, ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారని, కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, సోషల్ మీడియా తదితరులు పాల్గొన్నారు.

## నేడు కడియం కావ్యకు మద్దతుగా సిపిఐ సభ




ప్రజాపక్షం/హన్మకొండటౌన్ : వరంగల్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా ఈ నెల 29న సీపీఐ ఆధ్వర్యంలో హంటర్ రోడ్‌లోని డి కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు సభ నిర్వహించడం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో పాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి,కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని సీపీఐ జిల్లా కార్యదర్శులు పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఆరూరి రమేశ్ విజయానికి ప్రచారం



ప్రజాపక్షం/దామెర: మండలంలోని కొగిల్లాయి గ్రామంలోని 77, 78 బూత్ అధ్యక్షులు చుక్క మహేందర్, జంగిలి రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేశ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బీజేపీ కమలం గుర్తుకు ఓటువేసి నరేంద్ర మోడీ నాయత్వాన్ని బలపర్చాలని గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దామెర మండలాధ్యక్షుడు జంగిలి నాగరాజు, శక్తి కేంద్ర సహాయ గడ్డం రాజేందర్, కొడారి రాజు, జంగిలి నవ్యశ్రీ, పాలకుర్తి శ్రీలత, పెరుగు స్పందన, జంగిలి సమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ప్రజాపక్షం/రాయపర్తి: కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కిష్టాపురం, కొలనుపల్లి, వాంకుడోత్ తండా, గన్నారం గ్రామాలకు చెందిన సుమారు 400 బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఉన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఈ రెడ్డి నర్సింహా రెడ్డి, ఉల్లెంగుల నరసయ్య,ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిర్ర మల్లయ్య,ఐరెడ్డి ఎల్లా రెడ్డి, గుగులోత్ శ్రీనివాస్,కుంట రమేష్,బండిరాజేంద్రప్రసాద్, కళ్యాణ్, నవీన్, గిరిగాని రాజు, చేటే ఎల్లేష్, జలగం యకాయ్య, సారంగం పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/మనోహరాబాద్: మనోహరాబాద్ మండలంలోని పాలట గ్రామానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో వారికి బహుమతిగా ఆర్థిక సహాయం అందజేసినట్లు నాయకులు నీలం సాయి కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే పాలట గ్రామానికి చెందిన విద్యార్థులు హాస్టల్లో ఉంటూ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. ఇటీవల వచ్చిన ఫలితాల్లో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న విద్యార్థినిలు కొత్తపల్లి హేమలత కి 1000/850, దెబ్బ పూజ కి 1000/845, ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న కొత్త శాలినికి 440/425 మార్కులు సాధించారు.సాయి కుమార్ తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సీఐ కృష్ణ,మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో వారికి శాలువాలతో సన్మానించి, ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వారికి బహుమతిగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నీలం విజయకుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు నాయకులుపాల్గొన్నారు.

## ఆర్థికంగా ఎదగండి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: జిల్లాలోని మహిళకు, యువతకు జీవనోపాధి కల్పించి, ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో వారికి నచ్చిన వివిధ రంగాలలో స్వయం ఉపాధిపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో హసన్‌పర్తి గ్రామంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆసక్తి కలిగిన వారు మే 5వ తేదీ లోగా కలెక్టరేట్ కార్యాలయంలోని ఈ2 సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఎంఅనిల్‌కుమార్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఎఫ్‌పిసిల ద్వారా ధాన్యం కొనుగోలు



ప్రజాపక్షం/వర్ధన్నపేట : వరంగల్ జిల్లా మహిళలు సెర్ప్ సిబ్బంది సలహాల సూచనలతో వివిధ రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను అద్భుతంగా నిర్వహిస్తున్నారని సెర్ప్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ లు అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జిల్లాలోని రాయపర్తి వర్ధన్నపేట మండలాలలో పర్యటించారు. ఇల్లంద గ్రామం లో పీఎంఎఫ్ఎంఈ స్కీం ద్వారా 10 లక్షల తో ఏర్పాటుచేసిన (ఫుడ్ ప్రాసెసింగ్) బేకరీ ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిఆర్డిఓ కౌసల్యాదేవి, అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవిలను కలిశారు.వారు మాట్లాడుతూ, మహిళలు రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వర్ధన్నపేట రాయపర్తి మండలాల మహిళల సహకారంతో సూర్యోదయ రైతు ప్రొడ్యూసర్ కంపెనీ (ఎఫ్‌పిసి) ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలఏర్పాటుఅభినందనీయమన్నారు. ఎఫ్ఈజి కోఆర్డినేటర్ చంద్రశేఖర్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఏపీఎం లు వేణు, కిరణ్, సిసి గోలి కొమరయ్య వివో ఏ రమ్య నిర్వాహకులు వివో ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## యువ ఓటర్లు సత్తాచాటాలి

ప్రజాపక్షం/కొడకండ్ల: పార్లమెంట్ ఎన్నికల్లో యువ ఓటర్లు సత్తాచాటాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సిరెడ్డిలు సమీక్ష సమావేశం నిర్వహించారు.యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో యువ ఓటర్లు సత్తాచాటాలని, ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు , సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు, నాయకులు గడప గడపకువెళ్లిసంక్షేమపథకాలనువివరించాలన్నారు.పాలకుర్తి నియోజకవర్గ యువజనకాంగ్రెస్అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజేష్ యాదవ్, తొర్రూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్‌గౌడ్, తదితరులున్నారు.

# ఓటమి భయంతో దిగజారారు

### రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి/కోహెడ :దేశంలో మొదటి దశ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రధాని మోదీలో భయం కనిపిస్తుందని.. మొదటి దశ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు బిజెపి ఓడిపోతుందని తెలియగానే ప్రధాని మోదీ దిగజారి మాట్లాడుతూ..ప్రజలను రెచ్చగొడుతున్నారని రాష్ట్ర బిసి,రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంపద అంత ముస్లింలకు పంచుతారన్నారు. బిజెపి అధికారంలో ఉన్న 10 ఏండ్ల కాలంలో అదాని, అంబాని తప్పా..85 శాతం ఉన్న బడుగు,బలహీన వర్గాలకు,హిందూవులకు ఏవైన చేశారా అని ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశం జరిగింది. బిఆర్ఎస్‌కి చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లు మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్య, ఉపాధి, పరిశ్రమలు ఏవైన ఏర్పాటు చేశారా అన్నారు. ఓడిపోతున్నామనే భయంతో మంగళసూత్రాలు గుంజుకుంటారు ? హనుమాన్ చాలిసా చదువనివ్వరని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాలుగునెలల్లో ప్రభుత్వం ఎన్నో హామీలు అమలు చేసిందన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావటం వల్లనే కొత్త పథకాలు ప్రవేశపెట్టలేదన్నారు. పదేండ్ల కాలంలో మీరు ఎన్ని హామీలు అమలు చేశారన్నారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎంత మందికి ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు? ఏవైన అమలు చేశారా అని ప్రశ్నించారు. బండి సంజయ్ ముందు వీటన్నింటికి సమాదానంచెప్పి.. ఇచ్ని హామీలు హామీలు అమలు చేసిఉంటే తమ అభ్యర్థి సైతం పోటి నుండి విరమించుకుంటారన్నారు. ఎంపిగా బండి సంజయ్ ఐదేండ్లలో ఏం చేశావో ముందు చెప్పాలన్నారు.మంగళసూత్రాలు అమ్ముకొని నామినేషన్ వేశానని చెప్పి ఇప్పుడు కోట్ల రూపాయలు ఏలా సంపాధించావో సమాధానం చెప్పాలన్నారు. కోహెడ మండలంలో అసెంబ్లీలో ఎన్నికల్లో 2500 మెజార్టీ కాంగ్రెస్‌కు వచ్చిందని, ఇప్పుడు రెట్టింపు మేజర్టీ రావాలన్నారు. అంతకుముందు కోహెడ మండలం సముద్రాల మాజీ సర్పంచ్ పిల్లి మాదవి రాజయ్య, కర్ర మనోహర్, శనిగరం ఎంపిటిసి కొంపల్లి స్వప్న శశిధర్, మాజీ సర్పంచ్‌లు గాడ శ్రీధర్, సంజీవరెడ్డి, ముక్కెర మల్లయ్య,నర్సింహరెడ్డి, 300 మంది కాంగ్రెస్‌లో చేరారు.

## నేడు 'మేడే'పై సదస్సు




ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో సాయంత్రం మూడు గంటలకు మేడే సందర్భంగా మేడే సంఘటన విజయాలు అనే అంశం పై సదస్సు జరుగుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్లో విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ చికాగో నగరంలో మొట్టమొదటిసారి పని గంటల విషయంలో కార్మికులు తిరుగుబాటు చేశారని ఆ తిరుగుబాటే మేడేగా జరుపుకుంటున్నామని అన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న మేడేను నూతన కార్మికులకు తెలియజేసే విధంగా మేడే సంఘటన విజయాలు పై ఈ సదస్సు నిర్వహిస్తున్నామని రమేష్ తెలిపారు. కార్మికులు నాయకులు కార్యకర్తలు, నూతన సింగరేణి కార్మికులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. అట్లాగే బుధవారం అన్ని మైన్స్ లపై మేడే జెండాలను ఆవిష్కరించి మేడే వేడుకలను నిర్వహించాలని రమేష్ పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి లు గురుజేపల్లి సుధాకర్ రెడ్డి, మధుగాని విజేందర్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్ సప్ప కృష్ణమూర్తి, తాళ్ల పోషం కుడుదుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 3న సిపిఐ ఎన్నికల సభ

### పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి




ప్రజాపక్షం/మహబూబాబాద్‌ప్రతినిధి : మే 3వ తేదిన ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కాంక్షిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో జరిగే ఎన్నికల సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా పార్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ బలపర్చిన ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంగా మే 3న నిర్వహించతలపెట్టిన ఎన్నికల సభకు పార్లమెంట్ పరిధిలోని ఐదు వేల మందికి పైగా హాజరైయ్యేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. గత పదేళ్లుగా మతోన్మదాన్ని పెంచిపోషించిన బిజెపిని ఈ ఎన్నికల్లో ఓడించేందుకు అన్ని వర్గాలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సభకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపలి శ్రీనివాసరావు, అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తదితరులు ముఖ్యవక్తలుగా పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో నాయకులు బి. అజయ్ సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, వెలుగు శ్రావణ్,మాలోతురవీందర్,మేక వీరన్న, బానోతు లింగ్యానాయక్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, నాదేండ్ల పద్మ, చిర్ర సత్యానారాయణ, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమిని గెలిపించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి




ప్రజాపక్షం/హసన్‌పర్తి : పార్లమెంట్ ఎన్నికలలో బీజేపిని ఓడించాలని, ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి కోరారు. శనివారం హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామంలో జక్కుల సాంబరాజు అధ్యక్షతన సీపీఐ ప్రచార సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నేదునూరి జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో పలన కార్పోరేట్, మతోన్మాద శక్తుల చేతుల్లోకి వెళ్లి నిరంకుశ పాలన కొనసాగుతున్నదని అన్నారు. దీంతో నియంతృత్వ దోరణి ఏర్పడి ఒకే దేశం ఒకే నాయకుడు ఒకే పార్టీ అన్న విదంగా అధ్యక్ష తరహా పాలన వైపుకు తీసుకెళుతున్నారని, దీనిని ప్రజాస్వమిక వాదులు తిప్పికొట్టాలని అన్నారు. ఇప్పటికే పార్లమెంట్‌లో మెజారిటి ఉందన్న సాకు తో నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజావ్యతిరేఖ బిల్లులు తీసుకువచ్చారని గుర్తు చేశారు.రానున్న ఎన్నికలలో బీజేపి గెలిస్తే రాజ్యాంగాన్ని కూడా మార్చివేస్తుందని అన్నారు. అందుకే బీజేపిని పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని, వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 29న హన్మకొండ హంటర్ రోడ్‌లోజరుగనున్న కడియం కావ్య ఎన్నికల సభ కు తరలి రావాలని నాయకులు కోరారు. సీపీఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి, కల్వచర్ల వెంకటేశ్వర్లు, ముంజ కరుణాకర్ గౌడ్, బుర్ర రమేష్ గౌడ్,దేశిని రంజిత్ జనగాని రమేష్,చిర్ర శ్రీనివాస్, జక్కుల సదానందం, కోటి, ఓదెలు. సారంగం లింగయ్య, సతీష్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుం డి నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్నదని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ప్రొఫసర్ కూరపాటి వెంకట నారాయణ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో సమాఖ్య స్పూర్తికి భంగం కలిగిందని, మరోసారి అధికారం ఇస్తే భారత రాజ్యాంగాన్ని కూడా తిరగరాస్తారని ప్రజల ఆందోళన చెందుతున్నారు.పార్లమెంట్ఎన్నికల్లో ప్రజలు ప్రజాస్వామ్యాన్ని రక్షించే విధంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని సామాజిక, రాజకీయ,ఆర్థిక హక్కులను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నియంతృత్వ ప్రభుత్వానికి మరొకసారి పట్టం కడితే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు గల్లంతయితాయని హెచ్చరించారు. దేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ప్రకారం బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ కేంద్ర సంస్థలలో కనీసం 8 రిజర్వేషన్లు కూడా అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనగారిన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయడానికి మోడీ ప్రభుత్వం ఇష్టపడడం లేదని దుయ్యబట్టారు. గత పది సంవత్సరాల నుండి దేశంలో 10లక్షలమంది పేదరైతులు, కౌలు రైతు లు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లపాటు ఢిల్లీ కేంద్రంగా రైతులందరూ ధర్నాలు చేసినప్పటికీ రైతుల సమస్యలను పరిష్కరించలేదు.ఎం.ఎస్ స్వామినాథన్ సిఫారస్ ప్రకారం రైతుల కుటుంబ సేవలతోపాటు, అన్ని రకాల ఖర్చులను కలిపి ప్రతి వంద రూపాయలకు 50 శాతం కలిపి కనీస మద్దతు ధర ప్రకటించి, చట్టబద్ధత కల్పించాలని చేసిన సిఫారసులు నిర్లక్ష్యం చేసింది. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగ సమస్యల రూపుమాపుతామనే వాగ్దానం గాలికి వదిలేసి ఇప్పుడు వికసిత్ భారత్ పేరుతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ఓట్లు అడుగుతున్నారు. పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ సంగని మల్లేశ్వర్, బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దయాల సుధాకర్, న్యాయవాదుల జేఏసీ కన్వీనర్, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ సోమ రామమూర్తి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్, బీసీ న్యాయవాదుల సంఘం నాయకులు పిల్లి కార్తీక్, దుగ్గి అచ్యుత్ కుమార్, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి బీనవేణ ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యం

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: కరీంనగర్ ఎంపిగా హుస్నాబాద్ నియోజకవర్గంలో బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యమని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అరోపించారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్‌పై బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ స్థాయి మరిచి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని నియోజకవర్గంలో జెఎసి ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నారని అన్నారు.స్థాయి మరిచి విమర్శలు చేస్తే సహించేదిలేదనిహెచ్చరించారు. నాయకులు పొన్నాల మురళి, గజ్జల రమేష్, కుమారస్వామి, అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'మత్స్యకారులు లక్షాధికారులు కావాలి'



ప్రజాపక్షం/గీసుకొండ: రాష్ట్రంలో మత్స్య రంగం మీద ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులందరూ లక్షాధికారులుగా ఎదగాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మత్స్య సహకార సంఘాల సర్వసభ్య సమావేశానికి రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్య రంగం అభివృద్ధి కోసం, మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులందరూ ఆర్థికంగా ఎదగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ. 20 వేల కోట్ల భారీ నిధులతో దేశవ్యాప్తంగా అమలు జరుపుతున్న ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా ప్రాథమిక మత్స్య సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడం కోసం, ఆ సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతున్న మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి పర్చేందుకు అనేక పథకాలనుఅమలు జరుపుతుందన్నారు. ప్రకృతి పర్యావరణ సంస్థ లాంటి స్వచ్ఛంద సంఘాలు మత్స్యకారులను ప్రఖ్యాధికారులను చేసే దిశలో కొనసాగిస్తున్న కృషి ప్రశంసనీయమైందన్నారు. తెలంగాణలోని మత్స్యకారులు చేపల పెంపకం విషయంలోను పంపిణీ విషయంలోను సాంప్రదాయ పద్ధతులకు బదులుగా ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక విధానాలను అలవర్చుకోవాలని విలువల జోడింపు, చేపల శుద్ధి, చేపల మార్కెటింగ్, రొయ్యలకు సంబంధించిన పచ్చళ్ల తయారీలో అవసరమైన శిక్షణను ఇప్పించేందుకు ప్రకృతి పర్యావరణ సంస్థ లాంటి స్వచ్ఛంద సంఘాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. తెలంగాణలో ఉత్పత్తి చేసే చేపలకు ఇతర రాష్ట్రాలతో సహా విదేశాల్లోను మంచి గిరాకీ ఉందని ఈ అవకాశాలను గ్రామీణ స్థాయి సహకార సంఘాలు వినియోగించుకున్నపుడే మత్స్యకారులు లక్షాధికారులుగా మారుతారన్నారు. ప్రకృతి పర్యావరణ జిల్లా కోఆర్డినేటర్ వినోద్‌కుమార్ పెరుక, 8 మత్స్య సహకార సంఘాలైన మచ్చాపూర్, మనుగొండ, పోతరాజుపల్లి, గొర్రెకుంట, ధర్మారం, ఎలుకుర్తి సొసైటీ అధ్యక్షులు కంబాల కోటి, అశోక్, వేణుగోపాల్,రఘు,నర్సింహస్వామి, కలమ్మ, పద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# 'కరెంటు సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవు'



ప్రజాపక్షం/పాపన్నపేట: కరెంటు సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, కరెంటు సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చి కోడ్, పాత లింగయ పల్లి, కొత్త లింగయపల్లి, సోమ్లా. రాజ్య తాండ, నర్సింగ్ రావు పల్లి తండా తో పాటు పలు గ్రామాలలో ఆయన పర్యటించారు. గ్రామాలలో వేసవికాలంలో కరెంటు కోతలు చాలా విధిస్తున్నారని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనితో ఆయన అధికారులకు ఫోన్ చేసి కరెంటు సమస్య లేకుండా చూడాలన్నారు. రాజ్య తండా సొమ్లా తాండలో సేవాలాల్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు. రాజ్య తండాలో సేవాలాల్ దేవాలయానికి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. మంచినీటి సౌకర్యం కోసం బోరు వేస్తానని మాట ఇచ్చారు. మంజీరా పరివాహక ప్రాంతంలో ఉన్న రైతులందరూ బంగారు పంటలు పండించుకోవచ్చు అన్నారు. రైతులకు సాగునీరు ఇబ్బంది లేకుండా చూస్తానన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడినకోట జనార్దన్ రెడ్డిని పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. అనంతరం మండల కేంద్రమైన పాపన్నపేటలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముశెట్టి కిష్టయ్య కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మండల కో ఆప్షన్ గౌస్ పాషా, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఇండస్ట్రీలకు అధిక ప్రాధాన్యం



ప్రజాపక్షం/హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించుటకు కృషి చేస్తున్న ప్రయివేటు ఇండస్ట్రీస్ నిర్వాహకులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ వంగపహాడ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ రూఫింగ్ ఇండస్ట్రీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రయివేటు ఇండస్ట్రీలు ఏర్పాటుచేసే విధంగా ఆయా కంపనీల నిర్వాహకులతో మాట్లాడుతున్నాని తొందరలోనే నిరుద్యోగ సమస్య తీర్చడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రవినాయక్, శ్రీకృష్ణ ఇండస్ట్రీస్ నిర్వాహకుడు డాక్టర్ శ్రీనివాస్, నియోజకవర్గ అధికార ప్రతినిది నిమ్మాని శేఖర్‌రావు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటనర్సింహారెడ్డి, వంగపహాడ్ ప్యాక్స్ ఛైర్మన్ మేర్గు రాజేష్‌గౌడ్, హన్మకొండ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ సముద్రాల మధు, మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, కొత్తపేట కాంగ్రెస్ యూత్ నాయకుడు నవీన్, అనంతసాగర్ గ్రామ మాజీ సర్పంచ్ బండ అమిత జీవన్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దయాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌరం చరణ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసగించడంలో కెసిఆర్‌ను మించిన ఘనుడు లేడు

### కెసిఆర్ సన్నిహితుడు, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్ : నైతిక విలువలు లేని వ్యక్తి కెసిఆర్ కాగా, నమ్మిన వారిని మోసగించడంలో ఆయనను మించిన ఘనుడు లేడని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఉద్యమకారుడు, కెసిఆర్ ఆప్తమిత్రుడు మడుపు భూంరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం గజ్వేల్ లో మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర ఫుడ్ సొసైటీ మాజీ చైర్మన్ గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన రాష్ట్రంలో కెసిఆర్ అవినీతి అక్రమాలతో అమరుల ఆత్మ సైతం క్షోభిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో తప్పు చేసినా ప్రజలు క్షమించారని, అయితే పరిపాలనలో మాత్రం తప్పు చేస్తే ఓర్చుకోరనడానికి అసెంబ్లీ ఎన్నికల ఓటమిని ఉదాహరణగా చెప్పారు. ఉద్యమ కాలం నాటి టిఆర్ఎస్ ఇప్పుడు లేదని, ఉద్యమ ద్రోహులు, అవినీతిపరులతో నిండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమానికి తన రక్తం దార పోశానని, అయితే ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సిన కేసిఆర్ అపాయింట్మెంట్ దొరకడం కష్టంగా మారిందని విమర్శించారు. విభేదాలు సృష్టించి పార్టీ నేతల మధ్య తగువు పెట్టిన కెసిఆర్ చివరకు తన అవసాన దశలో కష్టాలు కొని తెచ్చుకున్నట్లు తెలిపారు. నాడు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని మోసగించిన కెసిఆర్ రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తుండడం చూడలేక కాంగ్రెస్ పార్టీలో చేరడం న్యాయంగా భావించి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నట్లు స్పష్టం చేశారు. మాజీ ఫుడ్ సొసైటీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ మచ్చలేని నేతగా ఎదిగిన తనకు గజ్వేల్ ఎమ్మెల్యేగా,స్నేహితుడుమదన్‌రెడ్డికి నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తానని కెసిఆర్ తీరని ద్రోహం చేసినట్లు తెలిపారు. డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పంట రుణమాఫీ చేస్తానని పదేళ్లపాటు రైతులను మోసగించిన కేసీఆర్ చర్యలు జీర్ణించుకోలేక పోయినట్లు చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఏక కాలంలో రూ 2 లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇవ్వడం తనకు సంతోషం కలిగించిందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ గజ్వేల్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసినప్పటికీ మాజీ మంత్రి హరీష్ రావు సహకరించలేదనిచెప్పారు. డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్, హరీష్ రావు లకు కమిషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యత ఇచ్చినట్లు విమర్శించారు. జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, ఆయా మండలాల పార్టీ బాధ్యులు మల్లారెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, కార్యదర్శి రాములు గౌడ్, నేతలు రమేష్ రెడ్డి, నరేందర్, సుభాష్ చంద్రబోస్, గంగిశెట్టి రాజు, రామచంద్రా చారి, శ్రీధర్ రెడ్డి, న్యాయవాది సాజిద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## 1.06 కోట్లలకు పైగా నగదు జప్తు

### పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 6 లక్షల 62 వేల 92 రూపాయలను జప్తు చేసి, వీటిలో 92 ల క్షల 46 వేల 402 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ దివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 9 లక్షల 85 వేల 850 రూపాయలు సీజ్ చే యడం జరిగిందని, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 ల క్షల 81 వేల 830 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను ప రిశీలించి 3 లక్షల 8 వేల 990రూపాయలు విడుదల చేశామ ని అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 10 లక్షల 5 వేల 500 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 66 వేల 710 రూపాయలు నగదు, 28 వేల 600 రూపాయల విలువ గల 80 చీరలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు పరిశీలించి 25 లక్షల 9 వేల 710 రూపాయలు, 80 చీరలను విడుదల చేశామని తెలిపారు. చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 37 లక్షల 45 వేల 272 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెం ట్ పరిధిలో 11 లక్షల 27 వేల 730 రూపాయలు సీజ్ చేయ గా, ఆధారాలు పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 6 లక్షల 62 వేల 92 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 92 లక్షల 46 వేల 40 2 రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పి ంచని కారణంగా 14 లక్షల 15 వేల 690 రూపాయలు విడుదల చేయలేదనిముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రోడ్డుపైనే ధాన్యం కొనుగోలు కేంద్రం



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయని సమాచారం. ధరూర్ గ్రామం నుండి నర్సింగాపూర్, వంజరిపల్లి వెల్దుర్తి, గ్రామాలకు నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు జరిగే నర్సింగాపూర్ రోడ్డుపై రెండు వైపులా ధాన్యం పోయడం వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని, రాత్రి సమయంలో రైతులకు, వాహనదారులకు ఏమైనా ప్రమదాలు జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని పలువురు వాహనదారులు రైతులు అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. ఇకనైనా ఉన్నతాధికారులు, ప్రాథమిక వ్యవసయా సహకార సంఘం వారు స్పందించి రోడ్డుపై ఉన్న ధాన్యాన్ని తొందరగా తూకం వేసి, ఇకమీదట ఎక్కడ రోడ్డుపై ధాన్యం పోయకుండా చూడాలని, రైతులకు ధాన్యం పోసేలా ఐకెపి కేంద్రాలు కానీ, ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలను ధాన్యానికి సరిపోయే విధంగా ఉండే స్థలాన్ని ఎంచుకుని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## సద్గురు పూలాజీ బాబా సేవలు ఎంతో గొప్పవి

### మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/జైనూర్ :** సద్గురు పూలాజీ బాబా ఆధ్యాత్మిక సేవలు ఎంతో గొప్పవని, ఆయన మానవ జీవితాల్లో ఎంతో మార్పులు తెచ్చిన మహనీయుడని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం మండలంలోని పట్నాపూర్ సద్గురు పూలాజీ బాబా సిద్దేశ్వర సంస్థన్ ఆలయాన్ని సందర్శించి పూలాజి బాబా మఠంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పూలాజీ బాబా ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పూలాజీ బాబా ఆధ్యాత్మిక ధ్యానం ద్వారా ఎన్నో కుటుంబాల్లో మార్పులు తెచ్చారని, ఆయన చేసిన సేవలు విస్తరించేలా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీర శ్యాం నాయక్, సిద్దేశ్వర సంస్థాన్ అధ్యక్షులు ఇంగిలే కేశవ్, ఉపాధ్యక్షులు ఇంగిలే వామన్ రావు, కార్యదర్శులు డుక్రే సుభాష్, జనార్దన్, దాదా రావు, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**ప్రజాపక్షం/మెట్ పల్లి :** ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ దేశ భవిష్యత్తును అందాకారంలోకి నెట్టివేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని బావి భారత ప్రధానిగా ఇండియా కూటమి అభ్యర్థిగా రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా చేద్దామని కోరుట్ల నియోజకవర్గం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్, అబ్దుల్ హఫీజ్ అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవలని కోరారు. కోరుట్ల నియోజకవర్గ జువ్వాడి నర్సింగ రావు, నాయకత్వంలో మే 1న జరగబోయే సిఎం రేవంత్ రెడ్డి సభను ఉమ్మడి జిల్లా కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్, నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానినేచే ప్రజలు విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇల్లెందుల రాజు, పట్టణ కార్మదర్మి కుంభ సురేష్, తదితరులు పాల్గోన్నారు.

## గడ్డం వంశీకృష్ణకే దళిత బహుజనుల మద్దతు

### మాల ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ చెన్నయ్య

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆధ్వర్యంలో బిజెపి అధికారంలోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ రిజర్వేషన్లను తొలగిస్తారని రాజ్యాంగాన్ని మార్చి వేస్తారని ఈ మాటలను ఆ పార్టీ పెద్దలే చెబుతున్నారని రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కేంద్రంలోని బిజెపిని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాల ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ జి చెన్నయ్య, మానీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరు కైలాసం పిలుపునిచ్చారు. పెద్దపల్లిలో మహనీయుల ఆశయసాధన సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాల ప్రజా సంఘాల జెఏసి వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు గోపోజు రమేష్ దాసరి దశరథం ఖండి కరుణాకర్ తదితరులతో కలిసి చెన్నయ్య బొంకూరు కైలాసం మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన దళిత బహుజనులకు విజ్ఞప్తి చేశారు. బిజెపి పాలనలో దళిత గిరిజన మైనార్టీలతోపాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారిపై దాడులు నిత్య కృత్యం అయ్యాయని ఈ దేశ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిందేనని అందుకు దళిత బహుజన అందరూ కంకణ బద్ధులు కావాలని చెన్నయ్య పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ టిఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉండి దళితులకు చేసింది ఏమీ లేదని చెన్నయ్య అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కాకా సేవలను గుర్తు చేసుకొని వివేక్ వినోద్ వెంకట స్వాములు ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటూ అందరికీ అందుబాటులో ఉంటున్నారని వంశీకృష్ణను గెలిపించడం ద్వారా పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపిస్తామని బొంకురి కైలాసం,చెన్నయ్య పిలుపునిచ్చారు.

# యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కృషి

### ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ



**ప్రజాపక్షం/పెగడపల్లి :** ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపిగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తానని ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆదివారం ఆయన పాల్గొన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ విగ్రహ కూడలి వరకు పాదయాత్రగా నడుచుకుంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం వంశీ మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించి 5 వేల మంది యువతకు ఉపాధి కల్పించాలని, విద్యాపరంగా పేదలకు విద్యను అందించే విధంగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చిన పదేళ్లలో బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు కన్నీళ్లే మిగిలాయని, ఇసుక దందాలో, భూదందాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు కూరుకుపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన వచ్చిందన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మాట్లాడుతూ వంశీని భారీ మెజార్టీతో పెద్దపల్లి ఎంపిగా గెలిపించాలని కోరారు. మాజీ సీఎం కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్లు దోచుకున్నారని, మిషన్ భగీరథ పేరిట వేల కోట్లు దోచుకున్నారని, 70 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల ఊభిలోకి నెట్టారని, ప్రజల సొమ్మును దోచుకున్నారని విమర్శించారు.

**రాముడికి తోడుగా లక్ష్మణుడు : అడ్లూరి లక్ష్మణ్**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో పెద్దపల్లి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం ఆలోచన చేసి ప్రజా కుటుంబం నుంచి వచ్చిన వంశీకి పెద్దపల్లి పార్లమెంటు ఎంపి అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. రాముడికి లక్ష్మణుడు తోడుగా ఉన్న విధంగా తనకు తోడుగా వంశీ ఉండాలన్నారు. కళ్ల ముందే గోదావరి నీళ్లు సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కు తీసుకెళ్తున్నా అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ కనీసం స్పందించలేదన్నారు. పదేళ్ల పాలనలో కొప్పుల ఈశ్వర్ ఈ ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలన్నారు. వెంకటస్వామి లక్షల కుటుంబాలను ఆదుకున్న వ్యక్తి అన్నారు. జడ్పిటిసి రాజేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, జడ్పిటిసి రాజేందర్‌రావు, ఎంపిటిసిలు కడారి సుప్రియ, తిరుపతి, సింగసాని విజయలక్ష్మి స్వామి, పూసాల శోభతిరుపతి, రాష్ట్ర నాయకులు గజ్జల స్వామి, రాష్ట్ర మహిళా కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంది మల్లారెడ్డి, తదితరులున్నారు.

## బిఆర్‌ఎస్‌కు మరో షాక్

### కాంగ్రెస్‌లో చేరిన పెండం శ్రీనివాస్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** బిఆర్‌ఎస్ పార్టీకి నిర్మల్ నియోజకవర్గంలో మరో గట్టి ఎదురు దెబ్బ తగిలింది రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి, నిర్మల్ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు అధ్వర్యంలో రాష్ట్రం, నిర్మల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని విశ్వాసంతో జిల్లా కేంద్రం లో ఆదివారం బిఆర్‌ఎస్‌కి రాజీనామా చేసి నిర్మల్ మాజీ మున్సిపల్ అధ్యక్షులు అప్పాల గణేస్ చక్రవర్తి అధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటికే చాలా మంది వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులంతా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, ఏఎంసీ మాజీ చైర్మన్ చిలుక రమణ,పట్టణ అధ్యక్షులు నందేడపు చిన్న, మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ కుడుకల గంగాధర్, మాజీ కౌన్సిలర్ తోట నర్సయ్య, గాంగోని బురాజ్, అప్పాల ప్రభాకర్, పరంకుశ వంశీ నయన్న గారి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బిజెపితోనే మాకు పోటీ

### బిఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లు బిఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాలని బిఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి కుట్రలను తిప్పికొట్టాలంటే గులాబీ జెండా ఎగరాలన్నారు. బిజెపితోనే బిఆర్‌ఎస్‌కు పోటీ ఉందని, కరీంనగర్ కాంగ్రెస్ ఎంపి ఎవరో కార్యకర్తలకే తెలియదన్నారు. ఆదివారం కరీంనగర్, మానకొండూర్‌లో బిఆర్‌ఎస్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మన అవసరాలను కాదని నదులు అనుసంధానం చేస్తామంటున్నారని, హైదరాబాద్‌ను కేంద్ర పాలితం చేయాలని ప్లాన్ చేస్తున్నరని, రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని చేస్తున్న బిజెపి కుట్రలను అడ్డుకోవాలంటే గులాబీ జెండాను గెలిపించుకోవాలన్నారు. వంద రోజుల్లో అన్నీ చేస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి చోటే భాయ్ సీఎం రేవంత్‌రెడ్డి ఓట్లు వేసుకున్నాడన్నారు. ఎక్కడ పోయిన ప్రజలు తినే పల్లెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను కాదని పొడిచే దున్నపోతును తెచ్చుకున్నట్లు ఉందని అంటున్నారని కాంగ్రెస్‌ను ఉద్దేశించి అన్నారు. ఆనాడు బడే భాయ్ ప్రధాని మోదీ రూ.15 లక్షలు అకౌంట్లో వేస్తామని, రైతుల ఆదాయం డబుల్ చేస్తామని మరిచారన్నారు. ప్రధాని మోదీ ప్రియమైన మోదీ కాదని, పిరమైన మోదీ అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్‌ఎస్‌ను ఓడించలేదని, మనల్ని మనమే ఓడించుకున్నామన్నారు. కలిసికట్టుగా పనిచేసుకుంటూ ముందుకుపోవాలన్నారు. ఐదేళ్ల అభివృద్ధి చేయకుండా బండి సంజయ్ గాలి తిరుగుళ్లు తిరిగాడన్నారు. దేశం కోసం, ధర్మం కోసమని డైలాగులు కొట్టడం కాదని, ఏ గుడికైనా ఒక్క రూపాయి తెచ్చాడా? అని ప్రశ్నించారు. బిజెపితో కుమ్మక్కై బండి సంజయ్‌కు రేవంత్ రెడ్డి మద్దతిస్తున్నాడన్నారు. పార్లమెంటులో పది నుంచి 12 సీట్లు ప్రజలు ఇస్తే తిరిగి తెలంగాణలో కెసిఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడా మాత్రమే ఉందని, మనకు ఎంపి ఉంటే శక్తి ఎక్కువగా ఉంటదన్నారు. కరీంనగర్ బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మేయర్ సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బాను చందర్, బిఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పోరేటర్లు తదితరులున్నారు.

## ఎన్నికల్లో కష్టపడి జీవన్‌రెడ్డికి బంపర్ మెజారిటీ ఇవ్వాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** కొద్ది రోజుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి బంపర్ మెజార్టీ అందించాలని కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మండల స్థాయి బూత్ లెవల్ కమిటీ సమావేశానికి తాజా మాజీ సర్పంచ్ జోగుల మమత రాజేష్, బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లాల జీవన్ రెడ్డి, అలాగే పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు. బిఆర్‌ఎస్ బిజెపికి ఓటు వేస్తే వృధా అవుతుందని, వచ్చే పదిహేను రోజులు కష్టపడి జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్, లింగారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నల్ల బాపురెడ్డి,భూపెల్లి దేవయ్య, లక్ష్మారెడ్డి, నర్సారెడ్డి, ఆనంద్, మల్లయ్య, రాజా రెడ్డి,కిరణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సామల మల్లేశం ఇక లేరు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ సామల మల్లేష్ (75) ఆదివారం నాడు అనారోగ్యంతో సిరిసిల్లలో తుదిశ్వసవిడిచారు. జిఎస్‌టిని కా ర్మికవర్గంపైన రుద్ద కూడదని ఆందోళన చేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి సామల మల్లేశం అని భౌతికంగా మన ముందు లేకపోయినప్పటికీ వారు చూపించిన మార్క్సిజం లేని ఆలోచన విధానంతో ఎర్రజెండా సముద్రత్వాన్ని నిలబెట్టడమే కామ్రేడ్ సామల మల్లేశం, అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ మర్రి వెంకటస్వామి అన్నారు. ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేయించడం తమల మల్లేశం హయాంలోని జరిగాయి అని చేపారు. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ దిక్కు ప్రజలను కదిలించడంలో రాజకీయ తరిఫీనివ్వదంలో సామల మల్లేశం, గొప్పగా అధ్యయనం చేసేవారు నిర్మాణం పట్ల రాజకీయాల పట్ల నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు రాజకీయ నాయకుడు కమిటీ సామల మల్లేశం, అలాంటి గొప్ప నాయకుడు కోల్పోవడం కార్మిక వర్గానికి తీరనిలోటు అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యమంలో కామ్రేడ్ సామల మల్లేశంతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ముఖ్యంగా ఐదుసార్లు వే ములవాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజేశ్వరరావుని గెలిపించడంలో కీలక పాత్ర పోషించాడు అంతేకాకుండా రాయి ని చెరువులో వేలాది మంది ప్రజలను స మీకరించి ఇళ్ల స్థలాల కోసం నిరంతర పో రాటమే కొనసాగింది. దీని మూలంగా వే లాది మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించి ఈ వాడకు తెలంగాణ సాయుధ పోరాట నా యకుడు కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి పేరును బి వై నగర్‌గా నామకరణం చేయడంలో సామల మల్లేశం ఎంతో విశ్వాసంతో దృఢమైన సంకల్పంతో పోరాడారు అని కొనియాడరు.

**కామ్రేడ్ మల్లేశం గారికి సంతాపం**

కామ్రేడ్ మల్లేష్ మృతికి ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, ఉపాధ్యక్షురాలు ప్రేమ పావని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ ప్రగడ సంతాపని తెలియజేస్తూ.. వారి కుటుంబ సభ్యులకు సాను భూతిని తెలిపారు. ఆల్ ఇండియా బిడి, సిగార్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర బిడి వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా, ఎఐటియుసి జాతీయ సమితి సభ్యులుగా ఉన్నారు అని వారు చేపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో 2014 నుండి నేటి వరకు కూడా ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హమాలి బిడి చేనేత, పవర్ వర్కర్స్ కార్మిక సంఘాలు ఏర్పాటు చేయడంలోను ప్రముఖ పాత్ర వహించానట్లు వారు పేర్కొన్నారు. మల్లేశం మృతి ఎఐటియుసి సంతాపం.

## కార్మికులకు 40 శాతం వాటా చెల్లించాలి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ నూతన బొగ్గు గనుల ప్రారంభ దిశగా చర్యలు తీసుకోవాలని, కార్మికులకు వాస్తవ లాభాల పైన 40శాతం లాభాల వాటాను చెల్లించాలని బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ , సిఎం పిఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యులు కొత్త కాపు లక్ష్మి రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నస్పూర్ ప్రెస్ భవన్‌లో నిర్వహించిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్, కేంద్ర కార్యవర్గ సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఆదాయ పన్ను, సొంతింటి కల, మెరుగైన వైద్యం, విద్య, నూతన బొగ్గు గనుల ప్రారంభం సంబంధిత పరిశ్రమ ద్వారా ఏర్పాటు దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. భూగర్భ గనులలో తరచూ జరుగుతున్న గని ప్రమాదాల నివారణకు నిర్మూలనకు జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను కొనసాగించుటకు నిరంతర ఆందోళన ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంస్థ వ్యాప్తంగా సాధించిన 70 మిలియన్ టన్నుల లక్ష్యం ద్వారా సుమారు 37 వేల కోట్ల టర్నోవర్ వచ్చిందని యాజమాన్యం ప్రకటించిందని అన్నారు. వచ్చిన వాస్తవ లాభాలపైన 40 శాతం లాభాల వాటను జూన్ మాసంలో కార్మికులకు పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులైన వివిధ యూనియన్ల నుండి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ లో భారీగా చేరిన వారికి కండువాలతో ఆహ్వానం పలికారు. బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షులు పెండ్లి మోహన్ రెడ్డి, ఏరియా కార్యదర్శి నాతాడి శ్రీధర్ రెడ్డి, నాయకులు పి మాధవ నాయక్, టీఎస్ పవన్ కుమార్, మండ రమకాంత్, పి వేణుగోపాలరావు, శ్రీనివాసరాజు, వై.సారంగపాణి పాల్గొన్నారు.

# పాలిసెట్, టిఎస్‌ఆర్‌జెసిలో ఉచిత శిక్షణా తరగతులు

### పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్
### రెండేళ్లుగా పేద విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ చేయూత
### ఆసక్తి చూపుతున్న విద్యార్థులు



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** పాలిసెట్, టిఎస్‌ఆర్‌జెసి, ఎంజెపిబిసిడబ్ల్యూ, ఆర్‌జెసి ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి సీటు పొందినట్లుయితే మంచి భవిష్యత్ ఉండడంతో పదో తరగతి చదివిన విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. కానీ దూరప్రాంతాలకు వెళ్లి శిక్షణ తీసుకోవాలంటే ఖర్చుతో కూడుకోవడంతో ఈ కోర్సులపై ఆసక్తి ఉన్న ఎంతో మంది నిరుపేద విద్యార్థులు శిక్షణ తీసుకోలేక పోతున్నారు. అలాంటి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని పాఠశాల, విద్యాశాఖ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఉత్తమ ర్యాంకులే లక్ష్యంగా నిరుపేద విద్యార్థులకు తమ వంతుగా చేయూతనందిస్తూ అండగా నిలుస్తుంది. పదో తరగతి పూర్తి చేసుకుని పాలిసెట్, టిఎస్‌ఆర్‌జెసిలపై ఆకస్తి ఉన్న నిరుపేద విద్యార్థుల కోసం కాగజ్ నగర్ పట్టణంలోని డిఆర్‌సి భవనంలో ఆయా ప్రవేశ పరీక్షల కోసం ఏప్రిల్ 4 నుండి ఉచిత కోచింగ్ ప్రారంభించారు. మే 10వ తేదీ వరకు ఈ శిక్షణ కొనసాగనుంది. ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. కోచింగ్ సెంటర్ కన్వీనర్, జిల్లా విద్యాధికారి పార్షి అశోక్, కో కన్వీనర్, కాగజ్ నగర్ మండల విద్యాధికారి గడ్డం బిక్షపతి, కో ఆర్డినేటర్, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కాగజ్ నగర్, దహెగాం, రెబ్బన,కౌటాల, ఆసిఫాబాద్, వాంకిడి ,కెరమెరి మండలాలతో పాటు ఆయా మండలాలకు చెందిన 150 మంది పేద విద్యార్థులు ఈ ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలకు చెందిన 52 మంది విద్యార్థులు, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలలో చదివిన విద్యార్థులు 60, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 32 మంది ఉన్నారు. గత ఏడాది 106 మంది విద్యార్థులు శిక్షణలో హాజరు కాగా ఇందులో 93 మంది ర్యాంకులు సాధించారు. శిక్షణ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి పార్షి అశోక్ , మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేస్తున్నారు.

**నిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణ**

పాఠశాల విద్యాశాఖ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణలో గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, ఇంగ్లీష్ సబ్జెకుల్లో పాలిసెట్, టిఎస్‌ఆర్‌జెసి, ఎంజెపిబిసిఆర్‌జెసి ప్రవేశ పరీక్షలకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు శిక్షణ కల్పిస్తున్నారు. అనుభవజ్ఞులైన(నిపుణులు) ఉపాధ్యాయులు దుర్గం మోహన్, తిరుపతి, సాబీర్, మధూకర్, తిరుపతయ్య, కిషన్, శాంతి కుమార్, మామిడాల శ్రీశైలం సంబంధిత సబ్జెకులను బోధిస్తున్నారు. శిక్షణ తరగతుల సమయంలో వివిధ రకాల నమూనా పరీక్షలను నిర్వహించి పాలిసెట్, టీఎస్‌ఆర్జెసి, ఎంజెపిబిసిఆర్జెసి ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకులు, మంచి కళాశాలల్లో సీటు సాధించేందుకు తమ వంతుగా కృషిచేస్తున్నారు.

**సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులు**

పాఠశాల విద్యాశాఖ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణలో నిపుణులైన ఉపాధ్యాయులచే మంచి శిక్షణ అందిస్తుండడంతో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, కాగజ్ నగర్, దహెగాం, కౌటాల , వాంకిడి, సిర్పూర్, రెబ్బెన మండలాలతో పాటు ఆయా మండలాల నుండి ప్రతీ రోజు క్రమం తప్పకుండా శిక్షణ తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకుంటున్నారు. జిల్లాలోని ఆయా మండలాల నుండి 150 మంది పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణకు హాజరవుతున్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత శిక్షణ తమ పిల్లలకు ఎంతో ఉపయోగంగా ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**పేద విద్యార్థుల భవిష్యత్‌కు ఉచిత కోచింగ్ : కోచింగ్ కోఆర్డినేటర్, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్,**



పేద విద్యార్థులకు శిక్షణ అందించాలనే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పాలిసెట్, టీఎస్ఆర్ జేసి ప్రవేశ పరీక్షల కోసం ఉచిత శిక్షణను అందిస్తున్నాం. గతేడాది నిర్వహించిన శిక్షణతో టీఎస్‌ఆర్‌జెసి, సిఓఈ పాఠశాల, రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాలలో సీటు సాధించారు. ఈ ఏడాది ఆశించిన స్థాయికంటే ఎక్కువ మంది ర్యాంకులు సాధిస్తారని నమ్మకం ఉంది. నిరుపేద విద్యార్థులకు శిక్షణ అందించడం సంతోషంగా ఉంది.

**శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : కోచింగ్ కన్వీనర్, జిల్లా విద్యాశాఖ అధికారి పార్షి అశోక్**



పాఠశాల, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ డిఆర్‌సి భవనంలో పాలిసెట్, టిఎస్‌ఆర్‌సి ప్రవే శ పరీక్షల కోసం ఉచిత శిక్షణ అం దిస్తున్నాం. ఈ శిక్షణకు జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 150 మంది విద్యా ర్థులు ప్రతీ రోజు హాజరవుతున్నారు. విషయ నిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణ తరగతులను అందిస్తున్నాం. మంచి ర్యాంకు సాధించేందుకు ఈ శిక్ష ణ ఎంతగానో ఉపయోగపడుతుంది. పేద విద్యార్థుల భ వి ష్యత్తును దృష్టిలో ఉంచుకుని అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. శిక్షణ తరగతులను విద్యార్థులు శ్రద్ధగా విని మంచి ర్యాంకు సాధించాలి.

**మంచి ర్యాంకు సాధిస్తా : కీర్తన జాకెవార్**



నేను జడ్‌పిహెచ్‌ఎస్ వాంకిడి పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశాను. కాగజ్ నగర్ లోని డిఆర్‌సిలో ఉచిత శిక్షణ ఇస్తున్నారని తెలుసుకుని ప్రతిరోజు తరగతులకు హాజరవుతున్న. శిక్షణలో సులువుగా అర్థమయ్యే రీతిలో మెళకువలు నేర్పిస్తున్నారు. మంచి ర్యాంకు సాధిస్తా.

**శిక్షణ బాగుంది : కోట సింధు ప్రియ**



నేను కెజిబివి రెబ్బెనలో పదో తరగతి పూర్తి చేశాను. పాలిసెట్, టిఎస్‌ఆర్‌జెసి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న. కాగజ్ నగర్ లో ఇస్తున్న ఉచిత శిక్షణకు ప్రతీ రోజు క్రమం తప్పకుండా హాజరవుతున్నా. శిక్షణ చాలా బాగుంది మంచి ర్యాంకు సాధిస్తానని నమ్మకం ఉంది, తప్పకుండా మంచి ర్యాంకు సాధిస్తా.

## తెలంగాణ సాయుధ పోరాటంలో వెంకటయ్య పాత్ర కీలకం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్



**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో బొమ్మగాని వెంకటయ్య పాత్ర కీలకమైందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్‌లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జివి ఫంక్షన్‌హాల్‌లో బొమ్మగాని వెంకటయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట కేంద్రంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో బొమ్మగాని ధర్మభిక్షం అడుగు జాడల్లో నడిచిన చరిత్ర వెంకటయ్యది అన్నారు. వెంకటయ్య మరణించే వరకు ప్రజాసమస్యలపై ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. వెట్టి చాకిరి విముక్తి, గీత వృత్తి పరిరక్షణకు ఆయన చేసిన పోరాటం మరు వలేనిదన్నారు. ఆయన ఆశయసాధనకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదా శ్రీరాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు కెవిఎల్, అనంతుల మల్లేశ్వరి, పార్టీ నాయకులు దంతాల రాంబాబు, దొరేపల్లి శంకర్, చామల అశోక్ కుమార్, బొమ్మగాని నాగ భూషణం, బొమ్మగాని శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, రాము, నిమ్మల ప్రభాకర్, వివిధ పార్టీల నాయకులు జుట్టుకొండ సత్యనా రాయణ, గుడిపూటి వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ రాంమూర్తి, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయాలి : వెంకటేశ్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లాలో పనిచేస్తున్న బిల్డింగ్స్ కన్స్రక్షన్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సౌకర్యార్థం లేబర్ అడ్డాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కొము రయ్య భవన్లో బండారి లావణ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపాలిటీ పట్టణాల్లో పని చేసే కార్మికులు అందమైన భవనాలు నిర్మిస్తూ పట్టణాలను సుందరికరం గా మారుస్తున్న కార్మికులకు మాత్రం కేరాఫ్ అడ్రస్ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డాలను ఏర్పాటు చేసి భవనాలు నిర్మించి ఇవ్వాలన్నారు. మేడే సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వేడుకలను నిర్వ హించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎఐటియుసి నాయకులు వలి మహమ్మద్, ఏదుల శేఖర్, జ్యోతి, బాబు, సదానందం పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు సంగబత్తుల వెంకటరెడ్డి మృతి





**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సిపిఐ సీనియర్ నాయకులు సంగబత్తుల వెంకటరెడ్డి(98) ఆదివారం మృతి చెందారు. సంగబత్తుల వెంకటరెడ్డి ఖమ్మంజిల్లా కూసుమంచి మండలం గైగొళ్లపల్లి గ్రామంలో తొమ్మిది దశాబ్దాల క్రితం ధనిక రైతు కుటుంబం లో జన్మించారు. పిన్న వయస్సులోనే కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడైన వెంకటరెడ్డి గైగొళ్లపల్లి చుట్టుపక్కల ప్రాంతా ల్లో దళితులు, గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలిం చాడు. దళితులు, గిరిజనుల పక్షాన అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించిన వెంకటరెడ్డి అనేక ప్రజాఉద్యమాలకు నాయకత్వం వహించారు. నిర్బాంధాలను, దా డులను లెక్కచేయక కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన ప్రతి ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయడంలో కీలక భూమిక పోషించారు. దాదాపు 12 ఏళ్ల పాటు జైలు జీవితం గడిపిన సంగబత్తుల వెంకటరెడ్డి గైగొళ్లపల్లి గ్రామాన్ని కమ్యూనిస్టు పార్టీకి పెట్టని కోటగా తీర్చిదిద్దారు. రైతు సంఘం నాయకు నిగా, కమ్యూనిస్టు పార్టీ కూసుమంచి మండల కార్యదర్శిగా, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పనిచేశారు. గైగొళ్లపల్లి సర్పంచ్‌గా మూడుసార్లు, సొసైటీ డైరె క్టర్‌గా పనిచేశారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ నాయకులు గైగొళ్లపల్లి చేరుకుని ఆయన పార్థీవదేహంపై అరుణపతాకాన్ని ఉంచి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ సీని యర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తాటి వెంకటేశ్వర రావు, తోట రామాంజనేయులు, గుండెపొంగు మల్లేష్, గుగులోత్ నర్సిం హారావు మహ్మద్ మౌలానా, దండి సురేష్, జమ్ముల జితేందర్‌రెడ్డి తదిత రులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగే శ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వెంకటరెడ్డి మృతి ఈ ప్రాంత పేద ప్రజలకు, కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటన్నారు.

## నేతన్నలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి : ఎంఎల్‌సి రమణ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నేతన్నల కు వెంటనే వర్క్ ఆర్డర్‌ను పెంచాలని బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి ఎల్.రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నేతన్నలకు ప్రకటించిన పథకాలను, ప్రోత్సాహ కాలు కొనసాగించాలన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బిఆ ర్‌ఎస్ నేత ఎం.ఎన్.శ్రీనివాస్‌రావుతో కలిసి రమణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో నేతన్నలకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాల న్నారు. చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వస్త్ర పరిశ్రమపై వున్న జిఎస్‌టిని ఎత్తివేస్తామని చెప్పారన్నారు. గత నవంబర్ నుండి దాదాపు పదివేల మందినేతన్నలకు పనిలేకుండా పోయిందన్నారు. చేతి వృత్తులను కాపాడలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నదన్నారు.కాంగ్రెస్ పాలనలో సామాజిక న్యాయం లోపించిందన్నారు. రాష్ట్రంలోని చేనేత లకు బిఆర్‌ఎస్‌కు పూర్తి అండగా ఉంటారని రమణ అన్నారు.

# సెక్యులరిజాన్ని కాపాడుకోవడం తక్షణ అవసరం

సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ డాక్టర్ నందిని సిదారెడ్డి

కెయులో లౌకిక విలువలు.. సాహిత్యంపై సదస్సు



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** దేశంలో ప్రస్తుత పరిస్థితులలో సెక్యులరిజాన్ని కాపాడుకోవడం తక్షణ అవసరం అని తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ ,చైర్మన్ డాక్టర్ నందిని సిదారెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లోని సమావేశ మందిరంలో ఆదివారం సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో సమూహ తెలంగణ రాష్ట్ర స్థాయి సదస్సు ప్రారంభ సభ సమావేశం కవి యాకూబ్ అధ్యక్షతన జరిగింది. సదస్సులో నందిని సిదారెడ్డి మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అనేది ఒక కీలకమైన అంశమని, కాని 75 ఏళ్ల తరువాత మనుషులు ఒక మతంగా, కులంగా, ఓటు గా చీలిపోవడం బాధాకరమన్నారు. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమ నగరమైన ఓరుగల్లులో లౌకిక విలువలపై మా ట్లాడాల్సి వస్తుందని ఊహించలేదన్నారు. సెక్యులర్ అనే పదాన్ని నేడు కాపాడుకోవాల్సిన ప్రాధాన్యత అత్యంత అవసరం అన్నారు. ప్రస్తుతం మానవీయ విలువలు తారుమారవుతున్నాయన్నారు. మతం ఏలికగా మారి దేశం ప్రమాదంలో పడిందని, రచయితలు తనే కాదు తన చుట్టూ ఉన్న వారు స్వేచ్ఛగా ఉండే విధంగా రచన లు కొనసాగించాలని పిలుపునిచ్చారు. విద్వేషం ఎక్క డున్నా.. ప్రేమ అక్కడ రెండింతలు మొలకెత్తాలని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి లౌకిక విలు వలని వాటిని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన యూని వర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ స్థాయిలో లౌకిక విలువల గురించిన చర్చ నేడు చాలా అవసరమన్నారు. సమావేశం కన్వీనర్ మెట్టు రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖ విమర్శకుడు గుంటూరు లక్ష్మీనర్సయ్య లౌకిక విలువ నిర్వచనం, సాహిత్య అన్వయం అనే అంశంపై మాట్లాడుతూ.. ప్ర త్యేకంగా లౌకిక విలువపై ఎప్పుడూ విశ్వేషణ జరగలే దని ఈదృక్పథం నుంచి జరిగిన కృషి చాలా తక్కువ న్నారు. మత విలువల ఆధారంగా కాకుండా మానవ విలువ ఆధారంగా నడవడమే లౌకిక విధానమని, పాలన విషయంలో మత ప్రస్తావన ఉండొద్దని, రాజ్యం ఏదైతే నైతిక విలువలను ఆదేశించిందో దానిని మాత్రమే పాల కులు ముందుకు తీసుకెళ్లారన్నారు. మనుషుల్ని మన పరిణామంలోంచే చూడాలే తప్పా మత పరిధిలో చూడొ ద్దని హితవు పలికారు. భారతదేశంలో ఫాసిజం స్వరూపం స్వభావాలు అనే అంశంపై ప్రముఖ విమర్శ కుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ మనిషి బతికే ఉంటాడని, కాని సమాజంలో రెండవ శ్రేణిగా ఉంటూ బానిసత్వాన్ని అనుభవిస్తుంటాడని, ఇదే మను ధర్మ శాస్త్ర లక్షణం అన్నారు. మానసిక దాస్యంలోకి మనుషులను తీసుకరావడమే నిజమైన ఫాసిజమన్నారు. సమాజం జాగృతం చెందితే తప్పా ఫాసిజాన్ని అధిగమిం చలేమన్నారు. కార్యక్రమంలో కవులు, రచయితలు పొట్లపల్లి శ్రీనివాసరావు, బిల్ల మహేందర్, అంకేశ్వరపు ఐలయ్య, ప్రముఖ వక్తలు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులు కార్మికుల మనుగడకు దోహదం

ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** కార్మికుల మనుగడకు శిక్షణ తరగతులు దోహదపడతాయని, కార్యకర్తలు తర్ఫీదు పొందేందుకు ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఆది వారం గోదావరిఖని ఎల్లంద్ క్లబ్‌లో ప్రారంభమైన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలి చిన తర్వాత సంస్థలో పాతతరం కార్మికులు పదవీ విరమణ పొందిన తరు వాత నూతనంగా యువ కార్మికులు అపాయింట్మెంట్ అవడంతో కార్మిక సంఘం అంటే ఏమిటీ, కార్మిక చట్టాలు, కార్మిక సంక్షేమ పథకాల అమ లు, సంస్థ మనుగడ కోసం వారికి తర్ఫీదు నివ్వాలనే, అవగాహన కోసం శిక్షణా తరగతుల్లో నిపుణులతో బోధించడం జరుగుతుందన్నారు. సమాజ పరిణామ క్రమం మార్క్సిస్టు మూల సూత్రాలు అనే అంశంపై ఎఐ టియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, మేడే విశిష్టత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లు నాయకత్వ లక్షణాలు, కార్మిక చట్టాలు, కోడులు నష్టాలు అనే అంశాన్ని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహా రావు, సింగరేణి లో హక్కుల సాధన, పోరాటాలు, యూనియన్ గురించి యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, రిటైర్డ్ కార్మికులకు బెని ఫిట్స్, మైన్స్ రూల్స్, స్టాండింగ్ ఆర్డర్స్ అనే అంశంపై సింగరేణి రిటైర్డ్ డిజిఎం డి.శ్యాం సుందర్ రెడ్డి, ఆరోగ్య సమస్యలు నివారణపై డాక్టర్ సుమన్‌లు బోధించారు. శిక్షణ తరగతుల్లో యాస శ్రీనివాస్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకార్యదర్శి సాబీర్‌పాషా, యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచికార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయకార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, బోగ సతీష్ బాబు తదితలు పాల్గొన్నారు.

## కార్మికులు, కర్షకులను విస్మరించిన మోదీ

సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పదేండ్ల మోదీ పాలనలో కార్మికులు, కర్షకు లను విస్మరించారని, బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లో ఘోరంగా విఫలమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఎఐటి యుసి రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆరోపించారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఎఐటియుసి జిల్లా కౌన్సిల్ సమావేశం గోరేటి రాములు అధ్య క్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నదని ఆరోపిం చారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభు త్వం హామీని అమలు చేయలేదన్నారు. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు పదివేల రూపాయల పెన్షన్ అందించాలని, గ్రామపంచా యతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని కోరారు. 2021లో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 5 కనీస వేతనాల జీవోలకు గెజిట్ ఇచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ పట్టణాలకు విస్తరించాలని, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ మరియు స్కీం వర్కర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని చెప్పారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల రక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడేను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించి ఎర్రజెం డాలు ఎగురవేసి కార్మికుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, నాయకులు గనబో





యిన వెంకటేష్, గోపగాని రాజు, సోమన సబిత, సామల శోభన్‌బాబు, దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్, పల్లె శ్రీనివాస్ ముదిగొండ బసవయ్య, పాపగల్ల శంక రయ్య, చింతల మల్లేష్, నర్సింహా, రాజు తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేట్ వ్యతిరేక పోరాటంగా మేడే నిర్వహించండి

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ఖమ్మం :** కార్పొరేట్ రంగం విస్తరించి కార్మిక హక్కులు రోజు రోజుకు హరి స్తున్న వేళ కార్మిక దినోత్సవ మేడేను కార్పొరేట్ వ్యతిరేక దినోత్సవంగా జరుపు కోవాలని ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు, ఖమ్మంజిల్లా సిపిఐ కార్య దర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మోదీ పదేళ్ల కాలంలో అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు హరించివేయబడ్డాయని కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించా రని ఆయన ఆరోపించారు. మేడే జయప్రదం కోరుతూ సిపిఐ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామాం జనేయులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ మోదీ పాలనలో కార్మిక హక్కులను కాలరాయడంతో యాజమాన్యాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. ఉద్యోగ భద్రత కరువైందన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేయాలన్న కార్మిక సంఘాల డిమాండ్‌ను మోదీ ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదన్నా రు. బలమైన కార్మికోద్యమ నిర్మాణం జరగాలని, కార్మిక, పేద, మధ్యతరగతి వర్గాలను సమీకరించి ఉత్సవాలను జయప్రదం చేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం చేయాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల పునరుద్ధరణకు బిజెపిని ఓడిద్దాం

ఎఐటియుసి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్పోరేట్లకు ఊడిగం చేస్తుం దని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ అన్నారు. 138వ మేడే వాల్ పోస్టర్ కరీంనగర్ మండలంలోని బొమ్మకల్ గ్రామ పరిధి లోని ఫ్లైఓవర్ వద్ద గల సిమెంట్ గోదాం వద్ద ఆయన కార్మికులచే ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసా గించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునరద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. మేడే దినోత్సవాన్ని వాడవాడలాజరుపుకోవాలని పిలుపునిచ్చారు. జంగం తిరు పతి యాదవ్, బాగోతం వీరయ్య, సన్నవేని కొమురయ్య, నన్నవేణి శ్రీని వాస్, పల్లెర్ల రాములు గౌడ్, నన్నవేణి కొమురయ్య, జక్కుల ఐలయ్య, ఉప్పా రపు శ్రీనివాస్, దొంగల శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్ తదితరులున్నారు.

**కొండమల్లేపల్లి :** మేడేను విజయవంతం చేయాలని ఎఐటి యుసి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. ఆది వారం మండల కేంద్రంలో మేడే విజయవంతం కొరకు హమాలీ కార్మికుల తో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జూలూరి వెంకటరా ములు, మండల కార్యదర్శి ఆకులపల్లి వెంకటయ్య, హామాలీ కార్మికులు రమావత్ సోమ్లా, అందుగుల శేఖర్, వెంకటయ్య, శంకర్, రమావత్ శంకర్, హాతీరాం, నందు, శ్రీను, మంగ్త తదితరులు పాల్గొన్నారు.

**నిర్మల్ రూరల్ :** ఎఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం సిపిఐ కార్య లయంలో జిల్లా వర్కింగ్ ప్రెజిడెంట్ పి.పద్మకుమారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి యస్.విలాస్ హాజరై మాట్లాడు తూ జిల్లాలోని కార్మిక వర్గం మేడేను ఘనంగా జరుపుకోవాలన్నారు. పార్ల మెంట్ ఎన్నికలలో ఇండియా కూటమికి మద్దతు పలికి బిజెపి రద్దు చేసిన చట్టాలను సాధించుకోవాలన్నారు. కే.శ్రీనివాసచారి మాట్లాడుతూ కార్మిక చట్టాలు రద్దు చేస్తే ఉద్యోగ భద్రత ఉండదని, యజమానుల ఒత్తిడి, బెదిరిం పులు ఎక్కువ అవుతాయన్నారు. కార్మిక వర్గ శ్రేయస్సును కోరే వారికి మద్దతు పలకాలన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు కే.రవి, జింక లక్ష్మి , భూక్య రమేష్, జాదవ్ శంకర్, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.





## బిజెపి గెలిస్తే విద్యా వ్యవస్థకు పెనుప్రమాదం

ఎఐఎస్‌ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జనార్ధన్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో విద్యా వ్యతిరేక విధానాలను ఆవలంభిస్తున్న బిజెపిని విద్యార్థులు, యువకులు ఓడించాలని ఎఐఎస్‌ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో జరిగిన ఎఐ ఎస్‌ఎఫ్ జిల్లా సమావేశంలో జనార్ధన్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం లోపాలపుట్ట అని, విద్య కాషాయీకరణ, ప్రైవేటీకరణ, విద్య కేంద్రీకరణ కోసమే నూతన విద్యావిధానమని, ప్రజలందరూ దీనిని తిరస్కరిం చాలన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని, దీనిలో భాగమే నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకొచ్చారని విమర్శించారు. విద్య ప్రైవేటీకరణతో ఎస్సి, ఎస్టి, ఒబిసి, మైనారిటీలకు విద్య దూరం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు నూతన విద్యా విధానం తిరస్కరించినట్లు తీర్మానం చేశాయని, అదే విధంగా తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, జిల్లా సహాయకార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జక్కుల అనిరుద్, కావేరి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు రద్దు చేస్తారని బిజెపిపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిజెపి మరో సారి అధికారంలోనికి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్య క్షుడు,కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్ల అంశంపై ఏ ప్రతిపాదికన సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారో చర్చకు రావాలని, రాష్ట్రంలో అమలవుతున్న బిసి, స్థానిక సంస్థల రిజర్వేషన్లపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ మోదీని విమర్శించేందుకు కాంగ్రెస్ పార్టీకి ఎటు వంటి అంశాలు దొరకడం లేదని, అందుకే రిజర్వేషన్లు రద్దు చేస్తారనే తప్పుడు ప్రచారాన్ని పదేపదే చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఈ సారి ఎలాగైనా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందన్నారు. ఏ రంగంలో కూడా బిజెపిని తప్పు పట్టే అవకాశం లేదని, బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటే అనడానికి ఒక్క సాక్ష్యమైనా చూపించాలని డిమాండ్ చేశారు. దళితుడైన రామ్ నాథ్ కోవింద్, గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతి చేసిందే బిజెపి అని, కేంద్ర ప్రభుత్వంలో 27 మంది బిసి మంత్రులు, 12 మంది దళిత మంత్రులు, 8 మంది గిరిజన మంత్రులు ఉన్నారని వివరించారు. దేశంలో అత్యున్నత పదవులు నుంచి ఎంఎల్‌ఎ స్థానాలతో పాటు అన్ని రంగాల్లో బిసిలకు బిజెపి న్యాయం చేసిం దని కిషన్ రెడ్డి తెలిపారు.

## రంగంలోకి ఆర్మీ

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలో అగ్నికీలలు ప్రమాదకరంగా ఉన్నాయని చెప్పారు. కాగా, పైన్స్ సమీ పంలో ఉన్న భారత ఆర్మీ స్థావరాలకు కూడా మంటలు చేరువయ్యాయి. వాటిని అదుపు చేయడానికి భారత వైమానిక దళం ఎంఐ17 వి5 హెలికా ప్టర్ ద్వారా బాంబి బకెట్ ఆపరేషన్ నిర్వహించింది. దీనికోసం భీమ్ తాల్ సరస్సు నుంచి నీటిని తీసుకెళ్లింది. అగ్ని ప్రమాదం కారణంగా నైనిటాల్ జిల్లా యంత్రాంగం నైని సరస్సులో బోటిం గ్‌ను నిషేధించింది. కేంద్ర బలగాలతో కలిసి 40 మంది అటవీశాఖ సిబ్బంది మంటలు అదుపుచేసే పనిలో నిమగ్నమ య్యారు. ఇదిలా ఉండగా ఈ నెల 26న రుద్రప్రయాగ్‌లో అడవులకు నిప్పు పెట్టేందుకు ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్ జిల్లాలో గత 24 గంటల్లో 31 చోట్ల అగ్నిప్రమాదాలు సంభవించాయి. రాష్ట్రంలో కార్చిచ్చు లతో గతేడాది నవంబరు 1 నుంచి ఇప్పటి వరకు 689.89 హెక్టార్లలో అటవీ ప్రాంతం దెబ్బతింది.

## హైకోర్టు చారిత్రక తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

పొందేందుకు అర్హులని తీర్పులో పేర్కొంది.

అసలు వివాదం : దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు అంటే 1935లో మొదలైతే అది 1951లో హైకోర్టుకు చేసింది. భూవివాద కేసు ఇద్దరు ఫిర్యాదుదారులు, 26 మంది ప్రతివాదలు ఉంటే.. వాళ్లు, ఆ తర్వాత తరం వాళ్లు మరణిచ డంతో తీర్పు వెలువడే నాటికి వాళ్ల వాళ్ల వారసులు ఫిర్యాదుదారులుగా అవ్వగా 94 మందిదాకా ప్రతి వాదులు అయ్యారు. నవాబ్ ఫక్రుల్ ముల్క్‌కు చెందిన వారసత్వ భూపంపిణీపై 1935లో వివాదం ఏర్పడింది. నవాబ్ ఫక్రుల్ ముల్క్ 1936లో మరణించడంతో 7వ నిజాం అతని జాగీరు భూమి రక్షణకు కమిటీ వేశారు. నిజాం స్టేట్ భారతదేశంలో విలీనం తర్వాత ఆ కమిటీ కొనసాగింది. దీనిపై ముగ్గురు 1951లో ముగ్గురు రాజీ పిటిషన్లు దాఖలు చేయడంతో డిక్రీ అయ్యింది. అయిదు భాగాలుగా తొమ్మిది ఆస్తు లను నవాబ్ ఘాజి జంగ్ బహదూర్, నవాబ్ ఫకర్ జంగ్ బహదూర్, నవాబ్ రాయ్ శ్యార్ జంగ్ బహ దూర్, నవాబ్ రాయిస్ జంగ్ బహదూర్, నవాబ్ షా నవాజ్ జంగ్ బహదూర్లకు పంపిణీ చేయా లంది. ఎర్రమంజిల్‌తోపాటు పక్కన ఉన్న 21 ఎక రాలు (నాటి విలువ రూ.10.20 లక్షలు), ఎర ్రమంజిల్ పక్కన 75.27 ఎకరాల భూమి (విలువ రూ.7.50 లక్షలు), ఎర్రగడ్డలోని ఎర్రం నుమా బంగ్లా (విలువ రూ.3.72 లక్షలు), బొల్లారంలోని బంగ్లాతోపాటు 14 ఎకరాల భూమి (విలువ రూ.1.09 లక్షలు), బల్దాలోని దేవిడి (విలువ రూ.1.18 లక్షలు), బల్దాలోని దేవిడి పక్కన ఉన్న భూమి (విలువ రూ.78 వేలు), బెహూలాఖాన్‌గూ డలో భూమి (విలువ రూ.2 వేలు), యూసఫ్ గూడలో భూమి (విలువ రూ. 2వేలు), మూసాపే టలో భూమి (విలువ రూ.4 వేలు)ని ఐదు భాగా లుగా పంచుకోవాలని డిక్రీ ఇచ్చింది. ఈ వివాదం హైకోర్టుకు చేరింది. 2022లో రిసీవర్ కమ్ కమిష నర్‌గా రిటైర్డు జిల్లా జడ్జి మహమ్మద్ నిజాముద్దీ న్‌ను హైకోర్టు నియమించింది. వాదనలు, ప్రతివా దనలు, వాయిదాల తర్వాత 2023 మార్చి 16న తుది నివేదికను రిసీవర్ హైకోర్టుకు అందజేశారు. దీనిపై అభ్యంతరాల స్వీకరించాక వాటిని హైకోర్టు తోసిపుచ్చింది. ఆ భూములన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వివిధ అవసరాలకు వినియో గిస్తోంది. నిజానికి పంపిణీ చేయడానికి క్షేత్రస్థా యిలో అమీర్‌పేటలోని శ్మశాన భూమి మాత్రమే ఉందని రిసీవర్ నివేదిక పేర్కొందని గుర్తు చేసింది. తుది డిక్రీ నాటికి కేసులేమీ లేవని, భూముల విక్రయం ద్వారా వచ్చిన డబ్బు హైకోర్టు వద్ద ఉందని చెప్పింది. అమీర్‌పేట శ్మశానవాటికను చారిత్రక ప్రదేశంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిన కారణంగా ముల్క్ వారసులు ఒక కమిటీ వేసి దాని రక్షణకు చర్యలు తీసుకోవాలంది. దీనిని పంపకం చేసుకునేందుకు వీల్లేదని చెప్పింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com